ప్రకటనల కోసం
సంప్రదించండి
9848328698



తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.APTEL / 2013 /50370
మంగళవారం 16.04.2024 | సంపుటి : 10 సంచిక : 277 | పేజీలు : 12 వెల: రూ. 4/-
Follow :
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

సామాన్యుని స్వరం
జనం గోసల గొంతుక జనంసాక్షి
ఇది ప్రజల ఛానల్
JANAMSAKSHI TV




# సామాన్యులకు టికెట్లు ఇచ్చాం

## రజక, ముదిరాజులను అసెంబ్లీలోకి తీసుకెళ్లాం

### వచ్చే ఎన్నికల్లో 15 ఎంపీ సీట్లను గెలిపిస్తే మంత్రిగా ముదిరాజ్ బిడ్డ

- ఆగస్టు 15 నాటికి రైతు రుణమాఫీ చెల్లిస్తాం
- మమ్మల్ని ఓడించేందుకు కేసీఆర్‌కు మోదీ సుపారీ
- 'కాంగ్రెస్ జనజాతర సభ'లో సీఎం రేవంత్ రెడ్డి



**నారాయణపేట(జనంసాక్షి):** లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 15 ఎంపీ సీట్లలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ముదిరాజ్ బిడ్డను మంత్రిగా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 10శాతంగా ఉన్న ముదిరాజ్‌లకు కేసీఆర్ ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈ సామాజిక వర్గానికి చెందిన ప్రజలను బీసీ-డీ నుంచి బీసీ-ఏ గ్రూప్‌లోకి మార్చేందుకు సుప్రీంకో ర్టులో పోరాడతామన్నారు. నారాయణపేటలో నిర్వహించిన 'కాంగ్రెస్ జనజాతర సభ'లో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టులో కేసు నడుస్తున్నా.. పదేళ్లపాటు కేసీఆర్ పట్టించు కోలేదన్నారు. మరోవైపు మాదిగల వర్గీకరణ చేయాల్సిం దేనని, వాళ్లకు న్యాయం జరగాల్సిందేనని సీఎం అన్నారు. భవిష్యత్తులో మాదిగలకు మరిన్ని పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. "ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ కార్యకర్తలు ఈ జెండాను వదల్లేదు. కాంగ్రెస్ పార్టీ పేదలకు, బీసీలకు టికెట్లు ఇచ్చి గెలిపించింది. వెనుకబడిన సామాజిక వర్గాలకు న్యాయం చేయడంలో కాంగ్రెస్‌కు మించింది లేదు. నారాయణపేట మున్సిపాలిటీకి భూగర్భ డ్రైనేజీ మంజూరు చేస్తాం. రేవంత్ రెడ్డిని ఊడగొట్టాలని భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అంటున్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కావాలని ఆమె ఎప్పుడైనా మోదీని అడిగారా? మక్తల్- వికారాబాద్ రైల్వే లైన్ కావాలని డిమాండ్ చేశారా?" అని రేవంత్ ప్రశ్నించా రు.గడిచిన పదేళ్లలో కేసీఆర్ ఎంతమందికి రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చారో చెప్పాలని రేవంత్ డిమాండ్ చేశారు. " కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్లు మంజూరు చేశాం. ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు కేటాయించాం. బీసీలకు జనాభా దామాషా ప్రకారం నిధులివ్వాలి. వారికి న్యాయం చేసేందుకే బీసీ కులగణనకు తీర్మానం చేశాం. భారాస ప్రభుత్వం పదేళ్లపాటు ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు. కేసీఆర్ పదేళ్లలోనే వందేళ్ల విధ్వంసాన్ని సృష్టించారు. పాలమూరు బిడ్డ, పేదోడి బిడ్డ సీఎం అయితే దొరలు ఓర్వలేకపోతున్నారు. దొరలు మాత్రమే కుర్చీల్లో కూర్చోవాలా? పేద బిడ్డలు కూర్చోవద్దా? కేసీఆర్.. తర్వాత ఆయన కుమారుడు మాత్రమే సీఎం కావాలా? జైలులో ఉన్న బిడ్డను కాపాడుకునేందుకు భారాస పార్టీని మోదీకి తాకట్టుపెట్టారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ కాళ్ల వద్ద ఉంచారు. భారాస ఓట్లన్నీ భాజపాకి మళ్లించాలని కేసీఆర్ చెబుతున్నారు. వందరోజులకే నన్ను

మిగతా 2లో..

# న్యాయ వ్యవస్థను రక్షించండి

### భారత ప్రధాన న్యాయమూర్తికి రిటైర్డ్ న్యాయమూర్తుల లేఖ



**ఢిల్లీ(జనంసాక్షి):** సుప్రీంకోర్టు, వివిధ హైకోర్టులకు చెందిన 21 మంది రిటైర్డ్ న్యాయమూర్తులు సుప్రీం ప్రధాన న్యాయమూర్తికి ఓ లేఖ రాశారు. న్యాయవ్యవస్థను కాపాడుకోవాల్సిన పరిస్థితులు తలెత్తాయని అభిప్రాయపడ్డారు.కొన్ని వర్గాలు తప్పుడు సమాచారం అందిస్తూ న్యాయ వ్యవస్థను బహిరంగంగా అవమానిస్తున్నారని, అణగదొక్కేం దుకు ప్రయత్నిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. కొందరు వారి వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం విపరీత చర్యలకు పాల్పడుతున్నారని, దానివల్ల ప్రజలు న్యాయవ్యవస్థపై నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.వారు తమ లేఖలో అధికార భాజపా, ప్రతిపక్ష పార్టీల నేతల మధ్య మాటల యుద్ధం, ప్రతిపక్షాలపై అవినీతి కేసులు, బాధిత నాయకులు న్యాయస్థానాలను ఆశ్రయించినా వారికి ఎటువంటి ఉపశమనం దక్కకపోవడం మొదలైన విషయాల గురించి పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో కృత్రిమ పద్ధతులు చోటుచేసుకునేలా కొన్ని వర్గాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఇలాంటి చర్యలు న్యాయవ్యవస్థ పవిత్రతను అగౌరవ పరుస్తాయని, అనవసర

మిగతా 2లో..

## జైల్లో కేజ్రీవాల్‌కు కనీస సదుపాయాలు కరువయ్యాయి

### ఆయనను కరడుగట్టిన నేరస్థుడిలా చూస్తున్నారు: భగవంత్ మాన్



**ఢిల్లీ(జనంసాక్షి):** తిహాడ్ జైల్లో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను కరడుగట్టిన నేరస్థుల కంటే దారుణంగా చూస్తున్నారని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ ఆరోపించారు.నేరస్థులకు ఇచ్చే కనీస సదుపాయాలు కూడా కేజ్రీవాల్‌కు కల్పించడం లేదన్నారు. జైల్లో ఉన్న కేజ్రీవాల్‌తో ఆప్ ఎంపీ సందీప్‌పాఠక్‌తో కలిసి పంజాబ్ సీఎం భగవంత్ మాన్ ములాఖత్ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. అరగంట పాటు

మిగతా 2లో..

## అల్లర్లు సృష్టించొద్దు

### అదే జరిగితే 'ఈసీ' ఎదుట దీక్ష చేస్తా:మమత

**కోల్‌కతా(జనంసాక్షి):** రాష్ట్రంలో అల్లర్లు జరిగితే ఎన్నికల కమిషన్ కార్యాలయం ఎదుట తాను నిరాహార దీక్ష చేపడతానని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హెచ్చరించారు.కేంద్రంలోని భాజపాకు అనుకూలంగా ఈసీ వ్యవహరిస్తోందంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా

మిగతా 2లో..




# ప్రతీ ధాన్యపు గింజనూ కొంటాం

### ఇది మా గ్యారెంటీ: మంత్రి ఉత్తమ్

- రైతులు నష్టపోతున్నారన్న ప్రతిపక్షాల ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదు
- ధాన్యాన్ని కనీస మద్దతు ధర కంటే తక్కువధరకు అమ్ముకోవద్దు
- గత ప్రభుత్వం కంటే ఎక్కువ సంఖ్యలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడి

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో రైతులు నష్టపోతున్నట్లు ప్రతిపక్షాలు చేస్తోన్న ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను గత ప్రభుత్వం కంటే ఎక్కువ ఏర్పాటు చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు, రేషన్ సరఫరాల్లో ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకువెళ్తోందని చెప్పారు. తెలంగాణ ఏర్పాటు నుంచి ఇప్పటివరకు ఈ ఏడాది తప్ప.. గతంలో ఎప్పుడూ సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరగలేదన్నారు. అది మా గ్యారంటీ"మేం ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం. ఇది మా గ్యారంటీ. గత ఏడాది 7,031 కొనుగోలు కేంద్రాలు ఉంటే.. ఇప్పుడు 7,149 ఏర్పాటుచేస్తున్నాం. ఇప్పటికే 6,919 కేంద్రాలు ప్రారంభించాం. కొన్నిచోట్ల ట్రేడర్లు

మిగతా 9లో..

# బీజేపీది ఏకఛత్రాధిపత్య ధోరణి

- దేశాన్ని ఒకే వ్యక్తి పాలించాలనేది వారి ఆలోచన
- యువత నాయకులుగా ఎదగకపోవడానికి కారణం భాజపానే..
- ఆ ఆలోచన ఆందోళనకరం, ప్రమాదకరం, అవమానకరం: రాహుల్ గాంధీ



**వయనాడ్(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం దేశంలో ఒకే నాయకుడు ఉండాలని కోరుకుంటుందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సోమవారం ఆరోపించారు. ఇలాంటి ఆలోచన దేశ ప్రజలను అవమానించడమే అవుతుందని మండిపడ్డారు. రాహుల్ వయనాడ్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.' భారతదేశం ఓ పూలగుత్తి వంటిది. అందులోని ప్రతీఒక్క పూవు గొప్పదనాన్ని గౌరవించాలి. ఎందుకంటే అవే ఆ గుత్తికి అందం తెస్తాయి. అలాగే దేశంలోని ప్రతీ పౌరుడు నాయకుడిగా ఎదగాలి. అలాకాకుండా దేశానికి ఒకే నాయకుడు ఉండాలంటే అది దేశ యువతను అవమానించినట్లు అవుతుంది' అని ఆయన అన్నారు. భారతదేశంలో ఎక్కువమంది యువత నాయకులుగా ఎదగకపోవడానికి భాజపా ఆలోచనా విధానమే కారణమని దుయ్యబట్టారు. కాని కాంగ్రెస్ అందుకు వ్యతిరేకంగా దేశ ప్రజల సంస్కృతీ సంప్రదాయాలను, విశ్వాసాలను, సలహాలను గౌరవిస్తుందని తెలిపారు. ఆర్‌ఎస్ఎస్ భావజాలంతో దేశం బ్రిటిషు వారి నుంచి స్వాతంత్ర్యాన్ని పొందలేదని వ్యాఖ్యానించారు. దేశాన్ని పాలించే అవకాశం భారత పౌరులందరికీ రావాలని కాంగ్రెస్ కోరుకుంటుందన్నారు.వాయనాడ్ నుంచి లోక్‌సభ ఎన్నికల బరిలో దిగిన రాహుల్ ఎన్నికల వేళ రెండోసారి నియోజకవర్గంలో పర్యటించారు. కేరళలోని 20 లోక్సభ స్థానాలకు ఏప్రిల్ 26న పోలింగ్ జరగనుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ 4,31,770 ఓట్ల తేడాతో విజయం సాధించారు.



# కవితకు జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు

### 23 వరకు సీబీఐ కస్టడీకి అనుమతిచ్చిన కోర్టు

### విచారణకు సహకరించడం లేదన్న సీబీఐ

### బయట బీజేపీ చెప్పిందే..సీబీఐ అడిగిందన్న కవిత

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. ఈ నెల 23 వరకు కవితకు రౌస్ అవెన్యూ జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కోర్టులిక్కర్ స్కామ్ కేసులో కవితను మూడు రోజులు సీబీఐ కస్టడీకి అప్పగించారు. ఈ మూడు రోజుల కస్టడీ నేటితో ముగియడంతో.. ఆమెను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా సీబీఐ తరపు న్యాయవాదులు,

మిగతా 2లో..

# దేశ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఎన్నికలు

### తనిఖీల్లో పట్టుబడ్డ రూ.4650 వేల కోట్లు

### నిర్వహణకు ముందే రికార్డు సృష్టించిన 2024 ఎలక్షన్స్

### రోజుకు సుమారు రూ.100కోట్లు సీజ్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భారత దేశ చరిత్రలోనే 2024 ఎన్నికలు అత్యంత ఖరీదైనవిగా ఈసీ లెక్కలు చెబుతున్నాయి.. దేశంలో ఇప్పటి వరకు ఫస్ట్ ఫేస్ పోలింగ్ ప్రారంభమే కాలేదు.. అప్పుడే అక్షరాల 4 వేల 650 కోట్ల రూపాయల విలువైన సొత్తును ఎన్నికల సంఘం స్వాధీనం చేసుకున్నది. ఎన్నికల సంఘం అధికారులకే షాకింగ్ గా ఉంది.. ఎందుకంటే.. 2019 ఎన్నికల్లో మొత్తం స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ 3 వేల 500 కోట్లుగానే ఉంది.. 2024లో మాత్రం ఇంకా పోలింగ్ పక్రియ ప్రారంభం కాకముందే 4 వేల 650 కోట్ల విలువైన సొత్తు.. లెక్కాపత్రాలు

మిగతా 2లో..



# ఎలక్టోరల్ బాండ్ల రద్దు వద్దు

### అలా చేస్తే అన్ని రాజకీయ పార్టీలకు ఇబ్బందులే • మోదీ కీలక వ్యాఖ్యలు



**ఢిల్లీ(జనంసాక్షి):** ఎలక్టోరల్ బాండ్ల విధానం రద్దుపై స్పందించిన ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ పథకం ద్వారా రాజకీయ పార్టీల నగదు లావాదేవీలకు స్పష్టమైన మార్గం ఏర్పడిందన్నారు. దీనిపై నిజాయతీగా ఆలోచిస్తే.. వీటి రద్దుపై ప్రతిఒక్కరూ బాధ పడతారన్నారు. జాతీయ మీడియా సంస్థ ఏఎన్ఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు నగదు ఖర్చు చేస్తాయన్న మోదీ.. నల్లధనాన్ని అరికట్టేందుకు తన మనసుకు వచ్చిన స్వచ్ఛమైన ఆలోచనే ఎలక్టోరల్ బాండ్లు అని అన్నారు. నల్లధనం నిర్మూలన లక్ష్యాన్ని చేరుకునేందుకు ఇదే సరైన మార్గం అని తాను ఎన్నడూ చెప్పలేదని ప్రధాని తెలిపారు. ఈ పథకం కారణంగా భాజపాకే

మిగతా 2లో..

# సుప్రీంలోనూ కేజ్రీవాల్‌కుదక్కని ఊరట

### అరెస్ట్‌పై విచారణ 29కి వాయిదావేసిన ధర్మాసనం




**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులోనూ నిరాశే ఎదురైంది. కేజ్రీవాల్‌కు అత్యున్నత న్యాయస్థానంలోనూ ఊరట లభించలేదు. ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. ఈ అరెస్ట్ ఛాలెంజ్ పిటిషన్‌ను ఏప్రిల్ 29న విచారిస్తానని జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం స్పష్టం చేసింది. అదే సమయంలో కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఈడీకి నోటిసులు జారీ చేసింది సుప్రీం ధర్మాసనం. ఏప్రిల్ 24వ తేదీ లోపు సమాధానం చెప్పాలని ఈడీని ఆదేశించింది సుప్రీంకోర్టు. ఈ మేరకు పిటిషన్

మిగతా 2లో..

# ఇరాన్‌పై ప్రతీకార దాడులు వద్దు

### అందుకు మేం సహకరించబోం

### ఇజ్రాయెల్‌కు తేల్చిచెప్పిన అమెరికా



**వాషింగ్టన్ (జనంసాక్షి):** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరుదేశాల మధ్య దాడులు, ప్రతిదాడులతో ఆ ప్రాంతం అట్టుడికింది. ఇరాన్ డ్రోన్, క్షిపణి దాడులను ఇజ్రాయెల్ విజయవంతంగా తిప్పికొట గలిగింది. అయితే, ఇజ్రాయెల్ ఎక్కడ ప్రతిదాడికి పాల్పడుతోందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఐరాస, జీ7, భారత్ సహా ప్రపంచ దేశాలు ఇరు పక్షాలను సంయమనం పాటించాలని కోరాయి. ఈ తరుణంలో అమెరికా నుంచి కీలక వ్యాఖ్యలు వెలువడ్డాయి. మరింత ఉద్రిక్తతను నివారించడంలో భాగంగా.. ప్రతిదాడులు చేయొద్దని ఇజ్రాయెల్‌కు సూచించింది. ఇరాన్ డ్రోన్లు, క్షిపణులను విజయవం తంగా తిప్పికొట్టిన తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఫోన్లో మాట్లాడినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. "ఎట్టిపరిస్థితుల్లోనూ ఇరాన్‌పై దాడికి దిగొద్దు. కాదని.. అలా చేస్తే అమెరికా నుంచి ఎలాంటి సహకారం ఉండబోదు. మెజారిటీ డ్రోన్లు, క్షిపణులను కూల్చడమే ఇజ్రాయెల్‌కు అతిపెద్ద విజయం. టెల్ అవీవ్‌కు పెద్దగా నష్టం జరగలేదు. ప్రతిదాడులకు దిగడం అనవసరం" అని బైడెన్ తన అభిప్రాయాన్ని నెతన్యాహుతో చెప్పినట్లు సంబంధిత వర్గాలు

మిగతా 9లో..

## దాడులపై అమెరికాకు ముందే సమాచారమిచ్చాం: ఇరాన్

### అబ్బే అలాంటిదేంలేదని కొట్టిపారేసిన బైడెన్

**టెహ్రాన్(జనంసాక్షి):** సిరియాలోని తమ రాయబార కార్యాలయంపై ఇటీవల జరిగిన గగనతల దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. వీటి గురించి తాము ముందే అమెరికాకు సమాచారం అందించామని ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి హుస్సేన్ అమిరాబ్దోల్లాహియాన్ మీడియాతో

మిగతా 2లో..



# కాంగ్రెస్ ఖాతాలో కామారెడ్డి మున్సిపాలిటీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి(జనంసాక్షి):** కాంగ్రెస్ ఖాతాలో కామారెడ్డి మున్సిపాలిటీ చేరింది.కామారెడ్డి మునిసిపల్ చైర్ పర్సన్ గా ఇటీవల బీఆర్ఎస్ ను విడిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన గడ్డం ఇందు ప్రియను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్.డి.ఓ. రఘునాథ్ రావు అధ్యక్షతన నూతన చైర్ పర్సన్ కొరకు జరిగిన మునిసిపల్ ప్రత్యేక సమావేశంలో 14వ వార్డుకు చెందిన ఇందు ప్రియ ఏకగ్రీవంగా ఎన్నికైందని ఆర్.డి.ఓ. ప్రకటించారు. కామారెడ్డి పట్టణంలో 49 మునిసిపల్ వార్డులు, ఒక ఎక్స్- అఫిషియో సభ్యులైన ఎమ్మెల్యే తో కలిపి మొత్తం 50 మంది సభ్యులకు గాను కోరం కు 26 మంది సభ్యులు కావలసి ఉండగా 28 మంది కౌన్సిలర్లు హాజరయ్యారని ఆర్డిఓ తెలి పారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ నుండి సీల్డ్ కవర్ లో గడ్డం ఇందు ప్రియ పేరు రాగా 48 వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ అన్వర్ అహ్మద్, 38 వ వార్డు కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్లు లు చైర్ పర్సన్ గా ఆమె పేరును ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కాగా 28 మంది కౌన్సిలర్లలో ఎవరైనా తటస్థంగా ఉన్నారా అని మరోమారు చేతులెత్తవలసినదిగా కోరగా అందరు ఇందు ప్రియ పేరును ఆమోదిస్తూ చేతులెత్తారు. అనంతరం కౌన్సిలర్లు ఏకగ్రీవంగా తీర్మానిస్తూ సంతకాలు చేశారు. ఇందు ప్రియ మునిసిపల్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్.డి.ఓ. ప్రకటిస్తూ అనంతరం ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ సుజాత పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలపై సమాధానం ఇవ్వండి

### రైతులకు ఇచ్చిన హామీల సంగతి ఏమైంది?

### బిజెపి రైతు దీక్షలో కిషన్ రెడ్డి ప్రశ్నలు


**హైదరాబాద్(జనంసాక్షి):**భారాస హయాంలో రైతులకు అన్నివిధాలుగా అన్యాయం జరిగిందని కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. హైదరాబాద్ బిజెపి కార్యాలయంలో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్‌కు ఓటేస్తే మురికిలో వేసినట్టేనని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టామన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా, రైతు కూలీలకు రూ.12 వేలు, వరికి రూ.500 బోనస్, పంట నష్టపోయిన రైతులకు రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు ప్రస్తుతం లీడర్ లేదని, వాళ్ల కూటమికి టెంట్ లేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ వచ్చినా, సచ్చినా పోయేదేంలేదని ఆయన చురకలంటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలతోపాటు మేనిఫెస్టో పేరుతో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చినట్లు గుర్తు చేసిన ఆయన.. వెన్నుపోటు పొడవడమే ఇందిరమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు ఎలాంటి కార్యాచరణ చేస్తారో చెప్పాలి. దళిత బంధు, గిరిజన బంధు పేరుతో కేసీఆర్ వెన్నుపోటు పొడిచారు. గత భారాస సర్కారు అడుగు జాడల్లోనే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోంది. రూ.2 లక్షల రుణ మాఫీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దగా చేసింది. బ్యాంకులు అన్నదాతలకు కొత్త రుణాలు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో దళారుల వద్ద అధిక వడ్డీకి డబ్బులు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డికి దిల్లీకి వెళ్లడంలో ఉన్న శ్రద్ధ.. ధాన్యం కొనుగోలులో లేదు. ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఎప్పుడు ఇస్తారు? పాత గ్యారంటీలు పక్కన పెట్టి తుక్కుగూడలో కొత్త గ్యారంటీలు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాహుల్ గాంధీ మరిచిపోయారా? వరికి రూ.500 బోనస్ ఒక్క రైతుకైనా ఇచ్చారా? కాంగ్రెస్ హయాంలో ఎరువులను బ్లాక్‌లో కొనేవారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక బ్లాక్ మార్కెట్‌కు అడ్డుకట్ట వేశారు. ప్రస్తుతం ప్రతి రైతుకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉంది' అని కిషన్‌రెడ్డి అన్నారు.

# రాజ్యాంగాన్ని కాదు.. ఓటు హక్కునూ లాగేసుకుంటారు

### రిజర్వేషన్లను కూడా రద్దు చేస్తారు.

### భాజపాకు 400 సీట్లిస్తే చాలా ప్రమాదం: అఖిలేశ్ యాదవ్

**లఖ్‌నవూ(జనంసాక్షి):**దేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకే భారతీయ జనతా పార్టీ 400 సీట్ల నినాదం అందుకుందని సమా జ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖి లేశ్‌యాదవ్ అన్నారు. ఎన్నికల బాండ్ల పథకాన్ని ఆ పార్టీ రూ. కోట్లు దోచుకు నేందుకు వినియో గించుకుందని ఆరోపించారు. ముజఫర్‌నగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార



కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు."రాజ్యాంగాన్ని మార్చేందుకు 400 సీట్లు కావాలంటూ వారు నినాదం ఇస్తున్నారు. అదే జరిగితే రాజ్యాంగాన్నే కాదు రిజర్వేషన్లూ రద్దు చేస్తారు. ఓటు హక్కునూ లాగేసుకుంటారు" అని అఖిలేశ్ అన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీని బూచిగా చూపించి రూ.400 కోట్లు, రూ.600 కోట్లు, రూ.1000 కోట్లు చొప్పున సొమ్మును కార్పొరేట్ల నుంచి భాజపా దోచుకుందని విమర్శించారు. దేశంలో గత పదేళ్లలో లక్ష మంది రైతులు చనిపోయారని, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ఉద్యమంలో చనిపోయిన రైతుల కుటుంబాలకు ఏమాత్రం సాయం చేయలేదన్నారు.పారిశ్రామికవేత్తలకు చెందిన రూ.15 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిన ఈ ప్రభుత్వం.. రూ.2 లక్షల కోట్ల రైతు రుణాలను మాత్రం మాఫీ చేయడానికి ముందుకురాలేదని అఖిలేశ్ గుర్తుచేశారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రైతు రుణాలు మాఫీ చేస్తామన్నారు. ఉద్యోగాలు దొరక్క యువతకు వివాహాలు జరగడం లేదన్నారు. 2014లో మోదీ ఇచ్చిన హామీల అమలుకే దిక్కులేదని.. ఇప్పుడు 'గ్యారెంటీ' అంటూ మరోసారి మోసం చేసేందుకు ముందుకొచ్చారని విమర్శించారు. దేశాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటేయాలని అభ్యర్థించారు. ముజఫర్‌నగర్ లోక్‌సభ స్థానానికి ఏప్రిల్ 19న తొలి దశలో ఎన్నికలు జరగనున్నాయి.

# దేశ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఎన్నికలు

లేకుండా దొరకటం అనేది దేశ రాజకీయాలను షాకింగ్ కు గురి చేస్తున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలు మార్చి 1 నుంచి ఏప్రిల్ 13 2024 వరకు లభ్యమైన డేటా 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాకముందే 4 వేల 650 కోట్ల విలువైన సొత్తు.. లెక్కాపత్రాలు లేకుండా దొరకటం అనేది దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది.

**రోజుకు రూ.100కోట్లు సీజ్!**

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అన్ని చర్యలు తీసుకుంటోంది.ఈ క్రమంలో దేశవ్యాప్తంగా ముమ్మర తనిఖీలు చేపట్టింది. ఇందులో భాగంగా మార్చి 1 నుంచి ప్రతిరోజూ సగటున రూ.100 కోట్ల విలువైన నగదు ఇతర తాయిలాలను అధికారులు సీజ్ చేస్తున్నట్లు ఈసీ వెల్లడించింది. దేశవ్యాప్తంగా కొనసాగుతోన్న తనిఖీల్లో ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.4,658 కోట్లుగా ఉంటుందని ప్రకటించింది. 2019తో పోలిస్తే ఇది చాలా ఎక్కువ అని ఈసీ తెలిపింది. అంతేకాకుండా లోక్‌సభ ఎన్నికల చరిత్రలో ఈ స్థాయిలో ఎన్నడూ తాయిలాలను సీజ్ చేయలేదని పేర్కొంది. ఎన్నికల్లో ధనప్రవాహం, ప్రలోభాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ తనిఖీలు ముమ్మరం చేస్తామని చెప్పింది. దేశవ్యాప్తంగా ఫ్లయింగ్ స్క్వాడ్, నిఘా బృందాలతో సహా సరిహద్దు చెక్‌పోస్టులు నిరంతరం పనిచేస్తున్నామని, మాదకద్రవ్యాల రవాణాతోపాటు నగదు, మద్యం, తాయిలాల పంపిణీని అడ్డుకునేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించింది. ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న రూ.4,658 కోట్ల విలువైన వాటిలో నగదు రూ.395 కోట్లు ఉండగా.. రూ 489 కోట్ల విలువైన మద్యం ఉన్నట్లు ఈసీ తెలిపింది. వీటిలో రూ.2069 కోట్ల విలువైన మాదకద్రవ్యాలే ఉన్నాయని పేర్కొంది. జనవరి, ఫిబ్రవరిలలో దేశవ్యాప్తంగా పట్టుబడిన వాటిలో 75శాతం డ్రగ్స్ ఉండటంపై ఈసీ ఆందోళన వ్యక్తంచేసింది. మొత్తంగా 2019 ఎన్నికల సమయంలో రూ.3,475 కోట్లు స్వాధీనం చేసుకోగా.. ఈసారి భారీ స్థాయిలో అక్రమ నగదు, ఇతర తాయిలాలు పట్టుబడినట్లు పేర్కొంది. ఇదిలాఉంటే, ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు మొత్తం ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# కవితకు జ్యుడిషయల్ రిమాండ్ పొడిగింపు

కవిత తరపున న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోరింది. సాక్ష్యాలను కవిత ముందు పెట్టి విచారించామని.. విచారణకు ఆమె సహకరించలేదని సీబీఐ ఆరోపించింది. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. కవితను 9 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించింది. దీని ప్రకారం.. కవిత ఏప్రిల్ 23వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీలో ఉండనున్నారు. కోర్టులోకి వెళ్లే ముందు కవిత జై తెలంగాణ నినాదం చేశారు. వాదనల అనంతరం కోర్టు నుంచి బయటకు వచ్చిన ఆమె.. మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది సీబీఐ కస్టడీ కాదని.. బీజేపీ కస్టడీ అని ఆరోపించారు. బయట బీజేపీ వాళ్లు అడగిందే.. లోపల సీబీఐ అడుగుతోందన్నారు. రెండు నెలల నుంచి అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడుగుతున్నారని, కొత్తగా ఏమీ లేదన్నారు కవిత. కాగా, కవిత ఏప్రిల్ 23వ తేదీ వరకు తీహార్ జైల్లో ఉండనున్నారు. శరత్ చంద్రారెడ్డి నుంచి తీసుకున్న రూ.14 కోట్ల వ్యవహారంపై కవితను ప్రశ్నించామని.. లేని భూమి ఉన్నట్టుగా చూపి అమ్మకానికి పాల్పడిన విషయంపై ఆమె ఎలాంటి సమాధానం ఇవ్వలేదన్నారు. ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించేలా కవిత సమాధానాలు చెప్పిందని చెప్పుకొచ్చారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, గోరంట్ల బుచ్చిబాబు, శరత్ చంద్రారెడ్డి, విజయ్ నాయర్‌తో జరిగిన సమావేశాలపైనా ప్రశ్నించినట్లు తెలిపారు. అడిగిన ప్రశ్నలకు సూటిగా సరైన సమాధానాలు ఇవ్వకుండా తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. ఆమె విచారణను, సాక్షులను ప్రభావితం చేయగలిగిన పలుకుబడి కలిగిన వ్యక్తి అని అన్నారు. కేసుకు సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేయడంతో పాటు, చెరిపేసే అవకాశం ఉందన్నారు. కేసుకు సంబంధించి డిజిటల్ పరికరాలను, డాక్యు మెంట్లను పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో ఆమెకు 14 రోజుల పాటు జుడిషియల్ రిమాండ్ విధించాలని కోరుతున్నామని రిమాండ్ అప్లికేషన్‌లో సీబీఐ పేర్కొంది.

## సుప్రీంలోనూ కేజ్రీకి దక్కని ఊరట

దాఖలు చేయాలంది. ఈడీ అరెస్ట్, ట్రయిల్ కోర్టు కస్టడీని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. అంతకుముందు.. కూడా తన అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ రౌస్ అవెన్యూ కోర్టులో, ఢిల్లీ హైకోర్టులో సైతం పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను రెండు కోర్టులు తిరస్కరించగా.. ఇప్పుడు సుప్రీంకోర్టు సైతం విచారణను తరువాత చేస్తానని చెప్పింది. దీంతో కేజ్రీవాల్ మరికొన్ని రోజులు జైల్లో ఉండక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇదిలాఉంటే.. ఢిల్లీ లిక్కర్ కేసులో సీఎం కేజ్రీవాల్‌కు ఏప్రిల్ 23వ తేదీ వరకు జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగించింది రౌస్ అవెన్యూ కోర్టు. కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. దీంతో ఆయన్ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు అధికారులు హాజరుపరిచారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కి నోటీసులు జారీ చేసింది. అయితే కేజ్రీవాల్‌కు మధ్యంతర ఉపశమనం లభించలేదు. కేజ్రీవాల్ పిటిషన్‌పై తక్షణ విచారణకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం నిరాకరించింది. ఈ పిటిషన్‌పై విచారణను ఏప్రిల్ 29కి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. ఏప్రిల్ 24న నోటీసులపై సమాధానమిస్తామని ఇడి తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఎఎస్‌జి ఎస్.వి. రాజులు కోర్టుకు తెలిపారు. లిక్కర్ స్కామ్‌కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్ అరెస్టును ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. ఇడి అరెస్టు చట్టవ్యతిరేకం కాదని జస్టిస్ స్వర్ణకాంత పేర్కొన్నారు. దీంతో తన అరెస్టును సవాలు చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న ఇడి అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

## దాడులపై అమెరికాకు ముందే సమాచారమిచ్చాం


అన్నారు. "పౌర లక్ష్యాలను మేం గురిపెట్టలేదు. వాణిజ్య, జనసమూహ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోలేదు. ఈ దాడి ఇజ్రాయెల్‌ను శిక్షించేందుకే. మమ్మల్ని రక్షించుకునేందుకు మేం తీసుకున్న చర్య ఇది. దీని గురించి మేం ముందుగానే అమెరికాకు సమాచారం ఇచ్చాం. మా దాడులు పరిమితంగా ఉంటాయని చెప్పాం" అని వెల్లడించారు. సైనిక స్థావరాలే లక్ష్యంగా తాము ప్రతిస్పందించినట్లు చెప్పారు. అయితే తమకు ఎలాంటి ముందస్తు సమాచారం అందలేదని అమెరికా స్పందించడం గమనార్హం.మరోవైపు, ఇరాన్‌తో తమ ఘర్షణ ముగియలేదని ఇజ్రాయెల్ వెల్లడించింది. ఆ దేశం మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది.

## జైల్లో కేజ్రీవాల్‌కు కనీస సదుపాయాలు కరువయ్యాయి

ఉన్నప్పటికీ కేవలం ఫోన్‌లోనే మాట్లాడాల్సి వచ్చిందన్నారు.'కేజ్రీవాల్‌ను చూడగానే భావోద్వేగానికి గురయ్యా. ఆయన్ను కరడుగట్టిన నేరస్థుడిలా చూస్తున్నారు. ఆయన చేసిన తప్పేంటి? మొహల్లా క్లినిక్ నిర్మించడమే ఆయన తప్పా?' అని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ వాపోయారు. ఇండియా కూటమి తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొనాలని తనకు సూచించారని, జూన్ 4 ఫలితాల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ బలమైన రాజకీయ శక్తిగా అవతరిస్తుందన్నారు. జైల్లో ఉన్నా కూడా దిల్లీ ప్రజల కోసమే కేజ్రీవాల్ ఆందోళన చెందుతున్నారని ఆప్ ఎంపీ సందీప్ పాఠక్ పేర్కొన్నారు. వచ్చే వారం నుంచి ఇద్దరు మంత్రులను పిలిపించి సమస్యలపై చర్చిస్తానని కేజ్రీవాల్ చెప్పారన్నారు. పార్టీ ఎమ్మెల్యేలు కూడా దిల్లీ ప్రజల్లోకి వెళ్లాలని సూచించారని అన్నారు.ములాఖత్‌లో భాగంగా ఇద్దరు ముఖ్యమంత్రులు దాదాపు అరగంట మాట్లాడుకున్నారు. గ్లాస్ గోడ అడ్డుగా ఉండటంతో కేవలం ఇంటర్‌కామ్ ద్వారా సంభాషించుకున్నట్లు తెలిసింది. జైలు నిబంధనల ప్రకారం, ఓ సాధారణ సందర్శకుడిగానే కేజ్రీవాల్‌ను పంజాబ్ సీఎం కలిసినట్లు జైలు అధికారులు వెల్లడించారు. మరోవైపు భగవంత్ మాన్‌కు 'జెడ్' ప్లస్ సెక్యూరిటీ ఉన్న నేపథ్యంలో తిహాడ్ జైలు బయట భద్రతను కట్టుదిట్టం చేశారు. కేజ్రీవాల్ కుటుంబంతోపాటు పంజాబ్ సీఎంను జైల్లో వ్యక్తిగతంగా భేటీ కానివ్వడం లేదని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే.

## అధికారంలోకి రాగానే యూసీసీ అమలు

### పీయూష్ గోయల్



**ముంబయి(జనంసాక్షి):** మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తామని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు.భాజపా మేనిఫెస్టోపై విపక్షాలు చేస్తున్న విమర్శలను తోసిపుచ్చిన ఆయన.. అది వారి ఓటమి మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ముంబయి నార్త్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న గోయల్.. మహారాష్ట్ర భాజపా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు."దేశంలో ఉమ్మడి పౌరస్మృతి అమలుకు భాజపా కట్టుబడి ఉంది. దాన్ని తప్పక అమలుచేస్తాం. ఇప్పటికే ఉత్తరాఖండ్ ప్రభుత్వం దానిపై ముందుకువెళ్తోంది. మేం చేసే ప్రతీ పనిపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తూనే ఉన్నాయి. అసాధ్యం అనుకున్న పనులను మోదీ సుసాధ్యం చేశారు. 500 ఏళ్ల తర్వాత అయోధ్యలో రామాలయం నిర్మితమైంది. 370 రద్దు, ట్రిపుల్ తలాక్‌పై నిషేధం కోసం పార్లమెంటులో తమ మెజార్టీని ఉపయోగించుకున్నాం. అంతేకానీ, రాజ్యాంగాన్ని మార్చేందుకు కాదు" అని గోయల్ పేర్కొన్నారు.

# ఎలక్టోరల్ బాండ్ల రద్దు వద్దు


ఎక్కువ ప్రయోజనం చేకూరిందని ప్రతిపక్షాలు ఆరోపించడంపై ఆయన ధ్వజమెత్తారు. బాండ్ల అంశంపై అసత్య ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు.ఎవరూ భయపడకండి2047 వరకు దేశ భవిష్యత్‌పై తాను వేసుకున్న ప్రణాళికను ప్రధాని ఈసందర్భంగా పంచుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో మళ్లీ భాజపా అధికారంలోకి వస్తే.. మోదీ సర్కారు రాజ్యాం గాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తారని ప్రతిపక్షాలు ఆరోపిం చడాన్ని ఖండించారు. "దేశ భవిష్యత్తుపై నా వద్ద స్పష్టమైన ప్రణాళికలున్నాయి. రాజ్యాంగం మార్పుపై వస్తున్న వదంతులను నమ్మి భయపడకండి. నా దేశ సంపూర్ణ అభివృద్ధి కోసం నిర్ణయాలు తీసుకుంటా" అని వ్యాఖ్యానించారు

**భాజపాకు మద్దతును ఓర్వలేకపోతున్నారు**

గత పదేళ్ల పాలనలో తమిళనాడు అభివృద్ధి కోసం తాము రేయింబవళ్లు పని చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన తిరునల్వేలిలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు.ఈ సభకు విచ్చేసిన జనాన్ని ఉద్దేశిస్తూ.. 'భాజపాపై మీ ఉత్సాహం డీఎంకే, విపక్ష 'ఇండియా' కూటమికి నిద్ర లేకుండా చేస్తున్నాయి' అని మోదీ వ్యాఖ్యానించారు.తమిళనాడు కొత్త సంవత్సరం రోజే భాజపా ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసినట్లు ప్రధాని మోదీ తెలిపారు. ప్రయాణాలను సులభతరం చేసేందుకు వీలుగా వందే భారత్ రైలు నడుపుతున్నామన్న ఆయన.. దక్షిణాదికి బుల్లెట్ రైలును నడపనున్నట్లు వెల్లడించారు. తమిళనాడు మహిళలు మోదీని ఆశీర్వదిస్తున్నారని పేర్కొన్నారు. తమిళ సంస్కృతికి డీఎంకే, కాంగ్రెస్ వ్యతిరేకమని విమర్శించారు. సెంగోల్, జల్లికట్టు.. ఇలా తమిళ సంస్కృతిని పెంపొందించే ప్రతీ అంశాన్ని ఆ రెండు పార్టీలూ నిరసించాయని ఆరోపించారు. కుటుం బ పార్టీ అయిన కాంగ్రెస్.. మహానేత కామరాజ్‌ను అవ మానించిందన్నారు. తమిళ భాషను, సంస్కృతిని ప్రేమించే వాళ్లకు తొలి ఛాయిస్ భాజపానే అన్నారు. తమిళ వారసత్వ ప్రదేశాలను ప్రపంచ పర్యాటక ముఖచిత్రంలో నిలుపుతామని ఈసందర్భంగా ప్రధాని హామీ ఇచ్చారు.

**తన కంచుకోటనే కాపాడుకోలేకపోయారు**

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ సోమవారం కేరళలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీపై విమర్శలు చేశారు.ఆయన తన కుటుంబానికి కంచుకోటను రక్షించుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేఠీ లోక్‌సభ స్థానం నుంచి రాహుల్ వరుసగా 15 ఏళ్లపాటు ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన విషయం తెలిసిందే. 2019 లోక్‌సభ ఎన్నికల్లో భాజపా నాయకురాలు స్మృతిఇరానీ చేతిలో ఓటమి పాలయ్యారు. 2019లో వయనాడ్ బరిలో నిలిచి విజయం సాధించారు.ప్రస్తుతం త్రిస్సూర్ ప్రచారంలో ఉన్న మోదీ మాట్లాడుతూ.. "రాహుల్ కేరళ నుంచి ఓట్లు అడుగుతున్నారు. కానీ ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆయన తన గళం వినిపించరు" అని దుయ్యబట్టారు. అలాగే కరువన్నూర్ కోపరేటివ్ బ్యాంక్ స్కామ్ గురించి లేవనెత్తి సీపీఎంపై విమర్శలు చేశారు. పేదల సొమ్మును దోచుకుందని దుయ్యబట్టారు. అలాగే పాలక్కాడ్‌లో మాట్లాడుతూ.."పశ్చిమ్‌బెంగాల్ నుంచి కేరళ వరకు వామపక్ష ప్రభుత్వాలకు ఒక లక్షణం ఉంది. లెఫ్ట్ ప్రభుత్వాలు పాలించినచోట ఏమీ మిగల్లేదు. ఏదీ సరిగా జరగలేదు" అని వ్యాఖ్యానించిన ఆయన 'నథింగ్ లెఫ్ట్ అండ్ నథింగ్ రైట్' అనే పదజాలాన్ని ప్రయోగించారు. ఈ ఎన్నికల తర్వాత పార్లమెంట్‌లో కేరళ గళం పెరుగుతుందన్నారు. భారత్ ప్రతిష్ఠను కాంగ్రెస్ బలహీనపరిస్తే.. తాము దేశాన్ని బలోపేతం చేశామని తెలిపారు. గత 10 ఏళ్లలో జరిగిన అభివృద్ధి అంతా ట్రైలర్ అని, కేరళ, దేశం కోసం చేయాల్సింది ఎంతో ఉందని తెలిపారు. ఎన్డీయే తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత తూర్పు, ఉత్తర, దక్షిణ భారతదేశంలో బుల్లెట్ ట్రైన్ల కోసం సర్వే ప్రారంభమవుతుందని వెల్లడించారు.



# కార్యకర్తలే కథానాయకులై పనిచేయాలి

### తెలంగాణలో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి లేదు: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):**వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇటు కాంగ్రెస్‌కు.. అటు బీజెపికి రాష్ట్రంలో ఒకేసారి ఎదురుదెబ్బ తగలబోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. వరంగల్ తోపాటు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలతో ఆయన విడివిడిగా సమావేశం నిర్వహించారు . వరంగల్ లో చివరి క్షణంలో కడియం కుటుంబం పార్టీకి మోసం చేసిన వ్యవహారంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని తెలిపారు. కొందరు నాయకులు వలస వెళ్లినంత మాత్రాన ఎలాంటి నష్టం లేదని, ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని వెల్లడించారు. వరంగల్ నుంచి బీఆర్ఎస్ బరిలోకి దించిన డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అభ్యర్థిత్వంపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. అందరి ఏకాభిప్రాయంతో అభ్యర్థి ఎంపిక జరిగిందని గుర్తు చేశారు. 2001 నుంచి కేసీఆర్‌తో కలిసి నడిచిన సుదీ.ర్ కుమార్ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. చైతన్యానికి ప్రతీకైన వరంగల్ ప్రజలు బీఆర్ఎస్ ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశా రు.... ఇక పెద్దపల్లిలో కూడా గులాబీ గెలుపు ఖాయం అయిపోయిందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానం తో పాటు సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో మచ్చలేని నాయకుడిగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొప్పుల ఈశ్వర్ లాంటి ఉద్యమ గొంతుకను ఎన్నుకుంటేనే పార్లమెంట్లో తెలంగాణ వాణిని బలంగా వినిపించగలుగుతారని పేర్కొన్నారు.అన్నదాతల నుంచి మొదలుకొని ఆటో డ్రైవర్ల దాకా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో తప్పకుండా బుద్ధి చెప్తారని వెల్లడించారు.

## సామాన్యులకు టికెట్లు ఇచ్చాం

గద్దె దించాలని కేసీఆర్ అంటున్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న మోదీని గద్దె దించాలని ఎందుకు అనడం లేదు. ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల మేర రైతు రుణమాఫీ చేస్తాం" అని రేవంత్ అన్నారు.

## న్యాయ వ్యవస్థను రక్షించండి

ఒత్తిళ్ల నుంచి న్యాయవ్యవస్థను రక్షించుకోవాల్సిన అవసరం మనపైనే ఉందని రిటైర్డ్ న్యాయమూర్తులు ఆ లేఖలో పేర్కొన్నారు.కొన్ని రాజకీయ సమూహాలు న్యాయవ్యవస్థను దెబ్బతీసేలా నిరాధారమైన సిద్ధాంతాలను ప్రచారం చేస్తూ, వారు అనుకూల ఫలితాలు పొందేలా వ్యూహాలు రచిస్తున్నారన్నారు. ప్రస్తుతం అరెస్టవుతున్న రాజకీయ నాయకుల విషయంలో ఇది స్పష్టంగా తెలుస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఒకరి అభిప్రాయాలకు అనుగుణంగా న్యాయపరమైన నిర్ణయాలను తీసుకోవడం, అలా చేయనివారిని తీవ్రంగా విమర్శించడం, న్యాయ సమీక్ష చేయడం చట్ట నియమాల సారాంశాన్ని దెబ్బతీస్తుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టు నేతృత్వంలోని న్యాయవ్యవస్థ ఇటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా న్యాయవ్యవస్థ పవిత్రత, స్వయంప్రతిపత్తిని కాపాడాలని వారు కోరారు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్యానికి మూలస్తంభంగా, అస్థిరమైన రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా ఉంటుందని రిటైర్డ్ న్యాయమూర్తులు వివరించారు.

## అల్లర్లు సృష్టించొద్దు

అలీపుర్‌దువార్‌లో ఏర్పాటుచేసిన బహిరంగ ర్యాలీలో పాల్గొన్న దీదీ ఈసీపై ఈ వ్యాఖ్యలు చేశారు.భాజపా ఆదేశాలమేరకు ముర్షిదాబాద్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ను ఈసీ తొలగించిందని ఆరోపించారు. "భాజపా ఆదేశాల మేరకు ఈసీ పని చేస్తోంది. అందుకే ముర్షిదాబాద్ డీఐజీని తొలగించింది. అలర్లు, హింసను ప్రేరేపించేందుకు కాషాయం పార్టీ ప్రయత్నిస్తోంది. ఒకవేళ ముర్షిదాబాద్, మాల్దాలో అలర్లు జరిగినట్లయితే దానికి ఈసీ బాధ్యత వహించాల్సిందే. అవసరమైతే ఈసీ కార్యాలయం ఎదుట 55 రోజుల పాటు నిరాహార దీక్షకు నేను సిద్ధం" అని దీదీ వ్యాఖ్యానించారు.జైల్లో ఉన్న ప్రతిపక్ష నేతలను భాజపా బెదిరించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. "మీకు ఎన్ని కారాగారాలు, ఎంతమంది పోలీసులు అనుకూలంగా ఉన్నారో నేనూ చూస్తాను. మీరు ఎంతమందిని బాధించగలరు? నాపై చాలాసార్లు దాడి జరిగింది. ఎలా పోరాడాలో నాకు బాగా తెలుసు" అని అన్నారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ హెలికాప్టర్‌లో ఐటీ సోదాలు నిర్వహించడంపై ఆమె స్పందించారు. ధైర్యముంటే భాజపా నాయకులు ప్రచారానికి తిరుగుతున్న హెలికాప్టర్లలో సోదాలు నిర్వహించగలరా అని ఐటీకి సవాల్ విసిరారు.

## రుణబకాయిలపై రైతులను ఇబ్బంది పెట్టొద్దు

### మంత్రి తుమ్మల

హైదరాబాద్(జనంసాక్షి):రైతు భరోసా, పంటల బీమా, రుణ మాఫీ పథకం విధి విధానాలపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో ఈ అంశంపై చర్చించారు. పంట రుణాల రికవరీ కోసం రైతులను ఇబ్బందికి గురి చేయొద్దని బ్యాంకులకు, పరపతి సంఘాలను మంత్రి తుమ్మల నాగేశ్వరావు కోరారు. వానాకాలానికి సంబంధించి ఎరువులు, విత్తనాలను ముందుగా సిద్ధం చేసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మార్కెట్ యార్డుకు తీసుకొచ్చే ధాన్యానికి గిట్టుబాటు ధర అందించేలా చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. పండ్ల పక్వం కోసం కార్బైడ్ ఉపయోగించే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, శనగ, జొన్నల కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఎలక్టోరల్ బాండ్స్‌పై రివ్యూ పిటిషన్

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఎలక్టోరల్ బాండ్స్‌పై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుని సమీక్షించాలంటూ రివ్యూ పిటిషన్ దాఖలైంది. ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోందన్న సుప్రీంకోర్టు తీర్పుపై న్యాయవాది మాథ్యూస్ జె. నెడుంపర సోమవారం ఈ రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. నల్లధనాన్ని అడ్డుకునేందుకు ఆర్థిక చట్టంలోని సవరణలతో పార్లమెంటు ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని పిటిషన్‌లో తెలిపారు.




## బీజేపీ దేశాన్ని నాశనం చేసింది

- రాహుల్ గాంధీని ప్రధానిని చేయండి
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపు

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** బీజేపీ దేశాన్ని నాశనం చేసిందని, మత పరమైన నినాదాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కాను అని చెబుతున్న బీజేపీ అప్పులను డబుల్ చేసిందన్నారు. పైగా శ్రీరాముడి పేరు చెప్పి పబ్లిక్ ని పరేషాన్ చేస్తోందన్నారు. కాంగ్రెస్‌ని 15 ఎంపీ సీట్లలో గెలిపించాలని, ప్రజలు సహకరించాలని, 2014లో తులం బంగారం 28 వేలు, మోడీ నాయకత్వంలో 75 వేలకు పెరిగిందని తెలిపారు. మహిళలు ఆలోచించాలన్నారు. ఏపీలో సీఎం జగన్‌ను రాళ్లతో కొడుతున్నారని ఏపీ ప్రజలు కాంగ్రెస్ గురించి ఆలోచన చేయాలని సూచించారు. బీజేపీ నేతల ఆందోళనలు ఓట్ల దుకాణంలో భాగమేనన్నారు. నెహ్రూ నుండి..మన్మోహన్ సింగ్ వరకు దేశం అప్పు 55 లక్షల కోట్ల మాత్రమేనని, మోడీ వచ్చినప్పటి నుండి కోటి 13 లక్షల కోట్ల అప్పు చేశారని తెలిపారు. మూడోసారి వచ్చి ఏం చేస్తారని ప్రశ్నించారు. అప్పులు చేసే ప్రధాని కాదు..ప్రజా పాలన అందించాలి అనేది కాంగ్రెస్ విధానమని, దేశమంతా తిరిగి రాహుల్ గాంధీ మంచి అవగాహన పెంచుకున్నారని తెలిపారు. రాముడు దేవుడని, నాయకుడు కాదని తెలిపారు. ఒక్క బీజేపీ నేత అయినా.. రాముడి కల్యాణం చేస్తాడా? గుడికెళ్లి దీపం పెడతారా? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ కూడా రాముణ్ణి మొక్కుతారని, కానీ కెమెరాలు పెట్టుకుని హంగామా చేయడని తెలిపారు. రాహుల్ ది త్యాగాల కుటుంబమని, 15 సీట్లు గెలవాలని రాష్ట్ర ఇన్‌చార్జి కేసీ వేణుగోపాల్ టార్గెట్ పెట్టారని, ప్రజలు సహకరించాలని కోరారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుంటే రాష్ట్రానికి ఏ తలనొప్పి ఉండదన్నారు. బంగారం ఎవరైనా కొనే పరిస్థితి ఉందా? అని ప్రశ్నించారు. పుస్తె కూడా వేసుకునే పరిస్థితి పేదలకు లేదన్నారు. రాహుల్ గాంధీ వస్తే ధరల నియంత్రం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్యాస్ ధర 9 ఏండ్లు జనాన్ని దోసి.. ఎన్నికల ముందు వంద తగ్గించారని, మెదక్ లో కాంగ్రెస్ గెలుస్తుందని తెలిపారు.

## బీజేపీ, టీఆర్ఎస్‌లకు చరమగీతం పాడాలి

- పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి పౌరుషాన్ని చాటాలి
- ఎర్రబెల్లిని పాలకుర్తి పొలిమేరలు దాటించాలి
- బిజెపి ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసింది
- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** బిజెపి, టిఆర్ఎస్ లకు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధం కావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో పాలకుర్తి నియోజకవర్గం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, భూపాలపల్లి వర్ధన్నపేట ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, కేఆర్ నాగరాజు, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యలతో కలిసి శ్రీహరి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుల, మత కలహాలను ప్రోత్సహిస్తూ ప్రజల మధ్య రాగా విదేశాలను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. తెలంగాణకు అన్యాయం చేసిన బిజెపికి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన టిఆర్ఎస్‌కు ఎందుకు ఓటు వేయాలో ప్రశ్నించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమంతో పాటు దేశ సార్వభౌమత్వం కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రూపుమాపేందుకు బిజెపి కుట్ర చేస్తుందని విమర్శించారు. మనువాదం పేరుతో హిందూతత్వాన్ని పెంచి పోషిస్తున్న బిజెపిని పాతాళానికి పంపించాలని పిలుపునిచ్చారు. దేశంలో 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణకు అన్యాయం చేసిందని, విభజన చట్టంలోని హామీలను అమలు చేయలేని దద్దమ్మ ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఇంకా అవసరమా అని ప్రశ్నించారు. లిక్కర్ స్కాంలతో, ఫోన్ ట్యాపింగ్‌లతో రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ కోరుకుపోయిందని, టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడవకముందే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభివృద్ధి జరగడం లేదని విమర్శలు గుప్పిస్తున్నారని, దయాకర్ రావు ను పార్లమెంటు ఎన్నికల్లో పాలకుర్తి పొలిమేరలు దాటే విధంగా తరిమికొట్టాలని కార్యకర్తలకు సూచించారు. పాలకుర్తి ప్రాంతం పౌరుషాలకు వీర గడ్డ అని, విప్లవాలకు ఉద్యమాలకు కేంద్ర బిందువు అని అన్నారు. నైజాం నవాబులను తరిమికొట్టిన చరిత్ర పాలకుర్తి గడ్డకు ఉందని గుర్తు చేశారు. మణిపూర్ అల్లర్లలో లక్షలాదిమంది నిరాశ్రయులయ్యారని, మహిళలని చూడకుండా వ్యవస్థలుగా మార్చి ఊరేగించిన బిజెపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దేశంలో మణిపూర్ భాగమేనని అల్లర్లు జరుగుచున్న ప్రధాని మోడీ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు చైతన్యవంతులని పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుండి లక్ష మెజారిటీ సాధించాలని కార్యకర్తలను ప్రజలను కోరారు. పాలకుర్తి నియోజకవర్గం లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని, 40 ఏళ్లుగా కార్యకర్తలు కాంగ్రెస్ జెండాను పట్టుకొని అండగా నిలిచారని గుర్తు చేశారు. వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భూ కబ్జాలకు పాల్పడి వర్ధన్నపేట లో ఓటమిని చవి చూశాడని తెలిపారు. బిజెపికి ఓటమి భయం పట్టుకుందని కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోలేకనే కడియం కావ్యపై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని తెలిపారు. కేంద్రంలోని నియంతృత్వ బిజెపి పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎంపీపీ వర్రె ఎల్లయ్య, కత్తుల బిక్షపతి, బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నరేందర్ పవర్ లతో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జాటోతు హమ్యా నాయక్, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధారావత్ సురేష్ నాయక్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, తొర్రూరు సొసైటీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఇండియన్ ఓవర్సీస్ తెలంగాణ చాప్టర్ కార్యదర్శి బొబ్బల రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పసుపుబోర్డు పేరుతో బిజెపి నాటకాలు

- ఐదేళ్లయినా తేలేక పోయిన ఎంపి అర్వింద్
- రైతుల పట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉంది
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శలు



**నిజామాబాద్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** నిజామాబాద్‌లో పసుపు బోర్డుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. బిజెపి ఐదేళ్లుగా బోర్డు పేరుతో రాజకీయం చేస్తూనే ఉందన్నారు. దేశంలో బిజెపి అధికారంలో ఉన్నా ఇచ్చిన హామీని సక్రమంగా నెరవేర్చి, పసుపురైతులను ఆదుకోలేదని అన్నారు. సోమవారం డిచ్‌పల్లి మండలం ధర్మారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై విరుచుకుపడ్డారు. ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని చెప్పిన అర్వింద్ ఐదు సంవత్సరాలు గడిచినా బోర్డ్ తేలేదని విమర్శించారు. రుణమాఫీ, పసుపు బోర్డ్, చెక్కర కర్మాగారం ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని అన్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నిజామాబాద్ రూరల్‌ను అభివృద్ధి చేయలేదని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిన్నదని.. ఆ పరిస్థితుల్లో నీటిని మొత్తం వేస్ట్‌గా దిగువ ప్రాంతాలకు వదిలారన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నీటి కొరత ఏర్పడిందని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతులను రెచ్చగొట్టేందుకు సానుభూతి పొందేందుకు కేసీఆర్ నటిస్తున్నారని.. రైతాంగం అర్థం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రం తీవ్రంగా దెబ్బ తిన్నదన్నారు. బీఆర్ఎస్ నాయకులు లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. నీటి సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారని.. ఇది ఎప్పటికీ జరగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పేదల పక్షపాతి అని.. వారి సంక్షేమం కోసం ఎన్ని విధాలైనా కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడుతుందని జీవన్ రెడ్డి వెల్లడించారు. వేసవికాలంలో వర్షాలు పడటం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుపిస్తున్నారన్నారు. వర్షాలు అనేవి ఎన్నికల కంటే ముందే వచ్చాయని.. వచ్చిన నీటిని ఆ ప్రభుత్వమే నదులు పాలు చేసిందని జీవన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

### పసుపు ధరలు పెరగడంతో
## రైతుల ఆనందం

**నిజామాబాద్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** పసుపు రైతులకు మంచి రోజులు వచ్చాయి. నిజామాబాద్ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో పసుపు ధర పలికింది. క్వింటాల్ పసుపు ధర రూ.20 వేలు దాటింది. గురువారం రైతు మల్లయ్య క్వింటాల్ పసుపును రూ.20,150కు అమ్మాడు. దాదాపు 13 ఏళ్ళ తర్వాత పసుపు ధర రూ.16వేల దాటింది. 2011లో ఆల్ టైం రికార్డు ధర రూ.16,166 కాగా.. ఈరోజు ఆ దాన్ని బ్రేక్ చేస్తూ క్వింటాల్ పసుపు రూ.20వేలు పలికింది. కాగా.. ఈసీజన్‌లో పసుపు ధర రూ.20వేలు దాటుతోందంటూ గత కొన్నాళ్లుగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ చెబుతున్న మాట ఈరోజు నిజమైంది. పసుపు ధర భారీగా పలకడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బీఆర్ఎస్ పోస్టు కార్డుల ఉద్యమం

- రైతులకిచ్చిన హామీలపై సిఎంకు లేఖలు



**సిద్దిపేట, ఏప్రిల్15 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ 100 రోజుల వైఫల్యాలపై రైతులు పోస్టు కార్డు ఉద్యమం ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిద్దిపేట రైతులు లేఖలు రాశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజాస్వామ్య పంథాలో సిద్దిపేట రైతులు నిరసన తెలుపుతున్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు హామీలు అమలు చేయాలి. లేని పక్షం లో ఎంపీ ఎన్నికల్లో ఓటు ద్వారా గుణపాఠం చెప్తాం అని రైతులు హెచ్చరించారు. రైతుల పోస్టు కార్డు ఉద్యమానికి బీఆర్ఎస్ నాయకులు మద్దతు పలికారు. సిద్దిపేట నియోజకవర్గంలోని సిద్దిపేట పత్తి మార్కెట్ యార్డ్‌లో, సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్‌లో, చిన్న కోడూర్ మండలం మార్కెట్ యార్డ్‌లో రైతులు స్వచ్ఛందంగా సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరాలు రాశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి రైతు హామీలు అమలు చేయకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పోస్ట్ కార్డు ద్వారా తమ ఆవేదనను సీఎం రేవంత్‌కు తెలిపారు. తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మొదటి నుంచి ఆరోపిస్తున్న బీఆర్ఎస్... అమలు చేయడం లేదని ప్రజల్లోకి వెళ్తోంది. అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేసిందని ఆరోపిస్తోంది. వేదిక ఏదైనా బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు మాత్రం హామీలపైనే ఉంటున్నాయి. వంద రోజుల్లోనే కీలకమైన హామీలన్నింటినీ నెరవేరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా కొన్నింటిని కూడా అమలు చేయలేక పోయిందని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. ఇదే అజెండాతో ఎన్నికల్లోకి వెళ్లాలని చూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికలను రిఫరెండమ్‌గా చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు... అన్ని హామీలు నెరవేర్చాకే పార్లమెంట్ ఎన్నికలకు వెళ్లాలని సూచిస్తున్నార బీఆర్ఎస్ నేతలు. ఆ డిమాండ్ సీఎం రేవంత్ వరకు చేరేలా పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టబోతున్నట్టు తెలిపారు. తప్పుడు హామీలతో అన్ని వర్గాలను మోసం చేయడమే కాకుండా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పక్క పార్టీ నేతలను చేర్చుకోవడంపైనే దృష్టి పెట్టారని హరీష్‌రావు విమర్శిస్తున్నారు.

### ఫోన్ ట్యాపింగ్‌లో
## దోబూచులాట

- వెంకట్రామిరెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయరు?
- మెదక్ ఎంపి అభ్యర్థి రఘునందన్ రావు



**మెదక్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** ఫోన్ ట్యాపింగ్ కేసుపై బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో నిందితుడు రాధా కిషన్ రావు ఇచ్చిన ఆధారాల ప్రకారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిపై కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం వెంకట్రామిరెడ్డి రెడ్డి డబ్బులు పంపినట్టు పోలీసుల విచారణలో రాధాకిషన్ రావు చెప్పారని అన్నారు. అయినా వెంకట్రామిరెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కేసు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బంధువు కాబట్టి వెంకట్రామిరెడ్డిపై కేసు నమోదు చేయడం లేదా? అని ప్రశ్నించారు. అలాగే రూ.14 కోట్ల బెదిరింపులకు పాల్పడి వసూలు చేసుకున్న ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కేసు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. శరత్ చంద్రారెడ్డిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఎమ్మెల్సీ కవితపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ రెండు ఒకటేనని ఆరోపించిన ఆయన.. భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలవకుండా అడ్డుకోవాలని ఆ రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని మండిపడ్డారు.

## శాంతియుతంగా సార్వత్రిక ఎన్నికలు

- సమన్వయ సమావేశంలో ఇరు రాష్ట్రాల అధికారులు

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పని చేయాలని తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు నిర్ణయించాయి. ఈ మేరకు అంతర్రాష్ట్ర ఎన్నికల సంబంధిత అంశాలపై తెలంగాణ సచివాలయంలో సోమవారం సమన్వయ సమావేశం జరిగింది. సమావేశంలో సీఎస్‌లు శాంతికుమారి, జవహర్‌రెడ్డి, డీజీపీ రవిగుప్తా పాల్గొనగా.. వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ మే 13న జరిగే పోలింగ్‌ను సక్రమంగా నిర్వహించేందుకు ఇప్పటికే సరిహద్దు రాష్ట్రాల పరిధిలోని కలెక్టర్లు, వివిధశాఖ ఉన్నతాధికారుల సమన్వయ సమావేశాలు నిర్వమించినట్లు తెలిపారు. అక్రమ మద్యం, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వివిధ వస్తువుల రవాణా, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశామన్నారు. శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని.. ఇదే వాతావరణాన్ని పోలింగ్ వరకు పకడ్బందీగా కొనసాగించేందుకు ఉభయ రాష్ట్రాల మధ్య సీఎస్‌ల సమావేశం దోహదపడుతుందని పేర్కొన్నారు. గోవా, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువులు రవాణా కాకుండా సరిహద్దుల్లో ఉన్న చెక్‌పోస్టుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలంగాణ తరఫున పోలీస్ శాఖ ద్వారా 36 అంతరాష్ట్ర చెక్ పోస్టులు, ఆటవీ శాఖకు సంబంధించి మూడు అంతరాష్ట్ర చెక్ పోస్టులు, ఎక్సైజ్‌శాఖ ఎనిమిది, 224 ఎన్‌ఫోర్స్ మెంట్ బృందాలు, వాణిజ్యపన్నుల శాఖ ద్వారా ఏడు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి 24గంటల పటిష్టమైన గస్తీని ఏర్పాటు చేసినట్లు వివరించారు. తెలంగాణలో తీవ్రవాద ప్రాబల్యం లేదని, ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టుల కార్యకలాపాలు జరుగకుండా ఇరు రాష్ట్రాలు పోలీసులు, కేంద్ర బలగాలు పటిష్టమైన సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ, లోక్‌సభ స్థానాలకు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయి సమన్వయంతో కృషి చేస్తున్నామన్నారు.

## మధుయాష్కీకి మాతృవియోగం

- సంతాపం తెలిపిన సిఎం రేవంత్

**హైదరాబాద్, ఏప్రిల్15 (జనంసాక్షి) :** నిజామాబాద్ మాజీ ఎంపి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మధుయాష్కీ గౌడ్ తల్లి అనసూయమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమె మృతి పట్ల ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆమె కన్నుమూశారు. మధుయాష్కీకి, ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి మనో ధైర్యం కల్పించాలని ఆ భగవంతుని ప్రార్థించారు. కాగా, మధుయాష్కిని పలువురు పరామర్శించి ఓదార్చారు.

## ఏసీబీ వలలో అవినీతి అధికారులు



**హుజూరాబాద్/నల్గొండ, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** అవినీతికి పాల్పడుతున్న పలువురు అధికారుల్ని వివిధ చోట్ల తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూ.18 వేలు లంచం తీసుకుంటూ నల్గొండ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సోమశేఖర్ ఏసీబీకి చిక్కారు. ఆస్పత్రిలో ఫార్మసీకి అనుమతి ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేయగా.. సమాచారం అందుకున్న అధికారులు పక్కా ప్రణాళికతో ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు ఆర్టీసీ డ్రైవర్‌పై శాఖా పరమైన కేసు కొట్టివేసేందుకు హుజూరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రూ. 20 వేలు లంచం డిమాండ్ చేశారు. ఎల్కతుర్తి హోటల్‌లో ఆ మొత్తాన్ని తీసుకుంటుండగా.. రంగంలోకి దిగిన ఏసీబీ ఆయన్ని అరెస్టు చేసింది. ఆసిఫాబాద్‌లో ఎస్సై రాజ్యలక్ష్మి రూ. 25వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు ఓ వ్యక్తి నుంచి ఆమె రూ.40 వేలు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు



**బోథ్ ఏప్రిల్15(జనంసాక్షి) :** బోథ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు బిజెపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి బిజెపి కి గుడ్ బై చెప్పారు. సోమవారం రోజున ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సితక్క ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లో కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెసు తోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు హరిరావు బోథ్ ఇంచార్జ్ అడే గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
16 ఏప్రిల్ 2024

# గాజా నరమేధానికి అర్ధ సంవత్సరం

*సరిగ్గా ఆరు నెలల క్రితం గాజాలో జరిగిన అత్యంత రక్తపాత యుద్ధం మానవాళిని అతలాకుతలం చేసింది. అక్టోబరు 7న హమాస్ ఇజ్రాయెలుపై దాడి చేసి 1200 మందిని చంపి 250 మందికి పైగా బందీలను పట్టుకుని నేటికి ఆరు నెలలు. గాజాలో ఇప్పటికీ 130 మంది బందీలుగా ఉన్నారని, కనీసం 34 మంది చనిపోయారని ఇజ్రాయెల్ తెలిపింది. యుద్ధ ప్రారంభం నుండి గాజాలో ఇజ్రాయెల్ సైన్యం కనీసం 33,137 మంది పాలస్తీనియన్లను పొట్టనపెట్టుకుంది. సుమారు 75,815 మంది (ప్రతి 100 మందిలో నలుగురు) గాయపడ్డారు. ఇందులో 70 శాతం మహిళలు పిల్లలు. 1.7 మిలియన్ల మంది నిరాశ్రయులయ్యారు. ఒక మిలియన్ కంటే ఎక్కువ మంది ప్రజలు తమ ఇళ్లను కోల్పోయారు.*



గాజాలో క్లిష్టమైన మౌలిక సదుపాయాలకు వాటిల్లిన నష్టం విలువ సుమారు18.5 బిలియన్ల అమెరికన్ డాలర్లు. ఇది 2022లో వెస్ట్ బ్యాంక్, గాజా సంయుక్త జి.డి.పిలో 97 శాతానికి సమానం. గాజాలోని మొత్తం ఇళ్లలో 62 శాతం దెబ్బతిన్నాయి. ఒక మిలియన్ కంటే ఎక్కువ మంది నిరాశ్రులయ్యారు. భవనాల నష్టం ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగాన్ని ప్రభావితం చేసింది. 72 శాతం గృహాలు,19 శాతం మౌలిక సదుపాయాల భవనాలు, 9 శాతం వాణిజ్య పారిశ్రామిక భవనాలుకు నష్టం వాటిల్లింది. కూలిపోయిన భవనాలు శిథిలాల కింద ఇంకా వేలాది మంది చనిపోయినట్లు భావిస్తున్నారు. విధ్వంసం నేపథ్యంలో ఏర్పడిన 26 మిలియన్ టన్నుల శిధిలాలు తొలగించడానికి చాలా సంవత్సరాలు పడుతుంది.

**పిల్లల పరిస్థితి ఘోరం:** అభమూ శుభమూ ఎరుగని కనీసం 17,000 మంది పాలస్తీనా పిల్లలు ప్రస్తుతం గాజాలో వారి తల్లిదండ్రులకు దూరంగా ఉన్నారని, ప్రతి పది పాఠశాలల్లో ఎనిమిది దెబ్బతిన్నాయని, దాదాపు 6,25,000 మంది విద్యార్థులకు విద్య అందుబాటులో లేదని, ఉత్తర గాజాలో రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ముగ్గురు పిల్లలలో ఒకరు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారని యునిసెఫ్, ఈ వారంలో గాజాలో దాదాపు 1,000 మంది పిల్లలు ఒకటి లేదా రెండు కాళ్లను కోల్పోయారని పాలస్తీనా రెడ్ క్రెసెంట్ సొసైటీ, 13,800 కంటే ఎక్కువ మంది పిల్లలు చంపబడ్డారని సేవ్ ద చిల్డ్రన్,13,800 కంటే ఎక్కువ మంది పిల్లలు చంపబడ్డారని సేవ్ ద చిల్డ్రన్ తెలిపాయి.

**తరుముకొస్తున్న కరువు :** ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా కరువును అనుభవిస్తున్న వారిలో 80 శాతం మంది గాజాలోనే ఉన్నారు. గాజాలో సగానికి పైగా ప్రాంతం కరువు అంచున ఉంది.నీరు, ఇంధనం తగినంత అందుబాటులో లేదు. గాజాలో చిక్కుకున్న దాదాపు 2.3 మిలియన్ల మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు, మే నెల నాటికి గాజాలోని వివిధ ప్రాంతాల్లో కరువు ఏర్పడుతుందని యుయన్ పేర్కొంది.

**సౌకర్యాల లేమి..! :** 84 శాతం ఆరోగ్య సౌకర్యాల భవనాలు ధ్వంసమవ్వడమో దెబ్బతినడమే జరిగాయి. దీని కారణాన్న మందులు, అంబులెన్స్‌లు, ప్రాథమిక ప్రాణాలను రక్షించే చికిత్సలు,నీరు విద్యుత్ అందుబాటులో లేవు. విద్యావ్యవస్థ పూర్తిగా కుప్ప కూలింది. పిల్లలందరూ బడి మానేశారు. చాలా పాఠశాల భవనాలు అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులకు ఆశ్రయంగా ఉపయోగించ బడుతున్నాయి. ఉత్తర గాజా అత్యంత ఘోరంగా దెబ్బతింది. ఉత్తర గాజాలో నిర్జలీకరణం పోషకాహార లోపం కారణంగా చిన్నపిల్లలు మరణించారు. ఇజ్రాయెల్ ఇప్పటికీ అనేక మానవతా కార్యకలాపాలను అడ్డుకుంటుంది. గత వారం ఇజ్రాయెల్ దళాలు 2.3 కి.మీ విస్తీర్ణంలో కార్ల కాన్వాయ్‌పై మూడు వరుస దాడులలో ఏడుగురు విదేశీ సహాయ కార్మికులను ఉద్దేశపూర్వకంగా చంపాయి. కొన్ని సహాయ సంస్థలను సేవలను నిలిపి వేయమని ప్రేరేపించాయి. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్‌లో నష్టం చాలా విస్తృతంగా ఉంది. ఇక్కడ ఇజ్రాయెల్ నేల వైమానిక దాడులు వేలాది గృహాలు, మౌలిక సదుపాయాలను నాశనం చేశాయి. ఆసుపత్రులపై అంతర్జాతీయ చట్టంలో రక్షణ ఉన్నప్పటికీ వాటిపై దాడులు జరుగుతున్నాయి. 36 ఆసుపత్రులలో 10 మాత్రమే పాక్షికంగా పని చేస్తున్నాయి.గాజాలో అతిపెద్దదైన అల్ షిఫా హాస్పిటల్‌పై దాడులు కారణంగా 400 మంది చనిపోయారు. ఔషధాల తీవ్ర కొరత వలన అనేక ఆపరేషన్లు, అవయవాల తొలగింపు మత్తుమందు లేకుండా చేస్తున్నారు. గాజాలోని పౌరులకు ప్రాథమిక సేవలు అవసరమైన మానవతా సహాయం అందేలా చూడాలని జనవరిలో అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు ఇచ్చినప్పటికీ ఇజ్రాయెల్ పదేపదే ఆహారంతో సహా సహాయ సామాగ్రి పంపిణీని నిరోధిస్తుంది. విద్యుత్ నెట్‌వర్క్‌లు, సౌర ఉత్పత్తి వ్యవస్థలపై యుద్ధ ప్రభావం ఉంది. 92 శాతం రోడ్లు ధ్వంసమై దెబ్బతిన్నాయి. కమ్యూనికేషన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తీవ్రంగా దెబ్బతినడంతో, ప్రజలకు ప్రాథమిక మానవతా సహాయం అందించడం చాలా కష్టంగా మారింది.



**జనకమోహన్‌రావు దుంగ**
అధ్యాపకులు, శ్రీకాకుళం

# ఓటర్లేమీ మౌనంగా లేరు!

**దేశంలో ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు మౌనంగా ఏమిలేరు. వారు చాలా ఓపెన్ గా మాట్లాడుతున్నారు. చర్చ పెడుతున్నారు. పది ఏండ్ల బీజేపీ పాలన మైనస్, ప్లస్ ల మీద చర్చిస్తున్నారు. దాదాపు భారత్ జోడో, న్యాయ్ యాత్రలో కాంగ్రెస్ నేత 10 వేల కిలో మీటర్ ల దాకా జరిపిన యాత్ర ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. కాంగ్రెస్ మ్యాను ఫాస్టో లో దేశ సంపదలో ప్రజల భాగస్వామ్యం, పార్టనర్ షిప్ ల మీద ఎక్కువ దృష్టి సారించినట్లు స్పష్టంగా కనిపిస్తున్నది.ఎన్నికల మీద 'సాత్ హాత్ హెూతో మాహెూల్కోబదల్ దేగా' అనే కాంగ్రెస్ ఎన్నికల ప్రచార పాట ఎక్కడ బడితే అక్కడ మారు మోగు తున్నది. జనం ను ఆలోచింప చేస్తున్నది.ఇప్పుడు గతంలో కన్నా ఈ సారి ఓటర్లు చాలా ముందుకు వచ్చి మాట్లాడుతున్నారు.**





## సమస్యల మీద అవగాహన!

ఓటర్లలో, ముఖ్యంగా యువత, మహిళలు, రైతులలో తమ సమస్యల మీద అవగాహన పెరిగింది.నిరుద్యోగులు ఉద్యోగాల మీద, కుటుంబాలు అధిక ధరల మీద, రైతుల తమ ఎమ్మెస్పి మీద దేశంలో ఓటర్లు దృష్టి పెట్టారు. గడచిన 45 ఏండ్ల లో దేశంలో లేనంతగా నిరుద్యోగం గడచిన పది ఏండ్ల బీజేపీ, పీఎం నరేంద్ర మోడీ పాలనలో పెరిగింది. కాంగ్రెస్ మ్యానిఫాస్టో మీద దేశమంతా ప్రస్తుతం చర్చ జరుగుతుంది. లద్దాఖ్ రోడ్ల మీద ఉంది, హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్నది. మణిపూర్ మండుతున్నది. అక్కడికి పీఎం వెళ్ళరు.ఎన్నికల ప్రచారంలో కనీసం ఎంతమందికి ఈ పది ఏండ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పరు.అసలు దేశంలోని యువత కు ఉద్యోగాలు ఇవ్వడం ముఖ్యం కాదా? యువత కు ఉద్యోగాల కన్నా ముఖ్యం హిందూ, ముస్లిం లాంటి విభజన రాజకీయాలు ముఖ్యమా?ఓట్ల కోసం మనుషుల మధ్యన కుల, మతాల చిచ్చు అంత అవసరమా? దేశం లో పాలకులకు దేశం లో యువతకు ఉద్యోగాలు కల్పించే భాద్యత తీసువడం అవసరం లేదా?s

## జాతీయ మీడియా కు కనిపించడలేదు!

ఈ విషయాన్ని ఒక్క జాతీయ మీడియా కు ఎందుకు కనిపించడం లేదు?ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు, ఇలా పది ఏండ్లలో పీఎం మోడీ 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి, కాని ఇచ్చింది 10 లక్షలు కూడ లేవు. దీని మీద అసలు మాట్లాడరు.ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ప్రతీ కుటుంబంలో మహిళకు ఏటా లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేయడం మొదలు, రైతులకు పంటకు సంబంధించి గిట్టుబాటు ధర, ఋణ మాఫీ ఇవ్వడం, లాంటి హామీల తో పాటు, నిరుద్యోగులకు ఏడాదికి అప్రెంటిషిప్ ఇచ్చి ఏడాదిలో వారికి లక్ష రూపాయలు ఇవ్వడం,30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం లాంటి హామీలు కాంగ్రెస్ ఇచ్చింది. ఈ ఏ విషయాల మీద కూడ బీజేపీ మాట్లాడే పరిస్థితి లేదు. ఎన్నికల ప్రచారం లో కేవలం వ్యక్తిగత ఆరోపణలు మినహా బీజేపీ నేతలకు ఏమీ కనిపించడం లేదు అని పీఎం మోడీ విపక్షాల మాంసాహారం గురించి మాట్లాడడం బట్టి స్పష్టం అవుతున్నది. కాంగ్రెస్ తో, ఆ పార్టీ మ్యానుఫాస్టో తో పీఎం మోడీ భయపడుతున్నారు అని స్పష్టంగా కనిపిస్తుంది.

## ఈశాన్యంలో కాంగ్రెస్ అనుకూలం!

ఈశాన్య రాష్ట్రాల్లో పరిస్థితి చాలా భిన్నంగా ప్రస్తుత పరిస్థితి ఉండడం కూడ బీజేపీ లో కలకలం రేగుతున్నది.నాగాలాండ్, సిక్కిం, మణిపూర్, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, లలో కాంగ్రెస్ అనుకూల పరిస్థితులు కనిపిస్తున్నాయి.దేశంలో ఈ పార్లమెంట్ ఎన్నికలకు చాలా ప్రాధాన్యత ఉన్నది. అందుకే పది ఏండ్ల పీఎం మోడీ పాలన మీద ఆయన స్వాతహాగా ఎంత డబ్బా కొట్టుకున్నా, ప్రజలకు ఆయన చేసింది ఏమిటి? ఎవరికి ఏమీ ప్రయోజనం జరిగింది? కాంగ్రెస్ కు ఇప్పుడు ఓటు ఎందుకు వేయాలి? కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎవరి కోసం యాత్ర చేసారు? కాంగ్రెస్ మ్యాను ఫాస్టో, అందులోని గ్యారంటీలు ఏమిటి?పీఎం మోడీ కి ముందు పది ఏండ్ల కాంగ్రెస్ ప్రభుత్వం,అప్పటి పీఎం మన్మోహన్సింగ్ పాలనలో పరిస్థితి, అప్పుడు, ఇప్పటి నేల మీది పరిస్థితి, నిత్యావసారాల ధరలు, లాంటి అన్ని విషయాలను ఓటర్లు పిన్ టూ పిన్ పరిశీలిస్తున్నారు.



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

## పీపుల్స్ వార్ వ్యవస్థాపక సైద్ధాంతిక నాయకుడు

# కామ్రేడ్ కేయస్‌కు విప్లవ జోహార్లు

కామ్రేడ్ కొండపల్లి సీతారామయ్య కృష్ణా జిల్లాలోని గుడివాడ లోని జొన్నపాడులో మధ్య తరగతి రైతు కుటుంబంలో 1914 లో జన్మించాడు. కామ్రేడ్ కెయస్ యువకుడుగా ఉన్నప్పుడే కమ్యూనిస్ట్ పార్టీ కార్యకలాపాల వైపు ఆకర్షితులై భూస్వామ్య వ్యతిరేక, బ్రిటిష్ వలస వ్యతిరేక ఉద్యమంలో పాలు పంచుకున్నాడు. ఆనాటి కమ్యూనిస్ట్ పార్టీ లో కృష్ణా జిల్లా కమిటీ మెంబర్ గా పని చేస్తూ తన పేరులో రెడ్డి కుల గుర్తును తొలగించుకొని సీతారామయ్యగా మారి పీడిత ప్రజలతో మమేకం ఐనాడు. సీపీఐ పార్టీ తెలంగాణ సాయుధ పోరాటాన్ని విరమించి పాలక వర్గాలతో వర్గ సామరస్య విధానాలు కొనసాగిస్తూ రివిజనిస్ట్ విధానాలు చేపట్టగా దానిని వ్యతిరేకించి సీపీఎం పార్టీ ఏర్పడగా కామ్రేడ్ కెయస్ సిపిఎంలో భాగమై పని చేసినాడు. కొద్ది కాలం లోనే సీపీఎం సైతం సిపిఐ వలే పాలక వర్గాలతో వర్గ సామరస్య విధానాన్ని కొనసాగిస్తూ వర్గ పోరాటాన్ని వదిలేయగా సిపిఎం లోని విప్లవ కారులు కామ్రేడ్ చార్ మజుందార్ నాయకత్వంలో 1969 లో సీ పీ ఐ (ఎంఎల్) పార్టీ ఏర్పడింది . కె యస్ సైతం ఈ పార్టీ లో చేరి రాష్ట్ర కమిటి నాయకుడుగా పని చేసినాడు.


నక్సల్ బరి ఉద్యమం పై ఆనాటి ఇందిర ప్రభుత్వం తీవ్ర అణిచివేత కొనసాగించడంతో సిపిఐ (యం యల్ )కేంద్ర నాయకత్వం కామ్రేడ్ చార్ మజుందార్ తో సహా అమరులు కావడం, అరెస్ట్ కావడం జరిగింది.కేంద్ర కమిటి దెబ్బ తిని పోయి పార్టీ శ్రేణులు చెల్లా చెదురు అయినవి.పార్టీ లో సైద్ధాంతిక గందర రాజకీయాలు పెరిగినవి. అనివార్యంగా పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ పని చేయ వలసిన తప్పనిసరి పరిస్థితి లో పదుల సంఖ్యలో సిపిఐ (యం యల్ )పేరు తోనే అనేక నక్సలైట్ గ్రూప్ లు ఏర్పడినవి. ఈ స్థితిలో కామ్రేడ్ కోండపల్లి సీతరామయ్య నాయకత్వంలో కోండపల్లి గ్రూప్ పేరుతో పిలువబడి ఆ తరువాత 1980 లో సిపిఐ యం యల్ పీపుల్స్ వార్ పార్టీ గా ఏర్పడింది.

1972 లో కామ్రేడ్ చారు మజుందార్ అమరుడైన తర్వాత సుమారు రెండు దశాబ్దాలు భారత విప్లవ కమ్యూనిస్టు సైద్ధాంతిక రాజకీయ నిర్మాణ రంగంలో కె యస్ ఒక ముఖ్యమైన పాత్ర నిర్వహించాడు.

కామ్రేడ్ చారు మజుందార్ అమరుడైన తర్వాత. ఉద్యమ పునర్నిర్మాణంలో పార్టీ ఎదుర్కొన్న అనేక కీలక సమస్యలను కొండపల్లి సీతారామయ్య పరిష్కరించి ఉద్యమాన్ని ఒక మలుపు తిప్పి అభివృద్ధి చేశాడు. 1970 చివరికల్లా ఆంధ్ర రాష్ట్ర కమిటీలో ప్రధాన భాగం దెబ్బతినిపోయి పార్టీ అంతర్గతంగా మితవాద అవకాశవాద దాడిని చీలికలను ఎదుర్కొంటున్న సమయంలో కామ్రేడ్ కె యస్ నక్సల్బరీ శ్రీకాకుళ వర్గ పోరాట రాజకీయాలను ముందుకు తీసుకుపోవడంలో రాజకీయ దూరదృష్టిని ప్రదర్శించాడు. నక్సల్ బరి శ్రీకాకుళ తదితర పోరాటాలు ఒకదాని తర్వాత ఒకటి ఫాసిస్ట్ శత్రు నిర్బంధంలో అణచివేతకు గురవుతూ వేలాది మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అమరులు అవుతున్నా, ఎంతో మంది నాయకులు విప్లవ శిబిరం వదిలిపోతునప్పటికీ కామ్రేడ్ కె ఎస్ మార్క్సిజం ఆధారంగా పీపుల్స్ వార్ పార్టీ శ్రేణులను వెన్నుతట్టి పోరాటంలో నిలబెట్టాడు.

విప్లవోద్యమంలో జరిగిన నష్టాలకు గుండె చెదిరిన ఎస్ఎన్ఎస్, తేజేశ్వరరావు లాంటి మితవాద నాయకులు సిపిఐ ఎంఎల్ పార్టీపై నక్సల్ బరి నిర్మాత పార్టీ నాయకుడు కామ్రేడ్ చారు మజుందార్ పై చేసిన విద్రోహ దాడిని దృఢంగా తిప్పికొట్టి విప్లవ పోరాటాలలోని మంచిని, పార్టీ మౌలిక పొందాను, పోరాట సాంప్రదాయాలను సంరక్షించాడు. విప్లవోద్యమం తాత్కాలిక వెనుకంజ గురి కావడానికి కారణమైన తప్పులను, సాధించిన విజయాలను చారిత్రకంగా విశ్లేషించి తగిన గుణపాఠాల డాక్యుమెంట్లు( సెల్ఫ్ క్రిటికల్ రిపోర్ట్ %౦ఎతీ%)కామ్రేడ్ కేఎస్ తయారుచేశాడు. ఈ సమీక్ష చెడును తిరస్కరించి పాజిటివ్ అంశాలను నిలబెట్టి ప్రజలను ప్రజాసంఘాలను సంఘటితపరచడానికి ప్రజా ఉద్యమాలు అభివృద్ధి కావడానికి గొప్ప దోహదం చేసింది. వరంగల్ కరీంనగర్ రైతాంగ ఉద్యమాలు ఆంధ్ర రాష్ట్రానికి, ఇతర రాష్ట్రాలకు విస్తరింపజేయడంలో ప్రజా పునాది కలిగిన మిలిటెంట్ పార్టీ నిర్మించడంలో కెస్ గొప్ప నిర్మాణ దక్షతను ప్రదర్శించాడు. ఉత్తర తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించి పార్టీ మౌలిక పంథా డైరెక్షన్లో ఈ ఉద్యమానికి గెరిల్లా జోన్ పర్స్పెక్టివ్ రూపొందించి దండకారణ్య ఉద్యమానికి పునాది వేసినాడు.

కమ్యూనిస్టు విప్లవం అంటే పీడిత వర్గాలతో మమేకం అవుతూ భూస్వామ్య పెట్టుబడిదారీ వర్గాలకు వ్యతిరేకంగా రాజీలేని వర్గ పోరాటాన్ని కొనసాగించే విషయంలో భారతదేశంలో కమ్యూనిస్టు నమూనా నెలకొల్పడంలో కామ్రేడ్ కొండపల్లి మార్గదర్శకాలు శ్రామిక వర్గ ప్రజలకు ఆదర్శమైనవి. దేశం లో వివిధ యం యల్ పార్టీ లలో అనేక చీలికలు నిరంతరం జరుగుతున్నప్పటికీ పీపుల్స్ వార్ పార్టీ లో చీలికలు నామమాత్రంగా ఉండి ఇతర సంస్థలు మావోయిస్టు పార్టీ గా ఐక్యం కావడంలో కె ఎస్ విప్లవకారుల ఐక్యత విషయంలో మార్గదర్శకాలు కీలకమైనవి. భారతదేశంలో కుల సమస్యను జాతుల సమస్యను ,ఇందిర ఫాసిజాన్ని , ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని , మితవాద అవకాశవాద రాజకీయాలకు వ్యతిరేకంగా , శత్రువుకు వ్యతిరేకంగా మిత్ర వర్గాలతో ఐక్య సంఘటన కట్టే విషయములో , పార్టీ నిర్మాణరంగంలో, ప్రజా సంఘాల నిర్మాణంలో , ప్రజా సాహిత్యం ప్రజా కలలను అభివృద్ధి చేయడంలో, గెరిల్లా జోన్స్ మిలట్రీ నిర్మాణాలు అభివృద్ధి చేయడంలో కామ్రేడ్ కొండపల్లి భారత నిర్దిష్ట పరిస్థితుల్లో మార్క్సిస్టు లెనినిస్టు దృక్పథంతో అర్థం చేసుకోని పార్టీకి అనేక సైద్ధాంతిక నిర్మాణాత్మక రచనలు చేశాడు. ఈ రచనలు సుమారు 3500 పేజీలకు పైగా ఉన్నాయి. కామ్రేడ్ కొండపల్లి రచనా పద్ధతి క్రింది స్థాయి కేడర్ కు సైతం సులభంగా అర్థమయ్యే విధంగా ఆకర్షించే విధంగా ఉంటూ పార్టీ శ్రేణులు ఎడ్యుకేట్ కావడానికి చాలా ఉపయోగపడినవి. రెండు దశాబ్దాలుగా ఆనాటి పీపుల్స్ వార్ పార్టీ నిర్మాణంలో కామ్రేడ్ కె యస్ ప్రధానపాత్ర వహించి నాడు.




పీపుల్స్ వార్ పార్టీ లో తలెత్తిన కొన్ని నిర్మాణ సమస్యలు, వృద్దాప్యం, పార్కింగ్ సన్స్ వ్యాధి కారణంగా 1992 నాటికి కామ్రేడ్ కె యస్ పీపుల్స్ వార్ పార్టీ కి దూరం కావడం విప్లవోద్యమంలో విషాదకర పరిణామమే. దాదాపు దశాబ్దం పైబడి అల్జీమర్స్ వ్యాధితో బాధపడి 2002 ఏప్రిల్ 12న ఆయన తన సుదీర్ఘ విప్లవ ప్రస్థానం చాలించారు. సీపీఐ యం యల్ పీపుల్స్ వార్ పార్టీకి మొదటి నుండి వ్యవస్థాపక నాయకుడిగా సిద్ధాంతవేత్తగా రాజకీయ నిర్మాణ దక్షుడిగా కామ్రేడ్ కొండపల్లి పేరు భారత దేశ కమ్యూనిస్ట్ విప్లవ ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుంది.కామ్రేడ్ కె యస్ కు వినమ్రంగా విప్లవ జోహార్లు.

- జంపన్న
(మార్క్సిస్ట్ లెనినిస్ట్ నాయకుడు)

# దేశమాత స్వేచ్ఛ కోసం అసువులు బాసిన అమర వీరులు




దేశమాత స్వేచ్ఛ కోసం బలిదానం చేసిన వీర యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్. బ్రిటిష్ ప్రభుత్వం వీరికి ఉరిశిక్ష విధించిన భయపడకుండా నవ్వుతూ ఉరి కంభం ఎక్కి దేశం కోసం ప్రాణాలను అర్పించి చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోయిన మహా వీరులు. వీరు త్యాగం వృధా కాలేదు దేశానికి స్వతంత్రం తెచ్చి పెట్టింది. వీరి జీవితం భవిష్యత్తు భారత యువతరానికి స్ఫూర్తిదాయకం. యువకులకు స్ఫూర్తినిస్తూ దేశభక్తిని చాటి చెప్పిన అమర యోధుడు భగత్ సింగ్. తన ధైర్యంతో బ్రిటిష్ సామ్రాజ్యానికి ముచ్చమటలు పట్టించిన మరో యోధుడు రాజ్ గురు. తన చిరునవ్వుతో మరణాన్ని సైతం ఓడించి దేశానికి స్వేచ్ఛను ప్రసాదించిన మరో ఘనుడు సుఖదేవ్. మార్చి 23 1931 నా వీరు చేసిన త్యాగాలు భారతదేశ స్వతంత్ర పోరాటానికి ఒక కొత్త మార్గం చూపింది.. బ్రిటిష్ చీకటి సామ్రాజ్యం నుంచి భారతదేశానికి స్వేచ్ఛ స్వతంత్రపు క్రాంతి విరజిమిందంటే వీరి ప్రాణత్యాగమే దానికి గల కారణం.భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనది. ఈ ముగ్గురు యువకులు మన దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసి, భారతీయుల హృదయాల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నారు.1928 డిసెంబర్ 17న లాహెూర్ లో సాండర్స్ హత్య కేసులో ఈ ముగ్గురిని బ్రిటిష్ ప్రభుత్వం అరెస్ట్ చేసింది. 1929 లో లాహెూర్ కుట్ర కేసులో కూడా వారిపై ఆరోపణలు వచ్చాయి. 1930 లో న్యాయస్థానం వారికి ఉరి శిక్ష విధించింది.ఉరి శిక్ష ఖరారు అయిన తర్వాత, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు జైలులో చాలా ధైర్యంగా ప్రవర్తించారు. వారు తమ చివరి క్షణం వరకు దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. భారతదేశం అంతట ఈ ఉరిశిక్ష పై భారీ నిరసనలు జరిగాయి. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, దేశభక్తులుగా, స్వతంత్ర సమరయోధులుగా గుర్తింపు పొందారు. వారి త్యాగం భారత స్వతంత్ర పోరాటానికి స్ఫూర్తినిచ్చింది. భగత్ సింగ్ రాజ్ గురు సుక్ దేవ్ ల ఉరిశిక్ష భారత స్వతంత్రం పోరాటంపై లోతైన ప్రభావాన్ని చూపింది. దేశవ్యాప్తంగా స్వతంత్ర కాంక్ష మరింత బలపడింది. భారతీయులలో బ్రిటిష్ పాలన పట్ల వ్యతిరేకత పెరిగింది. వీరి ఉరిశిక్ష వీరి ప్రాణత్యాగం భారత స్వతంత్ర పోరాటంలో మరువలేని ఘట్టం. భగత్ సింగ్,రాజ్ గురు,సుక్ దేవ్ లు హిందుస్థాన్ సోషలిస్ట రిపబ్లిక్ అసోసియేషన్ అనే సంస్థను స్థాపించారు. 1928లో భారతీయ విద్యార్థులపై జరిగిన అణిచివేతలకు నిరసనగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, లు బ్రిటిష్ పోలీస్ అధికారి సాండర్స్ ను హత్య చేశారు. ఈ హత్య భారత స్వతంత్ర పోరాటం పట్ల బ్రిటిష్ ప్రభుత్వంలో భయాందోళనలు రేకెత్తించింది. ఈ హత్య కేసులో1931 మార్చి 23న ఈ ముగ్గురిని ఉరితీశారు. వీరికి ఉరిశిక్ష ఖరారు అయ్యే నాటికి వారి వయస్సు భగత్ సింగ్ 23 సంవత్సరాలు, రాజ్ గురు 22 సంవత్సరాలు, సుక్ దేవ్ 23 సంవత్సరాలు. ఉరిశిక్ష ఖరారు అయిన తర్వాత భగత్ సింగ్ "మేరా రంగ్ బసంతి చోలా"అనే ప్రసిద్ధ కవితను రాయటం విశేషం. వారి ఉరి శిక్ష భారతదేశం అంతటా భారీ ఆగ్రహానికి దారితీసింది. వారి త్యాగం భారతీయులలో స్వాతంత్ర్య కాంక్షను మరింత పెంచింది.భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల ఉరి శిక్ష భారత స్వాతంత్ర్య పోరాటంలో ఒక మలుపు తిరిగిన క్షణం. వారి త్యాగం భారతీయులకు స్ఫూర్తిదాయకంగా మారి, స్వాతంత్ర్య సాధన కోసం మరింత పోరాడేందుకు వారిని ప్రోత్సహించింది.ఈ ముగ్గురు యువకుల త్యాగం భారత చరిత్రలో ఎప్పటికీ గుర్తుంచుకోబడుతుంది.ఉరి శిక్ష ఖరారు అయిన తర్వాత, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు తమ చివరి కోరికలను తెలియజేశారు.భగత్ సింగ్ తన చివరి కోరికలో భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడే యువతకు ఒక సందేశాన్ని ఇచ్చాడు.రాజ్ గురు తన చివరి కోరికలో భగవద్గీతను వినాలని కోరుకున్నాడు.సుఖదేవ్ తన చివరి కోరికలో తన తల్లిదండ్రులను చూడాలని కోరుకున్నాడు.ఈ ముగ్గురిని ఉరితీసిన తర్వాత, వారి మృతదేహాలను లాహెూర్ లోని షాహీ ఖిలా లో సమాధి చేశారు.భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల ఉరి శిక్ష భారత స్వాతంత్ర్య పోరాటంలో ఒక విషాద ఘట్టం. ఈ ముగ్గురు యువకుల త్యాగం భారతీయుల హృదయాల్లో ఎప్పటికీ గుర్తుంచుకోబడుతుంది. నేటి యువత వీరిని ఆదర్శంగా తీసుకొని దేశంలో జరుగుతున్న అక్రమాలు స్త్రీల మీద జరుగు తున్న అరాచకాలపై పోరాటం చేయవలసిన అవసరమా ఆవశ్యకత ఎంతైనా ఉంది. యువత సెల్ ఫోన్ నుంచి బయటకు వచ్చి సమాజాన్ని చూసి సమాజం పట్ల అవగాహన కలిగించుకొని బాధ్యతతో దేశ భవిష్యత్తు కి తోడ్పడాలని కోరుకుంటూ.భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ లకు చేసిన త్యాగాలకు సెల్యూట్ చేస్తూ జైహింద్!

**(మార్చి 23 భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల వర్ధంతి సందర్భంగా)**



**పూసపాటి వేదాద్రి**
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

# మీ గుండెకు గుడ్ మార్నింగ్..?

మీ కళ్ళల్లో... కన్నీళ్ళు ఇంకిపోవును గాక..!
మీ కళ్ళు ఆనంద
భాష్పాలను రాల్చును గాక..!
మీ గుండెల్లో
గులాబీల ముళ్ళు
గుచ్చుకోకుండును గాక..!
మీ గుండెలు గులాబీ
పరిమళాలతో నిండి పోవును గాక..!
మీకు కన్నీళ్లు రాని...
కలతలు కలహాలు లేని...
చింతలు...చీకాకులు
వేదనలు...ఆవేదనలు
అపార్థాలు...
అవమానాలు...
అనుమానాలు...
అంతులేని మానసిక క్షోభలు...
దిగులు భయము బాధలు లేని...
మొండి రోగాలు రాని...రోజులను ఆ
భగవంతుడు మీకు ప్రసాదించును గాక..!
మీ ముఖం... చల్లనైన వెన్నెల
వెలుగులను విరజిమ్మును గాక..!
మీ పెదవులపై చిరునవ్వులు
నిత్యం శివతాండవం చేయును గాక..!
మీ కళ్ళల్లో... కలల కాంతిరేఖలు విచ్చుకొనును గాక..!
మీ కనురెప్పల కౌగిలిలో
బంధీలైన కమ్మని కలలు చెరవీడి
విహంగాలై స్వేచ్ఛగా విహరించును గాక..!
మీరు కలనైనా
ఊహించని ఎన్నో
బంగారు అవకాశాలను...
అఖండమైన విజయాలను ఆ
భగవంతుడు మీకు ప్రసాదించును గాక..!
మీ ఆశలన్నీ నెరవేరును గాక..!
మీ కోటి కోరికలు తీరును గాక..!
మీ సంకల్పాలన్నీ సిద్ధించును గాక..!
మీ కమ్మని కలలన్నీ పండును గాక..!
మీకు సుఖము శాంతి దక్కును గాక..!
దీర్ఘాయుష్షును... అంతులేని ఆనందాన్ని...
సంపూర్ణమైన ఆరోగ్యాన్ని...
ప్రశాంతమైన జీవితాన్ని...
ప్రతిదినం...ప్రతిక్షణం...ఆ
పరమాత్మ మీకు ప్రసాదించును గాక..!
ప్రతి ఉషోదయం
మీకు ఒక శుభోదయమౌను గాక..!
మీకు రెండు చేతులు జోడించి
శుభోదయం చెబుతున్నా...!
సకల సంపదలు శుభాలు...
సునామీలై మిమ్మల్ని ముంచెత్తాలని...
ప్రేమ నిండిన మీ గుండెకు...
గుడ్ మార్నింగ్ చెబుతున్నా అది
ఆగిపోరాదని సాగిపోతూనే ఉండాలని...



-పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ముందుకు సాగుతోంది



- మీలో ఒకడినై ఉంటా..మీతో నడుస్తా
- ప్రజలకు సేవ చేసుకునే అవకాశం ఇవ్వండి
- చేవెళ్ల అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :**

చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఈ మేరకు సోమవారం 4వ రోజు ఇంటింటికి ప్రచారంలో డాక్టర్.జి.రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. శేరిలింగంపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వాళిదాసు జగదీశ్వర్ గౌడ్ రంజిత్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా సోమవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపంపల్లి తండా నందు ఇంటింటికి కాంగ్రెస్ సంక్షేమ పథకాలు పేరుతో వారు ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రకటించిన 5 న్యాయ గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని, నిరుద్యోగ యువతకు ఏడాదికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహం, మహిళలకు కూడా ఏడాదికి లక్ష రూపాయలు అందించే దిశగా కాంగ్రెస్ తమ మేనిఫెస్టోలో ప్రకటించిందని రంజిత్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్ అన్నారు. వంట గ్యాసు, పెట్రోల్ ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విపరీతంగా పెంచిందని, ప్రధాని ఏజ్ కంటే ఎక్కువగా లీటర్ పెట్రోల్ ధర 65 రూపాయల నుండి ప్రస్తుతం ఏకంగా 109 రూపాయలకుచేరుకోవడం జరిగిందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి తాను నిజాయితీగా కృషి చేస్తానని, శేరిలింగంపల్లి ప్రజలకు సేవ చేసుకునే అవకాశం మళ్ళీ నాకు ఓటు వేసి ఎంపిగా గెలిపించడం ద్వారా అందించాలని అభ్యర్థి రంజిత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, డివిజన్ నాయకులు, మహిళలు, యువకులు భారీగా ఎత్తున్న పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాటలు నమ్మకండి

### మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



**మల్కాజిగిరి, ఏప్రిల్ 15 (జనం సాక్షి)**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు వాగ్దానాలలో ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆ పార్టీలు నమ్మి ప్రజలు మోసపోవద్దని బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గౌతమ్ నగర్, మౌలాలి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ బిఆర్ఎస్ నాయకుల పార్లమెంటరీ సన్నాహక సమావేశం మూడు డివిజన్ లలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్యకర్తలు,నాయకులు కష్టపడి పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలు విఫలమైన విషయన్ని ప్రజలలోకి తీసు కెళ్లాలని, మల్కాజిగిరి ప్రజలు రైల్వే చక్రబ ంధం నుండి విముక్తి పొంది మరింత అభి వృద్ధి చెందాలంటే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థినీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మురుగేష్, ఆనంద్ భాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, రావుల అంజయ్య, బద్దం పరుశురాం రెడ్డి, జేపిసి వెంకన్న, కృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్, పర మేశ్, మేడల మల్లికార్జున్ గౌడ్, రాము యా దవ్, కాటంరాజు, సిద్ధి రాములు, జస్వీర్ సిం గ్, అనిత, భాగ్య లత, పద్మ, లీల, వాసు, నర్సింగ్ రావు, నవీన్ పాల్గొన్నారు.

# పాసుబుక్కుల పేరుతో పార్టీలు మారుతున్న వ్యక్తులు

### సొసైటీ చైర్మన్ దవణాకర్ గౌడ్

**శంషాబాద్, ఏప్రిల్ 15 (జనం సాక్షి)**

శంషాబాద్ మండల పరిధిలోని చిన్న గోల్కొండ సొసైటీ చైర్మన్ దవణాకర్ గౌడ్ తన కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. దవణాకర్ గౌడ్ మాట్లాడుతూ బహదూర్ గూడా గ్రామానికి చెందిన వెంకటేష్ గౌడ్ స్వార్థ రాజకీయాలు, స్వలాభం కోసం బిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. బహదూర్గుడ గ్రామస్తులకు పట్టా పాస్ బుక్ ల పేరుతో ఐదు సంవత్సరాలు రాజకీయం చేశారు. చేసిన ఐదు సంవత్సరాలు సరిపోలేదని మళ్లీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. గత కొన్ని దశాబ్దాలుగా నలుగుతున్న పట్టా పాస్బుక్కుల శాకుతో ప్రజా ప్రతినిధిగా ఎదిగాడు. ముక్కు ముఖం తెలియని రంజిత్ రెడ్డిని పార్టీ అధిష్టానం చేవెళ్ల నుంచి టికెట్ ఇవ్వడంతో స్థానిక ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ నాయకులు



సమిష్టిగా చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డిని గెలిపించామన్నారు. ప్రభుత్వ మారగాని ఊసరవెల్లిలాగా బిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరి చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఎంపీగా ఐదు సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీలో కొనసాగి నేడు ప్రభుత్వ మారగానే పార్టీని సునాయాసంగా మార్చి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినా రంజిత్ రెడ్డికి డిపాజిట్లు కూడా రావు అన్నారు. శంషాబాద్ ఫ్లైఓవర్ పొడిగించని రంజిత్ రెడ్డి చేవెళ్ల ప్రజల అభివృద్ధికి తోడ్పడతాఅనడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా ఏ ఒక్క గ్యారెంటీ అమలుకు నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయి పడవ లాంటిది అన్నారు. అలాంటి పార్టీలో చేరేవారు రాజకీయంగా ఆత్మహత్యలు తప్పదన్నారు. పంట పొలాలు ఎండిపోతున్న పట్టించుకోని ప్రభుత్వం గత ప్రభుత్వంలో కరెంటు ఎప్పుడు పోతుందొచూసేవాళ్ళు, నేడు కరెంటు ఎప్పుడు వస్తుందో ప్రజలు చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం మూడు రోజుల మురుపమన్నారు. శంషాబాద్ కు సంబంధించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మునిగిపోయే కాంగ్రెస్ పార్టీలో చేరుతారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి, ధన్వాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, అశోక్ యాదవ్, సుభాన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జవహర్ నగర్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతాం

### సీఎం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కుతాడి శ్రీనివాస్

**జవహర్ నగర్, ఏప్రిల్ 15, (జనం సాక్షి):**

జవహర్ నగర్ కార్పొరేషన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చి పథకాలు పేదలకు అందేలా కృషి చేస్తానని సీనియర్ నాయకుడు కుతాడి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మేడ్చల్ నియోజవర్గ ఇంఛార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతామహేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమక్షంలో కుతాడి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే అత్యధికంగా నిరుపేద ప్రజలు నివసించేది. జవహర్ నగర్లోనేనని, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందేలా చేస్తానని అన్నారు. అనంతరం కార్పొరేటర్ శ్రీకాంత్, సీనియర్ నాయకుడు శ్రీకాంత్లకు సీఎం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# తనను వేధిస్తున్నారని ఏఆర్ డీఎస్పీ ఇంటి ముందు భార్య ఆందోళన

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 15 (జనం సాక్షి):-**

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కయంజాల్ సమీపంలోని శ్రీ సాయి పంచవతి హోమ్స్లో మెదక్ ఏఆర్ డిఎస్పీ రంగా నాయక్ ఇంటి ముందు సోమవారం రోజున తన భార్య ఆందోళన చేశారు. వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకొని తనను పట్టించుకోవడం లేదనీ భార్య జ్యోతీ ఆరోపణ. 2007 రంగనాయకు జ్యోతీ పెళ్లి జరిగిందని, ఇద్దరు అడపడిచులు పెళ్ళీలు కూడ చేశామని, తమకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరు 2018లో తుర్కా యంజాల్ వచ్చారు. 2021 నుండి ఇద్దరి మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. 6 నెలల నుండి నాకు విడాకులు ఇవ్వాలని వేధిస్తున్నాడు. నాకు నువ్వు వద్దు అంటు వేధిస్తున్నారని జ్యోతి నా భర్త, నా పిల్లలు నాకు కావాలి నాకు న్యాయం జరగలంటూ ఇంటిముందు కుటుంబీకులతో కలిసి ఆందోళన చేశారు. డిఎస్పి రంగనాయక్ను ఆదిభట్ల పోలీస్ స్టేషన్కు తీసుకెళ్ళారు.

# ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్ ప్రక్రియ

- ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరణ
- ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (జనం సాక్షి)**

నామినేషన్ ప్రక్రియ ఈ నెల 18 నుండి ప్రారంభం కానున్నందున నోడల్ అధికారులు, తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా సమన్వయంతో పనిచేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం వీసీ మీటింగ్ హాల్ లో మేడ్చల్ డిసిపి నితిక పంత, అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి, నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ మాట్లాడుతూ.. ఎన్నికల సన్నద్ధత పై ఎన్నికల విధులు ఎంతో జాగ్రత్తగా చేపట్టాలన్నారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన విధివిధానాలు, సంబంధిత నోడల్ అధికారులకు వివరించారు. నామినేషన్ల సమయంలో అభ్యర్థి తో పాటు మరో నలుగురికి మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి అనుమతి ఉంటుందన్నారు. లోకసభ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులు 100 మీటర్ల దూరం వరకు



వాహనములు అనుమతించడం జరుగుతుందన్నారు. మూడు వాహనములకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఈ నెల 18వ తేది నుండి 25వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, నామినేషన్ లు వేసేందుకు అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా సువిధ పోర్టల్ ను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారంటీలు అమలు చేసే కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

### పట్నం మహేందర్ రెడ్డి

**ఎల్బీ నగర్ ఏప్రిల్ 15(జనం సాక్షి)**

మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహీందర్ రెడ్డి గెలుపు కోసం పీసీసీ ప్రచార కమిటీ చెర్మెన్ మధు యాషకి గౌడ్ మ్మెల్సీ మహేందర్ రెడ్డి జక్కిది ప్రభాకర్ రెడ్డి వజీర్ ప్రకాశగౌడ్ మకుటం సదా శివుడు ఉమేషగౌడ్ తదితరులు సాహెబ్నగర్ గ్రామం లో ని చావుడి వద్ద ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగజీవానరామ్ విగ్రహం లకు పూలమాలలు వేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలకు మేలు చేసే పార్టి కాంగ్రెస్ అని ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ను గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రామిస్తున్నాడని వారు పేర్కొన్నారు. సోనీయా గాంధీ తెలంగాణ రాష్టాన్ని ఇచ్చిన తల్లి అని కొనియాడారు. గ్రామంలోని దళిత నాయకులు బిక్షపతి, గంగం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కర్షక లోకం గర్జిస్తే సర్కార్ కూలటం ఖాయం



- రైతు బంధు అమలు చేసి..రుణమాఫీ వెంటనే చేయాలి
- అన్నదాతలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అందెల శ్రీరాములు డిమాండ్

**మహేశ్వరం, ఏప్రిల్ 15 (జనం సాక్షి)**

రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ... రైతుదీక్షను ప్రారంభించారు. రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన దీక్షలో పాల్గొన్నారు రంగారెడ్డి జిల్లా నాయకులు ఈ సందర్భంగా కిసాన్ మోర్చా నాయకులు ఏనుగు రాంరెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆకుకూరలను అందించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ..అన్నదాతలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు బంధు రూ. 15వేలు ఇంకెప్పుడూ ఇస్తారని ప్రశ్నించారు. రైతు కూలీలకు రూ. 12వేలు, ధాన్యం బోనస్ ఏమైందన్నారు శ్రీరాములు యాదవ్. కర్షకులను మోసం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూలి పోవటం గ్యారంటీ అన్నారు అందెల శ్రీరాములు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు పాపయ్య గౌడ్, బ్యాంక్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి, వెంకట్ రెడ్డి సహా రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులు పకడ్బందీగా విదులు నిర్వహించాలి

- ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం
- సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు



**తాండూరు ఏప్రిల్ 15(జనం సాక్షి)**

ఎన్నికల అధికారులందరూ పకడ్బందీగా విదులు నిర్వహించాలని సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం తాండూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించబడిన ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మే 13న నిర్వహించబోయే పార్లమెంటు ఎన్నికలు నిర్వహించుటకు తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్కు కేటాయించబడిన 26 మంది ఎన్నికల అధికారులందరూ తమ తమ పోలింగ్ స్టేషన్లో పోలింగ్ సిబ్బందికి అవసరమగు మౌలిక సదుపాయాలపై అవగహన కల్పించారు.అదేవిధంగా ఓటర్లకు ర్యాంపు, త్రాగునీరు , కరెంటు సదుపాయం , అనుగుణంగా టెంటు, త్రాగునీరు కల్పించి ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు డివిజన్ పరిపాలనాధికారి (ఏ.ఓ) లావణ్య, ఎన్నికల ఉప తహసిల్దార్ లలిత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యపై జిఎంతో ఫోన్లో చర్చించిన డిప్యూటీ మేయర్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 15(జనం సాక్షి)**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్లోని నీటి ఎద్దడితో సతమవుతున్న ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కరించాలంటూ సోమవారం ఆయన కార్యాలయంలో హెచ్ఎం డబ్ల్యూ ఎస్ జిఎం రవీందర్ రెడ్డికి ఫోన్లో సమస్యను వివరించిన డిప్యూటీ మేయర్ పి. రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో ఎన్నికల కోడ్ దృశ్య నిలిచిపోయిన పైప్లైన్ పనులకు జి.ఎం రవీందర్ రెడ్డి కమిషనర్ బి. శరత్ చంద్రలతో సమస్యపై క్లుప్తంగా వివరించానని, ఎక్కడైతే నీటి సమస్య అధికంగా ఉన్న వార్డులో ప్రత్యామ్నాయంగా మున్సిపల్ వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫర చేస్తామన్నారు. ఎవ్వరికి కుడా నీటి



సమస్యలు కలగకుండా చూస్తామన్నారు. అదే విధంగా ఎక్కడైతే నీటి సదుపాయం లేదో అక్కడ 2000 లీటర్ల సింటెక్స్ ట్యాంక్ లను ఏర్పాటు చేసి మున్సిపల్ వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని అంది ంచేందుకు అధికారులు సానుకూలంగా స్పందించారని యధావి ధిగా విడుదలవుతున్న మంచినీరుకు అదనంగా 2 ఎంఎల్ సరఫరా చేయడనికి జిఎం హామీ ఇచ్చారని తెలిపారు. ఎన్నికల కోడ్ కారణంగా కుదరక పోతే తన సొంత ఖర్చుతో 10 సింటెక్స్ ట్యాంక్లను ఏర్పాటు చేసి నీటి సమస్యను తీరుస్తానని డిప్యూటీ మేయర్ హామీ ఇచ్చారు. అదనంగా నీరు విడుదల చేస్తానని హామీ ఇవ్వడంతో జిఎం రవీందర్ రెడ్డికి డిప్యూటీ మేయర్ ధన్యవాదాలు తెలిపారు.



# ఎర్లీ బర్డ్ పథకాన్ని వినియోగించుకుని 5 శాతం రిబేట్ పొందండి

### జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్

**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 15(జనం సాక్షి):**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఎర్లీ బర్డ్ పథకాన్ని వినియోగించుకొని ఈనెల 30 లోపు ఆస్తి పన్ను చెల్లించి 5 శాతం రిబేట్ పొందాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ కోరారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను చెల్లింపునకు సంబంధించి ఎర్లీ బర్డ్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎర్లీ బర్డ్ పథకంలో ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నును ఏప్రిల్ 30వ తేదీ లోపు చెల్లించినట్లయితే పన్ను మొత్తంలో ఐదు శాతం రిబేట్ పొందవచ్చని తెలిపారు.ఎర్లీ బర్డ్ పథకంతో ఇప్పటివరకు రూ. 230 కోట్లు పన్ను వసూలు అయిందని తెలిపారు. హైదరాబాద్ నగర ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నిర్ణీత సమయంలో గా ఆస్తి పన్ను చెల్లించి రిబేటు పొందాలని సూచించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
16 ఏప్రిల్ 2024



## ప్రచారంలో దూకుడు పెంచిన అర్ఎస్ ప్రవీణ్ కుమార్

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 15 (జనం సాక్షి)**

మాజీ ఐపీఎస్ అధికారి బిఅర్‌యస్ పార్టీ నాగర్ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి అర్‌యస్ ప్రవీణ్ కుమార్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులను ఉత్తేజపరుస్తూ నాయకులను కార్యకర్తలను కలుపుకుని ప్రచారంలో ముందున్నారని వనపర్తి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు రమేష్ గౌడ్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఒక ఐపీఎస్ అధికారిగా ప్రభుత్వ సర్వీసులో వృత్తికే వన్నె తెచ్చి మంచి అధికారిగా ప్రశంసలు అందుకొన్నారని మాజీ ముఖ్యమంత్రి కెసిఅర్ తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ పాఠశాలలో దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత అర్.యస్ ప్రవీణ్ కుమార్ అప్పగించారని గుర్తు చేశారు. తను పుట్టిన గడ్డకు ప్రజలకు సేవ చేయాలని మనముందుకు వస్తున్న అర్‌యస్ ప్రవీణ్ కుమార్ గని ఆశీర్వదించాలన్నారు గతములో బి.అర్.యస్ పార్టీ ద్వారా ఎం.పి అయి పార్టీకి ద్రోహం చేసి మళ్ళీ మనముందుకు వస్తున్న పి.రాములు భరత్ కు బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో జిల్లా మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, జిల్లా ఎస్టి సెల్ నాయకులు జాతృనాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, కౌన్సిలర్ కంచె రవి, నాయకులు, జోహేబ్ హుస్సేన్, ఏకే పాషా, చిట్యాల రాము, రాంచందర్, రమేష్, తోట.శ్రీను పాల్గొన్నారు.

## ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్‌గా గరిమా

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



నారాయణ పేట జిల్లాలో శిక్షణ నిమిత్తం అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ)గా గరీమా నరుల నియమితులైనట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. 2023 బ్యాచ్‌కు చెందిన గరీమా నరుల నారాయణపేట అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ)గా వ్యవహరస్తారని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మోడీతోనే దేశ రక్షణ..ప్రజా సంక్షేమం

- **ఈ సారి బిజెపికి 4వందలకు పైగా సీట్లు ఇవ్వాలి**
- **బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు బిజెపి అభ్యర్థి డి కే.అరుణ**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

దేశ రక్షణ ప్రజా సంక్షేమం ప్రధాని నరేంద్ర మోడీకే సాధ్యమని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు,పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డీ.కే.అరుణ అన్నారు. సోమవారం నారాయణపేట మండలం సింగారంలో బూత్ స్థాయిలో ఇంటింటి ప్రచారం ప్రారంబించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ దేశ హితం కోసమే పనిచేస్తూ ప్రపంచ దేశాల్లో భారత్ ను వాటి సరసన నిలబెట్టారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని అన్నారు.దశాబ్ది సంవత్సరాలుగా పరిష్కారం కానీ సమస్యలను ప్రధాని నరేంద్రమోడీ పరిష్కరించారని అన్నారు.5 వందల ఏళ్లుగా హిందువుల ఆరాధ్య దైవం అయిన శ్రీరాముడిని ఎండకు వానకుచలికి గాలికి గుడారం కింద వదిలి పెట్టారని అన్నారు.కానీ నరేంద్రమోడీ శ్రీరామునికి దివ్యమైన మందిరం నిర్మించి ధర్మాన్ని కాపాడారని అన్నారు.బిజెపికి 4వందలకు పైగా సీట్లు గెలిపించి మనమంతా శ్రీ రాముడిని దర్శించుకుని తరిద్దామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఆరు గ్యారెంటీ ల్లో ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శించారు.పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి రైతులను మోసం చేసిందని అన్నారు. కానీ నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసే అనేక పతకాలను అమలు చేస్తున్నారని అన్నారు.ఎకరాకు అవసరమయ్యే ఎరువులపై 19 నుంచి 20 వేల సబ్సిడీ ఇస్తున్నారని గిట్టుబాటు ధర పెంచారని,కూలీలకు రోజు కూలీ 3 వందలకు పెంచారని, తంచన్‌గా ఏడాదికి కిసాన్ సమ్మాన్ కింద 6వేల ఆర్థిక సహాయం రైతులకు అందిస్తున్నారని అన్నారు.కానీ రైతులకు లేనిపోని ఆశలు చూపి అడియాశలు చేసిన కాంగ్రెస్‌కు రైతులు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు న్.రతంగ్ పాండు రెడ్డి,బి.కొండయ్యారాంచంద్రయ్య, జిల్లా బిజెపి అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు నాయకులు సత్యయాదవ్, గోవర్ధన్ గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్, రఘు రామయ్య గౌడ్, రఘువీర్ యాదవ్ ,సిద్ధి వెంకట్రాములు కే. బాల్ రెడ్డి,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బిజెపికి ఓటు వేయండి..!

**నరేంద్ర మోడీ నాయకత్వాన్ని దీవించండి**
**బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు**



**తూప్రాన్ ఏప్రిల్ 15( జనం సాక్షి) :**

నరేంద్ర మోడీ 10 సంవత్సరాల నాయకత్వంలో భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో అగ్రగాముగా నిలిపారని బిజెపికి ఓటు వేసి మోడీ మోడీ నాయకత్వాన్ని బలపరచాలని బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు తెలిపారు. పెద్ద కొడుకు అని కేసీఆర్ కు 10 సంవత్సరాలు అధికారం అప్పచెప్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి దూసుకుపోయాడని చిన్న కొడుకుని రేవంత్ రెడ్డి 4000 పెన్షన్ రెండు లక్షల రుణమాఫీ మహిళలకు 2500 రైతుబంధు అనేక పథకాలు ఇస్తానని చెప్పడంతో నమ్మి ఓటేసిన పాపానికి నాలుగు నెలలు అయినా ఇవ్వడం లేదని కాంగ్రెస్ టిఆర్ఎస్ ఒకటేనని వారికి ఓటు వేయొద్దని మెదక్ బిజెపి పార్ల మెంట్ అభ్యర్థి రఘునందన్ రావు తెలిపారు. తూప్రాన్‌లో రోడ్ షో నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు బిజెపికి అధికారం మళ్ళ చెబితే బీజేపీ అధికారంలోకి వస్తే పేదరికం, నిరుద్యోగం తగ్గించేందుకు, రైతులు, మహిళల సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటా మన్నార కనీసం ఆడపిల్లలు చదువుకోవడానికి డిగ్రీ కళాశాల కూడా మంజూరు చేయలేదు. సిద్దిపేట కు అన్ని మంజూరు చేసుకున్న హరీష్ రావు పదేళ్ళు అధికారంలో ఉండి కూడా తూప్రాన్ కు ఒక్క డిగ్రీ కళాశాల మంజూరు చేయించలేదు చిన్న కొడుకు రేవంత్ రెడ్డి- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 రూ. 2 లక్షల రుణ మాఫీ ఏమైంది అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెం కటరామిరెడ్డికి చెందిన రాజ్ పుష్ప కంపెనీ పేరుతో 100 కోట్ల కు ఏకరా చొప్పున పది ఎకరాలు వెయ్యి కోట్లు పెట్టి పదెకరాలు కొనుగోలు చేసిన వెంకట్రామిరెడ్డికి అన్ని డబ్బులు ఎక్కడివి అన్నారు- నేను ఎన్నికల్లోనే పోటీ చేయలేదు, డబ్బులు ఎలా పంచుతానని వెంకట్రామిరెడ్డి అంటుండు, వెంకట్రా మిరెడ్డికి చెందిన డబ్బులను పంపిణీ చేశానని డీసీపీ రాధాకిషన్ రావు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో చెప్పాడని అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు పంచినమని రాధాకృష్ణన్ రావు చెప్పారని అన్నారు- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి పై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదో సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాల మీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్, మాజీ సర్పంచ్ చిట్టిమిల్లి శివమ్మ అంజయ్య గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు జానకిరామ్ గౌడ్, చంద్రశేఖర్ సాయిబాబా, రవికుమార్, నర్సోజి సాయికుమార్ గట్టు అమర్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## యానగుంది మాతామాణికేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న డీకే అరుణ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

కర్ణాటకలోని యానగుంది మాతా మాణికేశ్వరి అమ్మవారిని సోమవారం మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ దర్శించుకున్నారు. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎంపీగా విజయం సాధించేలా ఆశీస్సులు అందించాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి ఆశ్రమం ఆవరణలో కోటి లింగాలను దర్శించుకుని, గోశాలను సందర్శించి గో పూజ చేశారు. మాతా మాణికశ్వరి అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదు



**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా**

**వీపనగండ్ల, ఏప్రిల్ 15 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల పరిధిలోని గోపల్ దీన్నే రిజర్వాయర్‌లో నీటి మట్టాన్ని రాష్ట్ర పంచాయితీ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా సోమవారం పరిశీలించారు. మోటర్లు అన్ని సరిగా పనిచేస్తున్నాయా? లేదా? అని అక్కడ పనిచేస్తున్న ఉద్యోగస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదని, జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదని, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా పైపు లైన్ లీకేజీ అయినట్లయితే సమాచారం ఇచ్చిన వెంటనే అధికారులు స్పందించి మరమ్మత్తులు చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు త్రాగునీరును సమయానికి అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా మోటార్ సమస్య తలెత్తితే రాత్రి అయినా అధికారులు స్పందించి మరమ్మత్తులు చేస్తూ ప్రజలకు త్రాగునీరు ఇబ్బందులు లేకుండా సకాలంలో అందిస్తున్నామని తెలిపారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని సలహా ఇచ్చారు. జులై వరకు త్రాగు నీరుకు ఎలాంటి ఇబ్బంది లేదని ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్, అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మిషన్ భగీరథ అధికారులు సిఈ చిన్నారెడ్డి, ఎస్ఈ వెంకటరామరెడ్డి, ఈఈ జగన్మోహన్, డిఈ వెంకటేశ్వరరావు, ఏఈ రామాంజనేయులు, తహసిల్దార్ శ్రీమతి వరలక్ష్మి, ఎంపీడీవో డి. శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ కృష్ణమూర్తి, ఆర్ఐ కురుమూర్తి, ఏపిఎం బుచ్చయ్య, వెలుగు సిసి. వీరయ్య మరియు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో రక్త హీనత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



విద్యార్థులలో రక్తహీనత (ఎనీమియా) లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన అర్‌బిఎస్‌కె కార్యక్రమంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లాలోని ఆర్‌బిఎస్‌కె బృందాలతో సమీక్షించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటి దాకా ఎంత మంది విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారని, నారాయణ పేట, మక్తల్, కొస్గి ఆర్‌బిఎస్‌కె టీమ్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.రక్తహీనత ఉన్న విద్యార్థులకు ఎలాంటి వైద్య పరీక్షలు అందిస్తున్నారని, వైద్య పరీక్షల కోసం జిల్లా ఆసుపత్రికి తీసుకువస్తున్నారా ? లేదా అని ప్రశ్నించారు. ఈ మూడు నెలల పాటు ఆర్‌బిఎస్‌కే కార్యక్రమంలో విద్యార్థులకు చేసిన టెస్టుల జాబితా ఇవ్వాలన్నారు. పది శాతం లోపు హెచ్‌బీ ఉన్న విద్యార్థుల జాబితాను వేరుగా తయారు చేయాలన్నారు. ఆయా విద్యార్థులకు మెరుగైన వైద్య పరీక్షలు చేసి మందులను క్రమం తప్పకుండా పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎనీమియా ఉన్న విద్యార్థులకు మందులను పంపిణీ చేసే ఏఎన్ఎం, ఆశాల పేర్లతో కూడిన జాబితాను తయారు చేసి తనకు ఇవ్వాలని కలెక్టర్ కోరారు.ఎనీమియా టెస్టులతో పాటు కంటి, దంత పరీక్షలు నిర్వహిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అండర్ ట్రిట్ మెంట్‌కి సంబంధించిన 83 మంది విద్యార్థుల వివరాలు కూడా తనకు ఇవ్వాలన్నారు. ప్రస్తుత వేసవి కాలంలో విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య పరీక్షలు చేస్తారని ప్రశ్నించగా, వేసవి సెలవుల కారణంగా విద్యార్థులు అందుబాటులో ఉండరని, ఇది వరకు వైద్య పరీక్షలు చేసిన విద్యార్థులకు ఆశా కార్యకర్తల ద్వారా మందులను పంపిణీ చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి కలెక్టర్ కు తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ శైలజ, జిల్లాలోని అర్‌బిఎస్‌కె టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలి




- **మన్నే శ్రీనివాస్ రెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించండి**
- **మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ప్రతీ ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండల కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీనీ కూడా పూర్తిస్థాయిలో ప్రజలకు అందించలేని ఈ అసమర్థ కాంగ్రెస్ కు ఎంపీ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆచరణకు అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వారు ఇచ్చిన హామీలను ఇప్పుడు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, హామీల అమలును ప్రశ్నిస్తే ప్రతిపక్షాలపై లేనిపోని ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తుందని ఆయన విమర్శించారు. సాగునీరు లేక విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఒక్క ఎకరం పంట కూడా ఎండిపోలేదని, రైతులకు 24 గంటలు ఉచిత కరెంటు ఇచ్చి మా ప్రభుత్వం ఆదుకుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పంటలు ఎండి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న ప్రభుత్వంలో చలనం కనిపించడం లేదని, కాంగ్రెస్ నాయకులకు రైతులను పరామర్శించేందుకు ముందుకు రాకుండా ఎన్నికల హడావుడిలో ఉండడం దురదృష్టకరమన్నారు. రైతుల ఆత్మహత్యల కంటే కాంగ్రెస్ కు ఎన్నికలే ముఖ్యమని ఆయన కాంగ్రెస్‌పై మండిపడ్డారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సంక్షేమానికి తాము ప్రాధాన్యత ఇచ్చామని , కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీసీ బంధు, దళిత బంధు ల ఊసే ఎత్తడం లేదనీ , బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటె లక్షపై చిలుకు కుటుంబాలకు ఇప్పటికే ఇచ్చే వాళ్ళమన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు . అధికార పార్టీ బెదిరింపులకు కార్యకర్తలు భయపడవద్దని , పార్టీ కార్యకర్తలకు పార్టీతోపాటు , తాను అండగా ఉంటానని శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు. అనంతరం మహబూబ్ నగర్ బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇప్పటికే గ్రామాల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక, సాగునీరు లేక పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని , తాగునీరు లేక గ్రామాల్లో ప్రజలు దూర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ కు ఎంపీ ఎన్నికల మీద ఉన్న ధ్యాస ప్రజలపై లేదని ఆయన విమర్శించారు. మీ సమస్యలు పరిష్కరించే నన్ను గెలిపించాలని శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ శాసన సభ్యులు అంజయ్య, రామ్మోహన్ రెడ్డి, హన్వాడ ఎంపీపీ బాలరాజు, జడ్పీటీసీ విజయ నిర్మల, హన్వాడ మండల్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వేర్వేరు దొంగతనాలలో ముగ్గురు అరెస్టు

**ఏఎస్పీ గుణశేఖర్**

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 15 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని లింగంబాకు కాలనీ, ఎస్వి ఈవెంట్ ఫంక్షన్ హాల్‌లో వేర్వేరుగా చేసిన దొంగతనాల దొంగలను పట్టుకొని బంగారు ఆభరణాలను రికవరీ చేశామని జోగులాంబ గద్వాల జిల్లా అడిషనల్ ఎస్పీ గుణశేఖర్ సోమవారం ఎస్పీ ఆఫీసులో విలేకరుల సమావేశంలో తెలిపారు. గద్వాల పట్టణంలోని గత నెల 13న ఎస్వి ఈవెంట్ ఫంక్షన్ హాల్‌లో ఒక రూమ్‌లో పెట్టిన బంగారము అందాజా 28 తులాల బంగారాన్ని కవర్లో పెట్టి నిద్రిస్తుండగా దొంగలు బంగారాన్ని దొంగతనం చేశారని బీరెల్లి గ్రామానికి చెందిన కృష్ణ వర్ధన్ రెడ్డి ఫిర్యాదు చేయడంతో గద్వాల పట్టణ ఎస్సై శ్రీనివాసులు, సీఐ భీమ్ కుమార్ వారి బృందం గత నెల 27న హైదరాబాద్లోని అమీర్పేట పోలీస్‌లు నేరస్తుని పట్టుకొని విచారించగా అతని పేరు ఈడిగా ప్రవీణ్ ఇతని గద్వాలలోని బీసీ కాలింద నివసిస్తున్నాడని, ఇతనిది ధరూర్ మండలం నీలహళ్లి గ్రామం అని ఇతను గద్వాల పట్టణంలోని స్రవంతి ఆసుపత్రిలో పనిచేస్తున్నాడని ఇతని దగ్గర నుండి 20 తులాల బంగారము 80 వేల రూపాయలు రికవరీ చేసి జైలుకు పంపినట్లు వారు తెలిపారు. గద్వాల పట్టణంలోని లింగం బాగ్ కాలనీలో నివాసం ఉంటున్న రాజేష్ ఇంట్లో ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన మాచర్ల శ్రీకాంత్, నంద్యాలకు చెందిన షేక్ మొహమ్మద్ రఫీ అనే వ్యక్తులు దొంగతనం చేసినట్లు సీసీ కెమెరాల సహాయంతో పట్టణ ఎస్సై శ్రీనివాస్, గద్వాల్ సిఐ భీమ్ కుమార్, కానిస్టేబుల్ చంద్రయ్య ఇస్మాయిల్ దామోదర్ రెడ్డి వీరి బృందం నిందితుల అరెస్ట్ రిమాండ్ పంపించినట్లు ఏఎస్పీ గుణశేఖర్ తెలిపారు. గద్వాల పట్టణ సిఐ భీమ్ కుమార్, ఎస్సై శ్రీనివాస్, కానిస్టేబుల్ చంద్రయ్య, ఇస్మాయిల్, దామోదర్ రెడ్డిలకు ఈ సందర్భంగా ఏఎస్పీ గుణశేఖర్ ప్రత్యేక రివార్డులను ప్రత్యేక రివార్డులను అందజేశారు.



## వేసవిలో తాగునీటి సమస్య రాకుండ అన్ని చర్యలు


**జిల్లా కలెక్టర్ జి రవి నాయక్**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

వేసవి సందర్భంగా జిల్లాలో తాగు నీటి సరఫరాపై గ్రామాలు, పట్టణాల్లో అధికారులు నిరంతరం పర్యవేక్షించి త్రాగు నీటి సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమికృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని కలెక్టర్ కార్యాలయం నుండి వెబెక్స్ ద్వారా మండల, ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, మిషన్ భగీరథ ఎఇలు, డిఈలు, ఎంపిఓలతో జిల్లా కలెక్టర్ త్రాగు నీటి సరఫరా పై మండలాలు, పట్టణాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ మాట్లాడుతూ ఎస్‌డిఎఫ్ ద్వారా మంజూరు చేసిన తాగు నీటి సంబంధిత బోర్ వెల్‌లు, మోటార్‌లు, పైప్ లైన్‌లకు సంబంధించి ప్రగతి లో ఉన్న అన్ని పనులను వారం రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 186 పనులు మంజూరు చేసినట్లు, ప్రగతిలో ఎన్నికలను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బోర్ వెల్ ఏర్పాటు చేసిన చోట మోటార్ 24 గంటల్లో మోటర్ ను బిగించాలని అన్నారు. ఏఈలు, డిఈ.లు పనులపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. త్రాగు నీటికి సమస్య పనులను క్షేత్ర స్థాయి లో పర్యవేక్షించాలని, అవసరం ఉన్న చోట, భూగర్భ జలాల నివేదిక ప్రకారంగా బోర్లను ఫ్లషింగ్ చేయాలని, గేట్ వాల్స్, మోటార్లను, చేతి పంపుల మరమ్మతులు చేయాలని, పైపులైన్ల లీకే జీలు సరి చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, గ్రామాలను సందర్శించి, నల్లా కనెక్షన్‌లు, మిషన్ భగీరథ పైప్ లైన్, మరియు బోర్లను, పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్, ఎస్. మోహన్ రావు, డిపిఓ వెంకటేశ్వర్లు, డిఅర్‌డిఓ నర్సింహులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

7 మహిళా స్వరాజ్య
మంగళవారం
16 ఏప్రిల్ 2024
తెలంగాణ
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org

# పాత సినిమాల్లో స్త్రీ పాత్రలు



మంచి సినిమా అంటే ఏమిటి అని ప్రశ్నిస్తే ఎవరి భావజాలాన్ని బట్టి వారు సమాధానం చెబుతారు. స్త్రీ పాత్రల విషయానికొస్తే పాతంతా మంచి అనేవాళ్ళు ఎక్కువ. సాధారణంగా ఆయా సమాజాలలో స్త్రీల పట్ల ఎలాంటి భావజాలం ఉంటుందో, ఆ ప్రభావం వల్ల స్త్రీల వ్యక్తిత్వం, ప్రవర్తన ఎలా ఉంటుందో అలాగే ఆ పితృస్వామ్య భావజాల చట్రంలోనే సినిమాలలోని స్త్రీ పాత్రలు ఉంటాయి. అందుకు భిన్నంగా మార్పుకు దోహదపడే అభ్యుదయ భావాలున్న స్త్రీ పాత్రలు వున్న సినిమాలు కూడా, సమాజంలో జరుగుతున్న పితృస్వామ్య ప్రతిఘటనా పోరాటాల ప్రతిఫలనాలుగా వస్తూ ఉంటాయి. సినిమా అనేది ఎక్కువమందిని ప్రభావితం చెయ్యగలిగే మాధ్యమం. నేను చూసిన సినిమాలలో ముఖ్యంగా పాత సినిమాలలో స్త్రీల పట్ల సమాజ దృక్కోణాన్ని మార్చడానికి దోహదపడే స్త్రీ పాత్రల్ని ఈ తరానికి పరిచయం చెయ్యడమే ఈ వ్యాసం ఉద్దేశ్యం.


అయితే ఈ అభ్యుదయాన్ని కూడా వ్యాపారం చేసుకోవాలను కొనే వ్యాపార సినిమాలే ఎక్కువగా ఉంటాయి. వాటిలో ఉండేది అరకొర అభ్యుదయం. ముఖ్యంగా మన తెలుగు సినిమాల్లో వ్యక్తిత్వం అంటే పొగరుగానూ, అహంభావం గానూ చూపిస్తూ చివరికి హీరో కాళ్ళు పట్టుకొనే పాత్రలే ఎక్కువ.

ముందుగా మన తెలుగు సినిమాల్ని తీసుకొంటే స్వాతంత్రో ద్యమం, సంస్కరణోద్యమ ప్రభావాలు వున్నప్పుడు మాలపిల్ల, మళ్లీ పెళ్లి లాంటి స్త్రీ సమస్య ప్రధాన చిత్రాలు కొన్ని వచ్చాయి. తర్వాత గురజాడ కన్యాశుల్కం సినిమాగా వచ్చింది. పల్లెటూరిపిల్లలో అమ్మాయి పెళ్లి నిర్ణయం అమ్మాయిదే. స్త్రీలు మీ ఆనందానికేనా రాజకీయాలకు పనికిరారా వంటి అభ్యుదయ కరమైన సంభాషణలు, సన్నివేశాలు ఉంటాయి. చదువుకున్న అమ్మాయిలు, మిస్సమ్మ, కులగోత్రాలు లాంటి సినిమాలు నాయికకు తగు ప్రాధాన్యత, గౌరవం ఇచ్చినా సారాంశంలో అవి పితృస్వామ్యాన్ని ప్రశ్నించినవి కావు. సుమంగళి, మాంగల్యబలం లాంటి చిత్రాలైతే ఆచారాల్ని ఎత్తి పట్టాయి. ఇక 70, 80ల తర్వాత గ్లామర్ ప్రాధాన్యం పెరిగింది. ఈ సమయంలో స్త్రీ ప్రధాన చిత్రాలు అంటే కుటుంబం కోసం పెళ్లి చేసుకోకుండా త్యాగం చేసే పాత్రలు, పోలీస్ ఆఫీసర్ పాత్రలు ఇలా ఉండేవి. వీటి మధ్యలోనే స్త్రీల సమస్యల్ని భిన్న కోణంలో చూసే ప్రయత్నం కొన్ని సినిమాలు చేసాయి. "నాలాగా ఎందరో" సినిమా అప్పటి అమ్మాయిలపై చాల ప్రభావం వేసింది. ప్రతిసారి పెళ్ళిచూపులకి కూర్చోడం, ఊహించుకోవడం, వాళ్ళు కాదంటే మళ్లీ మరో పెళ్లి చూపులకి సిద్ధమవడం ఈ తతంగంలో ఆ అమ్మాయి మనో భావాలూ అవమానాలు సంగతేంటనే ప్రశ్నవస్తుంది. వరకట్న సమస్యతోపాటు స్త్రీ మనోభావాలను కూడా ప్రతిఫలించిన సినిమా ఇది. బాలచందర్ తన సినిమాలలో స్త్రీ పాత్రల్ని బలమైనవిగా చూపించినా చాలా వాటిలో చివరికి బలహీనపరుస్తాడు. అంతులేని కథ, ఇది కథ కాదు, 47 రోజులు, జీవిత రంగం, కోకిలమ్మ, తొలికోడి కూసింది, కల్కి ఈయన సినిమాలు. వీటిలో కల్కి అర్థం లేని ఫెమినిజాన్ని చూపిస్తుంది. 47రోజుల్లో నాయిక, మోసంతో జరిగిన పెళ్లిని అందులోని హింసనీ కాదని స్వతంత్రంగా బ్రతకడానికి నిర్ణయించు కుంటుంది. జీవితరంగంలో నాయిక పరిస్థితుల కారణంగా వేశ్యావృత్తిలోకి వెళ్లి, తన దగ్గరికి వచ్చిన వాడు తనను కులం పరువు తీశావని ఈసడిస్తే అతను చేస్తే తప్పు కానిది తాను చేస్తే ఎలా తప్పు అయిందని ప్రశ్నిస్తుంది. యవ్వనం కాటేసింది, కొత్తనీరు స్త్రీల సహజమయిన ఎమోషన్స్‌నీ లైంగికతనీ భిన్న కోణాల్లో చూపే ప్రయత్నం చేసాయి. ఫ్యూడల్ సమాజంలో నిమ్నకులాల స్త్రీలపై జరిగే లైంగిక దోపిడీని, దొరసానుల నిస్సహాయ స్వేచ్ఛరాహిత్యాన్ని సమర్థంగా చూపిన సినిమా దాసి. ఊరుమ్మడి బతుకులు లాంటి సినిమాలు కూడా ఊరి పెత్తందారీల లైంగిక దోపిడీని అకృత్యాలను మహిళల వ్యతిరేకతను చిత్రించాయి. కమ్లిలో లంబాడి స్త్రీ ఆస్పత్రిలో తనకు పుట్టిన బాబుని మార్చేసి అనాథ ఆడ శిశువుని అప్పగిస్తే భర్త గొడవ చెయ్యకు ఆడపిల్లని అమ్మేసి అప్పులు తీర్చుకుందాం అంటే కాదని గొడవ చేసి భర్త వదిలేసినా లెక్క చెయ్యక ధర్నా చేస్తుంది. భయపడిన ఆస్పత్రి సిబ్బంది కొడుకుని తెచ్చి అప్పగిస్తే అనాథ ఆడపిల్లని కూడా తెచ్చుకొని ఇద్దరినీ సమానంగా పెంచుకొంటుంది. 90ల తర్వాత స్త్రీని మరింతగా మార్కెట్ చేసుకోవడం ఎక్కువయ్యింది. కొన్ని చెప్పు కోవాల్సిన సినిమాలు 'తోడు'లో పెద్ద వయసులో సహచరుల్ని కోల్పోయిన స్త్రీపురుషులు కలిసి సహజీవనం చెయ్యడం కొత్త దృక్కోణాన్ని ఇస్తుంది. భర్త కుటుంబం కాదన్నా మానవతా విలువల కోసం పోరాడిన స్త్రీ అంకురంలో కనిపిస్తుంది. అత్యాచారం జరిగితే ఇంక చావే పరిష్కారం అని చాల సినిమాల్లో చూపించారు. శ్రీకారం సినిమా అత్యాచారం గురించి భిన్నమైన అభ్యుదయ కరమైన భావాల్ని చర్చకు పెట్టింది. సమాజంలో కూడా ఆ మేరకు మార్పు రావడాన్ని ఈ సినిమా ప్రతిఫలించింది. ఆత్మాభిమానం కోసం కోరుకొన్న వాడితో పెళ్లిని కాదను కొంటుంది ఆనంద్ సినిమా నాయిక. చలం కథ ఆధారంగా తీసిన గ్రహణంలో మూఢ నమ్మకాలతో, స్త్రీ శీలాన్ని శంకించి హింసించడాన్ని చూస్తాము. ఇటీవల వచ్చిన గార్గిలో నాయిక, తండ్రయినా సరే తప్పు చేస్తే న్యాయం వైపే నిలబడాలనే విలువను చూపిస్తుంది. చైల్డ్ అబ్యూస్ ని చూపించిన సినిమా "ఫ్రీడమ్ ఎట్ మిడ్నైట్" ఇది ఒక లఘు చిత్రమైనా ఆధునిక మహిళ స్త్రీ పురుష వివక్షని యెంత స్పష్టంగా గ్రహిస్తోందో, ఎదుర్కో గలదో బలంగా వ్యక్తీకరించింది. ఏమైనా యేవో కొన్ని తప్ప తెలుగులో మంచి సినిమాలుగా పేరొందిన మహిళా చిత్రాలేవీ చాలావరకు మహిళల హక్కుల్ని సరిగా ప్రశ్నించ లేకపోయాయి. పితృస్వామ్య సమాజాన్ని సంతృప్తి పరిచే పనినే ఎక్కువగా చేసాయి.

అదే సమయంలో హిందీ సినిమాల్ని పరిశీలిస్తే ముఖ్యంగా సమాంతర సినిమా బలంగా వచ్చిన కాలంలో స్త్రీల పాత్రలు వారి సమస్యల్ని ప్రతి బింబించడమే కాక అణచివేతకు మూల కారణాలని, ప్రతిఘటననీ కూడా రికార్డు చేసాయి అని చెప్పొచ్చు. సాహిబ్ బివి ఔర్ గులాం లో వున్నత వర్గ స్త్రీ ఒంటరి మనో వేదనని చిత్రిస్తే మదర్ ఇండియాలో కష్టాల కొలిమిలో కూడా పొలం పని చేస్తూ కుటుంబాన్ని చూసుకొనే కష్టజీవిగా నాయిక ఉంటుంది. "మిర్చి మసాలా" లో స్త్రీలు పోలీస్ పటేల్ చేసే లైంగిక అణచివేతను ఎదిరించి పోరాడుతారు. అంకుర్, నిశాంత్ స్త్రీలపై ఫ్యూడల్ సమాజం చేసే దోపిడీని, ఆ స్త్రీ నిరసననీ ప్రతిభావవంతంగా చిత్రించాయి. అర్థ్ సినిమా నాయిక భర్త మరో మహిళతో ప్రేమలో పడి విడాకులు అడిగితే ముందు తల్లడిల్లినా తర్వాత తన బలహీనతని జయించి తిరిగొచ్చిన భర్తని కాదని ధైర్యంగా జీవితాన్ని నిర్మించు కొంటుంది. మండి సినిమాలో వేశ్యావృత్తిలో స్త్రీలు పురుషులతో లైంగికంగానే కాక వ్యవస్థతో ఎలా ఆర్థికంగా దోపిడీ చేయబడతారో చూపించారు. రిహాయి సినిమాలో స్త్రీలు, స్త్రీ పురుషుల లైంగిక ప్రవర్తనలపై సమాజపు ద్వంద నీతిని ప్రశ్నిస్తారు. క్యా కైహెనా లో నాయిక గర్భవతి అయ్యాక ప్రేమికుడు కాదంటే, ఇందులో తనకు కూడా బాధ్యత ఉందని బిడ్డను కంటుంది. అన్ని అవమానాలు సహించాక, ఆ ప్రేమికుడు పెళ్లి చేసుకొంటానంటే వద్దని తనకు తోడుగా నిలిచిన స్నేహితుడ్ని ఎంచుకుంటుంది. దృష్టి, అస్తిత్వ సినిమాలు స్త్రీల లైంగికతపై చర్చ చేసిన సినిమాలు. శుభ లో నాయిక వ్యక్తిత్వం వున్న బలమైన పాత్ర. కమల సినిమా ఒక వాస్తవ ఘటన. ఒక ప్రాంతంలో కారు చౌకగా స్త్రీలను అమ్ముతారు అది ప్రపంచానికి చెప్పాలని ఒక జర్నలిస్ట్ ఒక స్త్రీని కొని తెస్తాడు. అమె అతని భార్యతో నిన్ను ఎంతకి కొన్నాడు అని అడుగుతుంది. స్త్రీలందరు అమ్మబడతారని నమ్ముతుంది ఆమె. ఘర్ అనే సినిమాలో సామూహిక అత్యాచారానికి గురైన నాయిక మళ్ళీ భర్తతో సాధారణ జీవితం గడపలేక న్యూనతకి గురైతే, ఒక ఆక్సిడెంట్ లాంటి సంఘటనతో ప్రేమ మారదనీ ఆమె తప్పేమీ లేదనీ అమె భర్తతో చెప్పించి మంచి ముగింపునిస్తాడు దర్శకుడు. ఇలాంటి ముగింపులు సమాజంలో మార్పుకి దోహదపడతాయి.

బాండిట్ క్వీన్ ఫూలన్ దేవి జీవితం ఆమె ఎదుర్కొన్న హింస, ప్రతిహింసల రికార్డు. నగేష్ కుకునూర్ లక్ష్మి సినిమా బాలికలతో వ్యభిచారం ఎలా వ్యవస్థీకృతంగా జరుగుతుందో చూపిస్తుంది. లక్ష్మి తన ప్రతిఘటనతో దాని నుండి బైట పడుతుంది. ఈయన డోర్ సినిమా కూడా బలమైన స్త్రీ పాత్రలున్న సినిమా. ఇటీవల వచ్చిన సినిమా పింక్. స్త్రీ కనుక నో అంటే నో అంతే అది ఆమె స్వేచ్ఛ్ అని బలంగా చెప్పింది. ఇటీవలే వచ్చిన గంగూబాయి వేశ్యల అణచివేత, వారి హక్కుల గురించి చర్చించిన చిత్రం. ఇది కూడా నిజజీవిత పాత్రే. విస్తృతమైన హిందీ సినిమా రంగంలో ఇంకా చాలానే గుర్తు చేసుకోవాల్సిన పాత్రలు వున్నాయి. వాటి గురించీ, ఇంకా ఇతర భాషలు, ఇతర దేశాల సినిమాల గురించి మరోసారి ప్రస్తావిస్తాను.

## ప్రపంచీకరణలో స్త్రీ అస్తిత్వం



మహిళ అన్న పదంలోనే చాలా హుందాతనం దాగివున్న భావన కలుగుతుంది. 'మహిళలూ... మహరాణులూ' అంటూ ఒక సంగీతకారుడు పాటకు పదాలను రీర్చినా, 'ఆడదే ఆధారం' అంటూ స్త్రీ లేనిదే జీవితానికి అర్థమే లేదంటూ ఓ చిత్ర నిర్మాత చిత్రాన్ని నిర్మించినా, నేను అలసిపోయానంటూ 'అమ్మ రాజీనామా' చేయాలని ప్రయత్నించినా, స్త్రీ జాతి మొత్తం స్త్రీ చైతన్యాన్ని కోరుతూ అనేక ఉద్యమాలు, ఉపన్యాసాలూ చేసినా నేటి ప్రపంచీకరణ శకంలో రీడా మహిళ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెతను తలపించే విధంగా సర్వ స్వాతంత్ర్యాలకై పోరాటం చేస్తూనే ఉంది. స్వేచ్ఛలేని మరబొమ్మలా మిగులుతూనే ఉంది, కథ సాగుతూనే ఉంది.

ఒక ప్రక్క స్త్రీని మాతృ మూర్తిగా, ఇంటికి దీపంగా, త్యాగశీలిగా పరిగణిస్తూనే మరొకప్రక్క బానిసగా, వ్యక్తిత్వం, స్వేచ్ఛ లేనిదానిగా, పరాధీనగా చూస్తూనే ఉన్నారు. మనువు నుండి మొదలుకుని నేటి ప్రపంచీకరణ మానవుడి వరకు స్త్రీ స్థానం మగాడి తరువాతే అంటున్నారే తప్ప ఇరువురి సమాన ప్రతిపత్తిని గురించి ఆలోచించడం కానీ, ఆచరించడం కానీ కనిపించదు. స్త్రీలు విద్యా ఉద్యోగాలలో చాలా ముందడుగు వేస్తున్నారు. వారి స్థాయిని పెంచుకుంటున్నారు. వారికంటూ ఒక గుర్తింపును పొందగలు గుతున్నారు. మగాడితో ఏమాత్రం తీసిపోనంత సంపాదనా పరులుగా రీడా నిలుస్తున్నారు. సాఫ్ట్‌వేర్ రంగాలలో తాజాగా జరిగిన పరిశోధనలు రీడా స్త్రీలు మగవాళ్ళ కన్నా బాగా తమ ఉద్యోగనిర్వహణలో రాణిస్తున్నారని ప్రకటిస్తున్నాయి. కానీ ఈ మార్పు, ఈ విజయం నిజంగా స్త్రీలు ఆనందంగా అనుభవించగలుగుతున్నారా, ఇంత అభివృద్ధి కనిపిస్తున్నా, ఇంత ముందడుగు వేసినా మహిళ ఎందుకు మగాడి తరువాతే అవుతోందన్న విషయాలను ప్రపంచీకరణ కథా సాహిత్యం తెలిపే ప్రయత్నం చేసింది. ఈ కథల ఆధారంగా ప్రపంచీకరణ మహిళలను మీ ముందుంచే ప్రయత్నం చేస్తున్నాను.

ప్రపంచీకరణ మన జీవితంలో భాగమైపోయిన తర్వాత, ఆర్థిక పరంగా, సాంస్కృతిక పరంగా స్త్రీ జీవితం చిన్నాభిన్నమై పోవడాన్ని ప్రపంచీకరణ కథకులు చాలా వాస్తవికంగా చిత్రించారు. ప్రపంచంలో ఎప్పటికప్పుడు సంభవించే మార్పులన్నిటి పట్లా స్త్రీలు ఎంత అప్రమత్తంగా ఉండాలో, అభివృద్ధి పేరిట జరిగే ప్రతి పరిణామం స్త్రీలను మరింతగా ఎలా మూలకు నెట్టేస్తోందో, స్త్రీ ప్రాముఖ్యాన్ని, ఆత్మగౌరవాన్ని ఎలా కించపరుస్తోందో ఈ కథలు చెప్తున్నాయి. కుటుంబంలోని వివక్ష, సమాజంలోని అసమానతల చిత్రణ పరిమితం కాక, ప్రాపంచిక, రాజకీయ, ఆర్థిక పరిణామాల నేపథ్యంలో స్త్రీ జీవితాన్ని అర్థం చేసుకోవడానికి రీడా ప్రయత్నిస్తున్నాయి.

స్త్రీలకు అనాదిగా ఎదురవుతున్న సమస్యలు తమ అస్తిత్వానికి విఘాతాలని స్త్రీలు గుర్తించగలిగినా, పోరాట పటిమను ప్రదర్శించినా పూర్తి స్థాయిలో విజయాన్ని సాధించలేదనే చెప్పవచ్చు. నెమ్మదిగా మాట్లాడటం, గట్టిగా నవ్వకపోవడం, ఒదిగి ఒదిగి నడవడం, పదిమందిలో తన అభిప్రాయాలు ప్రకటించకపోవడం, మగవాణ్ణి చూడగానే సిగ్గుపడటం, తప్పుకుపోవడం, తన అలంకరణపై, అలవాట్లపై సకల హక్కులు తన జీవితంలోని పురుషుడికి ధారాదత్తం చేయడం, సమాజంలో తన ఉనికి తన వ్యక్తిత్వం మీద కాక తనపై అధికారం ఉన్న పురుషుడితో ముడిపడి ఉండడం ఇవన్నీ రీడా స్త్రీని స్త్రీగా గుర్తించలేదనడానికి నిదర్శనాలుగా చూపవచ్చు. స్త్రీ తన కుటుంబం ముందు, సమాజం ముందు ఆత్మ గౌరవంతో నడుచుకోగల మనస్థితీ, తనకంటూ ఒక వ్యక్తిత్వం ఉందన్న సంగతి తెలియచెప్పే ప్రయత్నం కనిపిస్తున్నా పూర్తిగా చేరుకోలేక పోతోంది. నీ జీవితం నాది అంటున్న పురుషాధిక్యం ముందు ప్రపంచీకరణ సైతం స్త్రీకి న్యాయం చేయలేకపోతోంది.

స్త్రీ జీవితంలో శీలం, వివాహం, మాతృత్వం అతి ముఖ్యమైన అంశాలు. భార్యా భర్తల సంబంధాల్లో అసమానత్వం, యాంత్రికత, హింస, విశ్వాసరాహిత్యం, పెత్తనం, అధికారం, అణచివేత మొదలైనవి అనేక కథలకు ప్రధాన వస్తువుగా కనిపిస్తుంది. వివాహం నుండి బయటపడ్డానికీ, వివాహం కంటే అతీతంగా తమకొక అస్తిత్వం ఉందని గుర్తించడానికీ స్త్రీలు ఈ నాటికీ వెనకాడుతూనే ఉన్నారు. ధైర్యం చేసి స్త్రీ తన భర్తకు విడాకులివ్వడం, మళ్లీ పెళ్లి చేసుకోవడం జరిగినా దాన్ని లోకం హర్షించదు. కంప్యూటర్ యుగమైనా, ప్రపంచీకరణ శకమైనా ఇది అనివార్యంగా కొనసాగుతూనే ఉంది. ప్రపంచీకరణ

రేపటి సంచికలో



# పుట్ట గొడుగుల్లా.. ఇటుక బట్టీలు!

- అనుమతులు లేకుండానే అక్రమంగా నిర్వహణ
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- గ్రామాలకు అతి సమీపంలోనే నిర్వహణ
- శ్వాసకోస ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- కన్నెత్తి చూడని పలు శాఖల అధికారులు

**ఖమ్మం రూరల్,ఏప్రిల్ 14:(జనం సాక్షి) :** ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఖమ్మం రూరల్ మండలంలోని ఇటుక బట్టీలు పుట్టగొడు గుల్లా పుట్టుకొస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. వ్యాపారులు అక్రమంగా లక్షల రూపాయలు గడిస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడకుండా ఉండడం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**ప్రధాన రహదారుల వెంటే నిర్వహణ**

ప్రధానంగా మండలంలో జాతీయ రహదారుల వెంబడి ఇటుక బట్టీలు నిర్వహిస్తూ ఉండడంతో ఇటుకను కాల్చే సమయంలో రాత్రి వేళ్లలో ప్రయాణించే వాహనదారులు పొగ కారణంగా ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేకాకుండా ఇటుక బట్టీలు నిర్వహించే యజమానులు మాకెవరు అడ్డు మొత్తం మేమే అన్నట్లుగా వ్యవహరించడం మరో విశేషం. గ్రామాలలో నివాసాల సమీపంలోనే ఇటుక బట్టీలు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. జనావాసాలకు కనీసం ఐదు కిలోమీటర్ల దూరంలో ఇటుక బట్టీలు ఏర్పాటు చేసుకోవాలి, కానీ ఇలాంటి నిబంధనలో ఏవి బట్టీల నిర్వాహలకు ఏమి పట్టవు,ఇటుక బట్టీలు నిర్వహించే యజమానులందరూ, సిండికేట్‌గా మారి అధికారులకు మామూలు ఇస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.



**పట్టించుకోని అధికారులు**


ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల బట్టీలు వెలుస్తున్నా, ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు ఎవరూ కూడా కనీసం కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు ప్రధానంగా వినిపిస్తున్నాయి. నిత్యం అధికారులు ప్రజా ప్రతినిధులు తిరిగే ప్రధాన రోడ్ల వెంట నిబంధనలకు విరుద్ధంగా వెలిసినప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడం పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల నిత్యం కాలుష్యం ఇబ్బంది లు పడుతున్నామని పలు గ్రామాలకు చెందిన ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పలు శాఖలకు సంబంధించిన అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**నిబంధనలు ఇలా ఉండాలి**

ఏదైనా ప్రాంతంలో ఇసుక బట్టీలు ఏర్పాటు చేయాలంటే ముందుగా మట్టి తోలుకునేందుకు మైనింగ్ శాఖ నుంచి అనుమతి తీసుకోవాలి. దీంతోపాటు ఇటుకను కాల్చేందుకు కర్రకు సంబంధించిన అటవీశాఖ అనుమతి, విద్యుత్తును వాడు కునేందుకు విద్యుత్ శాఖ వారి అనుమతి, బట్టి ఏర్పాటు స్థలానికి రెవెన్యూ అధికారుల నుంచి ల్యాండ్ కన్వర్షన్ తప్పనిసరిగా ఉండాలి. వీటి అన్నిటి తో పాటు పర్యావరణ పొల్యూషన్ శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలి. అదేవిధంగా గ్రామ పంచాయితీ అనుమతులు తప్పనిసరిగా పొందాల్సి ఉంటుంది.

## రూ 1 లక్ష 50 వేల నగదు పట్టివేత

### పట్టణ సిఐ జి. సంతోష్ కుమార్



**తాండూరు ఏప్రిల్ 15(జనంసాక్షి) :** నిబంధనలకు వ్యతిరేకంగా అదిక మొత్తంలో డబ్బులు తరలిస్తే చర్యలు తప్పవని పట్టణ సిఐ జి. సంతోష్ కుమార్ పేర్కొన్నారు.తాండూరు పోలీస్ స్టేషన్ ముందు జి. సంతోష్ కుమార్, మరియు సిబ్బందితో కలసి వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ సిఐ జి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ మోటార్ సైకిల్ పైన మద్దూరి అరవింద్ కుమార్ తండ్రి సుధాకర్,వయస్సు 22 సం, నివాసం సిరిగిరిపేట తాండూర్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా రూ 1 లక్ష 50 వేలను గుర్తించామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నగదును తరలిస్తుండడంతో వాటిని సీజ్ చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ట్రెజరీకి పంపించామని తెలిపారు.రూ.50 వేలు నగదు దాటితే ఆధారాలు తప్పనిసరి అని మరియు ముఖ్యమైన వస్తువులు తీసుకెళుతున్నా వాటికి ఆధారాలు ఉండాలన్నారు. ఆధారాలు లేనిచో సీజ్ చేయబడుతుందని తెలిపారు.

## అంగన్వాడీలకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన జీవోను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య
- ఐసిడిఎస్ కార్యలయంలో సిఐటియు ఆధ్వర్యంలో కలిసి మెమోరండం



**కోడంగల్ ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ కు వ్యతిరేకంగా తీసుకువచ్చిన జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య అన్నారు, కోడంగల్ ఐసిడిఎస్ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో మెమొరాండం అందించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారము అంగన్వాడి టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు ఒక్క లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి 60 సంవత్సరాల తర్వాత వి ఆర్ యస్ తీసుకునే సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో ఉత్తర్వులు చారి చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు నష్టం కలిగించే చర్యలను రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సి ఐ టి యు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అంగన్వాడి రంగంలో జరిగిన పరిణామాలను కొంత సమయం కేటాయించి పరిశీలించాలని ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాము ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజులు నిరవధిక సమ్మె చేశారు ఈ సమ్మె సందర్భంగా అక్టోబర్ 4 న గత మంత్రులు హరీష్ రావు సత్యవతి రాజు గార్లా సమక్షంలో చర్చలు జరిగాయి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలు హెల్పర్లకు ఒక లక్ష 60 సంవత్సరాలు దాటిన వారికి వి ఆర్ యస్ సౌకర్యము కల్పిస్తూ కొత్త జీవో ఇస్తామని మంత్రులు హామీ ఇచ్చారు ఈ హామీలను అమలు చేయాలని కొత్తగా ఉత్తర్వులు జారీ చేయాలని ఎన్నికల అనంతరం ఇప్పటికే అనేకసార్లు మంత్రులు ఉన్నతాధికారులకు వినతి పత్రాలు ఇచ్చాము అయినా ప్రభుత్వము నేటికీ కొత్త ఉత్తర్వులు జారీ చెయ్యలేదు పై అంశాలను పరిశీలించి పరిష్కారం కోసం కొత్త జీవో ఉత్తర్వులు ఇవ్వాల్సిన ప్రభుత్వము ఈ పని చేయట్లేదు పైగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి టీచర్లు హెల్పర్స్ వ్యతిరేకించిన పాత జీవో ఉత్తర్వులనే మళ్లీ ముందుకు తెచ్చి అమలు చేయాలని చూస్తున్నది రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ మనోభావాలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా అంగన్వాడి ఉద్యోగులకు ఆర్థికంగా నష్టం కలిగించే చర్యలు చేపడుతూ ఏకపక్షంగా వేగవంతంగా ముందుకు పోతున్నది పక్కనున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు 44 రోజుల సమ్మె వేతనము చెల్లించింది సమస్యలు పరిష్కరిస్తూ కొత్తగా నాలుగు జీవులు తెచ్చింది మిగిలిన సమస్యలు జూలైలో పరిష్కరిస్తా మని రాతపూర్వకంగా మినిట్స్‌లో అంగన్వాడి నాయకత్వానికి అందజేసింది తెలంగాణలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా ఆలోచించడం లేదు ఎన్నికల సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక తాను ఇచ్చిన హామీలను మర్చిపోవడమే కాకుండా గత ప్రభుత్వ హామీలు కూడా అమలు చేయకుండా అంగన్వాడి ఉద్యోగులను మోసం చేయడము సరి అయింది కాదు ఈ విధానాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని పై అంశాలను పరిష్కరించి పరిష్కరించాలని కోరుతున్నామ న్నారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుబు స్స చంద్రయ్య, అంగన్వాడి టీచర్ల సంఘం తాలూకా కార్యదర్శి నవనీత, వెంకటమ్మ, రత్నాబాయి తదితరులు పాల్గొన్నారు.




## ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు అందించిన వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్

**శంషాబాద్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి పాత తండాలో 24-రోజున శ్రీ జగదంబ భవాని మాత, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహొత్సవ ఆహ్వాన పత్రికను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన నివాసంలో వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్, మాజీ సర్పంచ్ వాంక్డవత్ రవీందర్ నాయక్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిరటి రాజు, ఆంజనేయులు గౌడ్, మోహన్ నాయక్ మదనపల్లి పాత తండా గ్రామపంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

## మరమ్మత్తులకు నోచుకోని చెరువు అలుగు కల్వర్టు





**బషీరాబాద్,ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలోని అల్లాపూర్ (బి) గ్రామంలో తెగిపోయిన చెరువు అలుగు ఆయకట్ట మరమ్మత్తులకు నోచుకోలేదు. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువు ఆయకట్ట తెగిపోవటంతో గ్రామా రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.అధిక వర్షాల కారణంగా కల్వర్టు ఓ పక్కన కుంగిపోవడంతో అధికారులు అప్పట్లో మొరం మట్టిని పోసి తాత్కాలిక మరమ్మతులు చెయ్యడం జరిగింది. ఈ సారి మళ్లీ అలాంటి పరిస్థితులు తాలెత్తితే కల్వర్టు కింది భాగంలో ఉన్న పంట పోలాలు కోతకు గురవుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి తెగిపోయిన కల్వర్టుకు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని రైతులకు కోరుతున్నారు.

కల్వర్టుకు గండిపడి నీరు మొత్తం వృధాగా పోవడంతో చెరువులో చేపలు వదిలిన మత్స్యకారులు పెద్ద మొత్తంలో నష్టపోయామని తెలిపారు.ఈ సారి కూడా అలాగే జరిగితే మా పరిస్థితి ఏంటి అని రైతులు,మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా జాతీయఅగ్ని మాపక వారోత్సవాలు-2024



**మేళ్లచెరువు (జనంసాక్షి):** స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేళ్లచెరువు నందు జాతీయ అగ్ని మాపక వారోత్సవాలు–2024 ఘనంగా ప్రారంభంచేశారు. ఈ వారోత్సవాలను సంస్థ ప్రెసిడెంట్ వర్క్స్ మరియు యూనిట్ హెడ్ యన్. శ్రీనివాసరావు జెండా ఆవిష్కరణతో ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జాతీయ అగ్ని మాపక వారోత్సవాల గురించి కార్మికులకు విపులంగా వివరించారు. ముంబై లోని డాక్ యార్డ్ నౌక నందు జరిగిన అగ్ని ప్రమాదం లో మరణి%శీ%చిన అగ్ని మాపక సిబ్బంది గౌరవార్ధం అలాగే అగ్ని ప్రమాదలపై అవగాహనా కోసం 1967 వ సంవత్సరం నుండి భారత కేంద్ర ప్రభుత్వం ఈ జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభించినది అని అయన తెలిపారు. అలాగే 2024 వ సంవత్సరం కోసం భారత ప్రభుత్వం జారీ చేసిన స్లోగన్ "అగ్ని భద్రతను నిర్ధారించండి – దేశ భవిష్యత్తుకు సహకరించండి" అంశంపై కూడా ఆయన కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. రానున్న వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండి పరిశ్రమలో కానీ, ఇంటి వద్ద కానీ ఇటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని కార్మికులకు సూచన చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అగ్నిమాపక సహకారంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని కూడా ఆయన తెలిపారు. 2023 –24 సంవత్సరంలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా పని చేసిన సిబ్బంది మరియు కార్మికులకు ఆయన అభినందనలు తెలిపారు అలాగే సంస్థ నందు వున్న ఫైర్ ఇంజిన్ ద్వారా పరిసర గ్రామాల నందు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని నివారిస్తున్నాం అని అయన అన్నారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలపై అవగాహన పై కరపత్రమును అన్ని విభాగాల ఆధిపతులతో కలసి అయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరావు, సేఫ్టీ హెడ్ సూర్య నారాయణ, ఫైర్ ఆఫీసర్ లక్ష్మయ్య, సెక్యూరిటీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

### సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రాహూల్ హెగ్డే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 12 పిర్యాదు వచ్చినట్లు తెలిపారు. వివిధ సమస్యలపై బాధితుల నుండి వచ్చిన అర్జిలను స్వీకరించారు. ప్రజావాణిలో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్టపరిధిలో పరిష్కరిం చడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలను గౌరవించడం మన సంప్రదాయమని, మహిళల పట్ల వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టాలకు లోబడి ప్రతి పౌరుడు నడుచుకోవాలని, చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడవద్దని అన్నారు.

## లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఎం పార్టీల మధ్య ప్రధాన పోటీ..



**తుంగతుర్తి ఏప్రిల్ 15 (జనంసాక్షి):** లోక్ సభ ఎన్నికల్లో ప్రధానంగా కాంగ్రెస్ సిపిఎం పార్టీల మధ్య ప్రధాన పోటీ ఉంటుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మల్లు లక్ష్మి నాగార్జున రెడ్డి సిపిఎం పార్టీ లోక్సభ అభ్యర్థి ఎండి జహంగీర్ లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ గత పది సంవత్సరాల పాలనలో పూర్తిగా అవినీతి ఊబిలో కూరుకు పోయిందని ఆ పార్టీ అభ్యర్థిని ప్రజలు తిరస్కరిస్తారని అన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న,30 సంవత్సరాలుగా పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే పార్లమెంటులో ప్రజా గొంతుక అవుతారని అన్నారు. ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానా లను అవలంబిస్తున్న బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. కమ్యూనిస్టు భావజాలంతో నీతి నిజాయితీ నిబద్ధతతో పనిచేసే జహంగీర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈనెల 19న జహంగీర్ యొక్క నామినేషన్ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి సిపిఎం పోలీస్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జి.నాగయ్య,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య, జూలకంటి రంగారెడ్డి,టి జ్యోతి, చుక్క రాములు,పోతినేని సుదర్శ న్, డిజి నర్సింగ్ రావు,మల్లు లక్ష్మి,టీ. సాగర్,జాన్ వెస్లీ,పాలడుగు భాస్కర్,ఎండి అబ్బాస్ తోపాటు వివిధ మండలాల కమిటీ సభ్యులు తదితరులు హాజరు కానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు కొలి శెట్టి యాదగిరిరావు కోట గోపి మట్టి పెల్లి సైదులు చేరుకు ఏకలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ కందాల శంకర్ రెడ్డి పులుసు సత్యం అరవపల్లి మండల కార్యదర్శి వజ్జే శ్రీనివాస్ నాయకులు ముత్తయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### నా జీవితం తెరిచిన పుస్తకం

## కష్టపడి పైకి వచ్చా.. మళ్లీ గెలిపించండి..

### మరింత అభివృద్ధి చేస్తా.. నామా నాగేశ్వర రావు



**ఖమ్మం ఆర్సి,ఏప్రిల్15(జనంసాక్షి):** నా జీవితం తెరిచిన పుస్తకం.. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి పైకి వచ్చా..రెండు సార్లు ఆశీర్వదించి , పార్లమెంట్ కు పంపారు.. నన్ను కన్న తల్లిదండ్రుల మాదిరి ఖమ్మం జిల్లా ప్రజలకు ఏ కష్టమొచ్చినా ముందుండి చూసుకుంటున్నాను. జిల్లా అభివృద్ధికి ఎంతో చేశాను .రాజకీయకతీతంగా ప్రజల గొంతుకై పని చేస్తూ, పార్లమెంట్ లో గళం ఎత్తానని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గారు అన్నారు. ఖమ్మం 55వ డివిజన్ బ్యాంక్ కాలనీలోని శ్రీ వెంకట సాయి అపార్ట్మెంట్ లో మోతారపుసుధాకర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో నామ ఎంతో ఆత్మీయంగా మాట్లాడారు. రాజకీయాలకు రాకముందు నుంచే తన తండ్రి నామ ముత్తయ్య పేరుతో ట్రస్ట్ పెట్టి పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తాను సంపాదించిన దానిలో కొంత తన జిల్లా ప్రజలకు పెట్టుకుంటున్నానని, ఇందులో ఎంతో ఆత్మ సంతృప్తిగా ఉందని అన్నారు. పార్టీలకతీతంగా గెలిపించి మళ్లీ పార్లమెంట్ కు పంపిస్తే , మరింత అభివృద్ధి కి శ్రామిస్తానని పేర్కొన్నారు. 1986 –87 లో జిల్లాలో మొట్టమొదటి గ్రానైట్ ఫ్యాక్టరీ పెట్టి,జిల్లా అభివృద్ధికి, యువతకు ఉపాధి కల్పించానని , 1997 నుంచి కేసీఆర్ ప్రభుత్వం వచ్చేంత వరకు జిల్లా ప్రజలకు నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా ట్యా%శీ%కర్ల తో మంచినీటిని సరఫరా చేసి, ప్రజల దాహార్తిని తీర్చానని పేర్కొన్నారు. జిల్లాలో 8వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను తీసుకురావడం జరిగిందని, ఇందుకోసం కేంద్ర మంత్రులకు, ఉన్నతాధికారులకు వేలాది లెటర్లు రాయడంతో పాటు పార్లమెంట్ సాక్షిగా గొంతెత్తి మాట్లాడి, కొట్లాడానని చెప్పారు. ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామ గారు పేదల మనిషి అని, కష్ట పడి పైకి వచ్చి,ఆయనది మచ్చలేని జీవితం అన్నారు. ఎంపీ గా తెలంగాణ ప్రయోజనాల కోసం అలుపురెగని పోరాటం చేశారని అన్నారు. ప్రజల అవసరాలు తెలిసిన వ్యక్తిని మళ్లీ గెలిపించుకుంటే జిల్లా ప్రజల ప్రయోజనాలు నెరవేరుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నామ ను అపార్ట్మెంట్ వసూలు శాలువా తో ఘనంగా సన్మానించారు. మోతారపు సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ ఆత్మీయ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు తాళ్ళూరి జీవన్, పార్టీ రఘునాధపాలెం మండలం అధ్యక్షులు వీరూ నాయక్, కార్పొరేటర్ మోతారపు శ్రావణి, మోరరంపూడి ప్రసాద్, వెంకటాచారి, చిత్తారు సింహాద్రి యాదవ్, నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, సరిపూడి గోపి, కృష్ణ ప్రసాద్ ,అపార్ట్మెంట్ వాసులు,స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్టుగా లింగమ్మ సేవలు చిరస్మరణీయం

### - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఆదర్శ కమ్యూనిస్టుగా కప్పల లింగమ్మ సేవలు చిరస్మరణీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన కప్పల లింగమ్మ సంతాపసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల మహిళా ఉద్యమ నాయకురాలిగా లింగమ్మ నాడు సత్వరమే స్పందించి పోరాటాలు చేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. పార్టీ తరపున నాడు జరిగిన అనేక ప్రజా ఉద్యమాలకు లింగమ్మ పునాది లాంటి వారిని వివరించారు. సమస్య ఎక్కడ ఉంటే అక్కడ ప్రత్యక్షమై సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన లింగమ్మ నాటి నేటి తరానికి ఆదర్శవంతురాలని, తన జీవితమంతా నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితమైన లింగమ్మ ఆశయ సాధన కోసం ప్రతి కమ్యూనిస్టు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన లింగమ్మ చేసిన సమరశీల పోరాటాలను గుర్తు చేశారు. ఈ సమావేశంలో పార్టీ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్, పల్లె నరసింహ,ఉస్తేల సృజన, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, నెలికంటి సత్యం,అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్, బిజెపి నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ, బండారు ధనుంజయ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, శాంతి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి.రఘుపాల్ రెడ్డి, నాగేశ్వరరావు, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లేరు వీరస్వామి, ప్రముఖ పాతికేయులు దేగల జనార్ధన్ , నిమ్మల ప్రభాకర్, బానోత్ అమృనాయక్, రాజారాం, లింగమ్మ కుమారులు ప్రముఖ న్యాయవాది కేవీయల్ , ప్రముఖ జర్నలిస్ట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు జూన్ 5 నాటికి పూర్తి చేయాలి

### 576 పాఠశాలల్లో కమిటీల ఏర్పాటు

### ధాన్యం కొనుగోళ్ల వేగం పెంచాలి

### - జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలోని 584 అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను జూన్ 5 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. సోమవారం సూర్యాపేట మండలంలోని భాషా నాయక్ తండ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. జిల్లాలో గుర్తించబడిన 584 ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవాలని ఉద్దేశంతో వసతుల కల్పన కోసం త్రాగునీరు, విద్యుత్, మైనర్ బాలికల టాయిలెట్స్ , సుందరీకరణ పనులు నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేసిన పాఠశాలలో సంబంధిత కమిటీ సభ్యులతో కలిసి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో 576 పాఠశాలల్లో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే 555 పాఠశాలల కమిటీలు బ్యాంకు ఖాతాలను ప్రారంభించారని, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

ప్రైమరీ అగ్రికల్చరల్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ వారు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు .రైతుల కొరకు వేసిన చలువ పందిళ్ళను పరిశీలించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. తేమ శాతం యంత్రం ద్వారా రైతులకు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పుడు ధాన్యాన్ని మంచిగా ఆరబెట్టుకుని రావాలని సూచించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులు ఐరిష్ వల్ల చాలా ఇబ్బందులు గురవుతున్నామని దృష్టికి తీసుకొని వచ్చారు. దీని నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వానికి తెలుపాలని వారు కోరారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే వారికి కేటాయించడం మిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ ప్రసాద్,పిఎసిఎస్ వెం రెడ్డి, వెంకటేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

### మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులైతే తల్లితండ్రులుపై చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పి చందనా దీప్తి

**నల్గొండటౌన్, ఏప్రిల్ 15 (జనంసాక్షి):** మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులైతే తల్లితండ్రులుపై చర్యలు తప్పవని, మైనర్లు వాహనాలు ఇవ్వకుడదని జిల్లా ఎస్పి ఒక సోమవారం ప్రకటనలో హెచ్చరించారు. జిల్లా లో ప్రతి రోజూ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ లైసెన్స్ లేకుండా నడుపుట, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, హెల్మెట్లేకుండా నడుపుట,సెల్ పోన్ డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటి వాటిపై ప్రతి రోజూ తనిఖీలు నిర్వహిస్తూ జరిమానాలు విధిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పైన అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అతివేగంతో అజాగ్రత్తగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురి కాకూదని పేర్కొన్నారు. ఎవరైన పిల్లలు నిబంధనలు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ పట్టుబడితే చర్యలు తప్పవని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులైతే మోటర్ ఆక్ట్ ప్రకారం పిల్లల పైన Sec 181 మరియు తల్లితండ్రుల పైన Sec 180/177 ప్రకారం చర్యలు తీసుకోబడునని అన్నారు.



## 400 సీట్లతో కేంద్రంలో బిజెపి సర్కార్

### భువనగిరి పార్లమెంట్ స్థానం లో భారీ మెజార్టీతో బూర నర్సయ్య న గెలుపు ఖాయం

### తెలంగాణలో 15 ఎంపీ స్థానాలు గెలుస్తాం - రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ధీమా



**మర్రిగూడ, ఏప్రిల్ 15, జనం సాక్షి:** కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టి తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ప్రధాని మోడీ విజయాలను ప్రజలకు వివరించేందుకుభారతీయ జనతా పార్టీ మహాజన సంపర్క్ అభియాన్ మర్రిగూడ మండల కేంద్రంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు, నరేంద్ర మోడీ గారి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ నరేంద్ర మోడీ చేస్తున్న బడుగు బలహీన వర్గాలకు నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారు, ప్రతి ఒక్కరూ నరేంద్ర మోడీ గారి ఆశీర్వదించండి రాబోయే రోజులలో తెలంగాణ గడ్డ మీద బిజెపి జెండా ఎగరేయాలని ప్రజలను నుండి స్పందన ఇస్తున్నారు, వృద్ధులకు చాలామంది సమస్యలు అడుగుతూ ప్రధానమంత్రి ముద్ర లోన్ పీఎం కిసాన్ యోజన ఎంతోమంది లబ్ధి చెందారు, ఆ విషయం ప్రజలకు వివరిస్తూ రాబోయే రోజుల్లో బోనగిరి గడ్డమీద డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గెలిపియాలని ప్రజలను సూచించారు, కేంద్రంలో మళ్లీ నరేంద్ర మోడీ ప్రభుత్వము ఏర్పడుతుంది మన భువనగిరి నుండి బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ భారీ మెజార్టీ గెలుపు పొందాలని ప్రజలకు సూచించారు, కేంద్ర ప్రభుత్వం లో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క లబ్ధి పొందారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నరేంద్ర మోడీ గారి గెలుపు కోసం మరొక్కసారి మోడీ సర్కార్ ఆప్ కి బార్ 400 పార్ అనే వినాదంతో కార్యకర్తలకు నాయకులకు సూచించారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాత్లావత్ రాజేందర్ నాయక్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్. యాస అశోక్ రెడ్డి. బోయపల్లి రాజు గౌడ్. పందులు రాములు గౌడ్. వేనేపల్లి శ్రీనివాసరావు. బండి కిషోర్. చాపల వెంకటేష్ .వెంకట పేట శేఖర్ .ఆంగోత్ భాస్కర్ నాయక్. లింగస్వామి సైదులు ప్రదీప్ రెడ్డి .మామిడి పరుశురాం. కొంపెల్లి నాగరాజు వెంకటేష్ నరసింహ చారి. జిల్లా కిషోర్ దేవేందర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణంలో అన్ని వార్డుల అభివృద్ధికి కృషి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండటౌన్, ఏప్రిల్ 15 (జనంసాక్షి):** నల్లగొండ పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ పట్టణంలోని 25వ వార్డు అసత్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నివాసంలో జరిగిన ఫంక్షన్ కు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ కాలనీకి చెందిన ప్రజలు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు పూర్తయిన వెంటనే నల్గొండ పట్టణంలో మిగిలిపోయిన కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేసి అన్ని కాలనీలకు సిసి రోడ్లు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా స్థలం ఉండి ఇల్లు లేని వారందరికీ రూ 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. నల్గొండ పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఏ సమస్యలు ఉన్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మంత్రి వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పి చందనా దీప్తి

నల్గొండటౌన్, ఏప్రిల్ 15(జనంసాక్షి) పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల దాఖల ప్రక్రియ ఈ నెల 18 నుంచి ప్రారభంకానున్నాయని, రాజకీయ పార్టీ నాయకులు నామినేషన్ దాఖల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నడుచుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థి ఊరేగింపుతో నామినేషన్ దాఖల సమయంలో ట్రాఫిక్ను నియంత్రించడానికి మరియు శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన ఏర్పాట్లను చేయడానికి పోలీసు అధికారులకు ముందుగా తెలియజేయాలి. అభ్యర్థి ఊరేగింపు ర్యాలీ నామినేషన్ దాఖలు చేయడానికి రిటర్నింగ్ కార్యాలయం నుండి 100 మీటర్ల దూరం వరకు మాత్రమే అనుమతి ఉంటుంది. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి రావడానికి వాహనాల గరిష్ట సంఖ్య 3 కి మాత్రమే పరిమితం చేయబడింది మరియు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి ప్రవేశించడానికి ముందుగానే నామినేషన్ పత్రాలు నింపుకొని అభ్యర్థి తో సహా 5 గురికీ మాత్రమే ప్రవేశం ఉంటుంది. అభ్యర్థి వాహనాలకి రిటర్నింగ్ అధికారి నుండి ముందస్తు అనుమతి పొందవలసి ఉంటుంది మరియు రిటర్నింగ్ అధికారి జారీ చేసిన పర్మిట్ను ఒరిజినల్ కాఫీ ప్రదర్శించాలి. వాహనం యొక్క విండ్స్క్రీన్పై పర్మిట్ వాహనం నంబర్ మరియు అభ్యర్థి పేరు ఎవరికి అనుకూలంగా జారీ చేయబడిందో తప్పనిసరిగా కలిగి ఉండాలి. ఒక అభ్యర్థి పర్మిట్ తీసుకున్న వాహనం మరొక అభ్యర్థి ఉపయోగించరాదు. పై నిబంధనలను ఉల్లంఘిస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం సెక్షన్ 188 ఐపీసీ, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 129 ప్రకారం కేసులు నమోదు చేయబడతాయి.

# విపణి


## మిడిల్‌రేంజ్ సెగ్మెంట్‌లో రియల్‌మీ సిరీస్ ఫోన్లు..

**ముంబయి:**చైనాకు చెందిన మొబైల్ తయారీ కంపెనీ రియల్‌మీ 'పి' సిరీస్‌లో రెండు కొత్త ఫోన్లను లాంచ్ చేసింది. పి1 5జీ, పి1 ప్రో 5జీ పేరిట వీటిని తీసుకొచ్చింది. మిడ్ రేంజ్ సెగ్మెంట్‌లో తీసుకొచ్చిన ఈ 5జీ ఫోన్ల ఫీచర్లేంటి? ధరెంత? విక్రయాలు ఎప్పటినుంచి? రియల్‌మీ పీ1 5జీ రెండు వేరియంట్లలో వస్తుంది. 6జీబీ+ 128 జీబీ వేరియంట్ ధర రూ.15,999గా కంపెనీ నిర్ణయించింది. 8జీబీ+ 256జీబీ వేరియంట్ రూ.18,999గా పేర్కొంది. ఇక రియల్‌మీ పీ1 ప్రో సైతం రెండు వేరియంట్లలో వస్తుంది. 8జీబీ+128జీబీ వేరియంట్ రూ.21,999, 8జీబీ+256జీబీ వేరియంట్ ధర రూ.22,999గా కంపెనీ పేర్కొంది. ఎంపిక చేసిన బ్యాంకు కార్డులపై రూ.2000 డిస్కౌంట్ లభిస్తుంది. ఏప్రిల్ 30 నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో అమ్మకాలు ప్రారంభం కానున్నాయి.ఇక స్పెసిఫికేషన్ల విషయానికొస్తే ఇంచుమించు రెండింట్లోనూ ఒకేతరహా ఫీచర్లు ఉన్నాయి. 6.67 అంగుళాల ఫుల్ హెచ్‌డీ+ అమోలెడ్ డిస్‌ప్లే, 120హెర్ట్జ్ రిఫ్రెష్ రేటు, 2000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఈ ఫోన్లలో ఉంటుంది. పీ1లో డైమెన్‌సిటీ 7050 ప్రాసెసర్ ఇచ్చారు. ప్రో మోడల్.. స్నాప్‌డ్రాగన్ 6 జనరేషన్ 1 ప్రాసెసర్‌తో వస్తోంది. వెనకవైపు 50 ఎంపీ సోనీ ఎల్‌వైటీ 600 కెమెరా, 2 ఎంపీ సెకండరీ కెమెరా ఉంది. ప్రో వెర్షన్‌లో 8 ఎంపీ పోర్ట్రెయిట్ కెమెరా అదనంగా ఉంటుంది. ముందువైపు 16 ఎంపీ కెమెరా ఇస్తున్నారు. 5000 ఎంఏహెచ్ బ్యాటరీ, 45వా ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో వస్తోంది. రెండేళ్లపాటు ఓఎస్ అప్‌డేట్స్, మూడేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని కంపెనీ చెబుతోంది.పి సిరీస్ ఫోన్లతోపాటే రియల్‌మీ ప్యాడ్ 2ను కూడా లాంచ్ చేశారు. ఇది 6జీబీ+128 జీబీ వేరియంట్‌లో లభిస్తుంది. 11.5 అంగుళాల 2కె ఐపీఎస్ స్క్రీన్, మీడియా టెక్ హీలియో జీ99 ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 13తో ఈ ట్యాబ్ పని చేస్తుంది. ఇది వైఫై మోడల్. దీని ధరను రూ.17,999గా కంపెనీ నిర్ణయించింది. ఆఫర్ అనంతరం రూ.15,999కే వస్తుంది. రియల్‌మీ బడ్స్ టీ110 కూడా లాంచ్ చేశారు. దీని ధర రూ.1,499గా నిర్ణయించారు. ఆఫర్ కింద రూ.1,299కే లభిస్తుంది.



## మళ్లీ 'బేర్' మంటున్నాయి


### భారీ నష్టాల్లో సూచీలు.. రూ.5 లక్షల కోట్లు ఆవిరి!



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణ పరిస్థితులు సూచీలను పడేశాయి.ఇరాన్ జరిపిన దాడులకు ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు తెగబడొచ్చన్న అంచనాలు మదుపరులను కలవరపెట్టాయి. దీంతో మన సూచీలు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. సెన్సెక్స్ 800కు పైగా పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 22,300 దిగువకు చేరింది. మదుపరుల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.5 లక్షల కోట్లు క్షీణించి రూ.394 లక్షల కోట్లకు చేరింది.సెన్సెక్స్ ఉదయం 73,315.16 పాయింట్ల వద్ద దాదాపు 900 పాయింట్ల భారీ నష్టంతో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 73,905 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకినప్పటికీ.. దాన్ని నిలబెట్టుకోలేకపోయింది. చివరికి 845.12 పాయింట్ల నష్టంతో 73,399.78 వద్ద ముగిసింది. నిఫ్టీ 246.90 పాయింట్ల నష్టంతో 22,272 .50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.45గా ఉంది. సెన్సెక్స్‌లో మారుతీ సుజుకీ, నెస్లే ఇండియా, భారతీ ఎయిర్‌టెల్ మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. విప్రో, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎల్‌అండ్‌టీ, బజాజ్ ఫైనాన్స్ ప్రధానంగా నష్టపోయాయి. సెన్సెక్స్ 30 సూచీలో 27, నిఫ్టీ-50లో 44 స్టాక్స్ నష్టపోవడం గమనార్హం.

## డ్రై ప్రమోషన్..

### జాబ్ మార్కెట్‌లో ఇదో కొత్త ట్రెండ్



**ముంబయి:**ప్రపంచ జాబ్ మార్కెట్ ఎప్పటికప్పుడు కొత్త రూపును సంతరించుకుంటోంది. మారుతున్న టెక్నాలజీ, ఉద్యోగుల అవసరాలకు అనుగుణంగా కొత్త ధోరణులు పుట్టుకొస్తున్నాయి.వర్క్ ఫ్రమ్ హోమ్, మూన్‌లైటింగ్, కాఫీ బ్యాడ్జింగ్, క్వైట్ క్విటింగ్ .. వంటివన్నీ అందులో భాగమే. తాజాగా 'డ్రై ప్రమోషన్' అనే కొత్త పదం ట్రెండింగ్‌లోకి వస్తోంది.సాధారణంగా ఉద్యోగంలో ప్రమోషన్ అంటే బాధ్యతలతో పాటు వేతనాలు, ఇతరత్రా ప్రోత్సాహకాలూ పెరుగుతాయి. కానీ, అవేవీ లేకుండా కేవలం బాధ్యతలను మాత్రమే పెంచితే దాన్ని డ్రై ప్రమోషన్ అంటున్నారు. కంపెనీలో డెసిగ్నేషన్ కూడా మారుతుంది. పనిభారం పెరుగుతుంది. బాధ్యతలు విస్తరిస్తాయి. కానీ, వేతనం, ప్రోత్సాహకాలు మాత్రం మారవు.ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ పర్ల్ మేయర్ నివేదిక ప్రకారం.. దాదాపు 13 శాతం కంపెనీలు తమ ఉద్యోగులకు వేతన పెంపులేని ప్రమోషన్లు ఇవ్వడానికి సిద్ధమయ్యాయి. 2018లో ఇది 8 శాతంగా ఉన్నట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. అలాగే మెర్సర్ అనే సంస్థ 900 కంపెనీలను సర్వే చేసింది. వీటిలో చాలా వరకు వేతన పెంపుతో కూడిన ప్రమోషన్లకు తక్కువ బడ్జెట్ కేటాయించినట్లు తేలింది. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న కంపెనీలు ఇలాంటి డ్రై ప్రమోషన్ విధానాన్ని అనుసరిస్తుంటాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే పెద్ద ఎత్తున ఉద్యోగ కోతల నేపథ్యంలో చాలా సంస్థల్లో సిబ్బంది తగ్గిన విషయం తెలిసిందే. దీంతో కీలక బాధ్యతలను అప్పగించడం కోసం కొందరిని ఇలా ప్రమోట్ చేస్తుంటారని వివరించారు.ఈ ట్రెండ్ నిజంగానే కొనసాగుతున్నట్లు ఇటీవల పలువురు ఉద్యోగులు సోషల్ మీడియాలో పంచుకున్నారు. కంపెనీలో తన హోదాకు మించి పనిచేస్తున్న నేపథ్యంలో తన జాబ్ టైటిల్ నుంచి 'జూనియర్' అనే పదాన్ని తొలగించారని ఓ ఉద్యోగి ఇటీవల రెడిట్ థ్రెడ్‌లో పేర్కొన్నారు. వేతనంలో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదని వెల్లడించారు. టైటిల్ మాత్రమే పెరగడం వల్ల ప్రయోజనమూ ఉందం టున్నారు మరికొందరు. జాబ్ మారాలనుకునేవారు కొత్త కంపెనీలో ఉన్నత హోదాలో బాధ్యతలు స్వీకరించే అవకాశం లభిస్తుందని అభిప్రాయపడ్డారు.ఆఫీసుకు కచ్చితంగా రావాలని కంపెనీలు ఆదేశించడాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగులు కాఫీ బ్యాడ్జింగ్ విధానాన్ని అవలంబించిన విషయం తెలిసిందే. రమ్మన్నారు కదా అని అలా వచ్చి కాసేపు కాఫీ తాగి మేనేజర్లు, హెచ్‌ఆర్‌ల దృష్టిలో పడి ఇంటికి వెళ్లడాన్నే కాఫీ బ్యాడ్జింగ్‌గా వ్యవహరించారు. యాజమాన్యానికి తెలియకుండా రెండో ఉద్యోగం చేయడాన్ని మూన్‌లైటింగ్ అన్నారు. కేవలం అప్పగించిన బాధ్యతలకు మాత్రమే పరిమితమై ఇతర పనుల నుంచి తప్పించుకోవడాన్ని క్వైట్ క్విటింగ్‌గా పేర్కొన్నారు.

## అంబుజా చేతికి 'మై హోమ్' గ్రైండింగ్ యూనిట్

**దిల్లీ:** అదానీ గ్రూప్‌నకు చెందిన అంబుజా సిమెంట్స్ తమిళనాడులోని తూత్తుకుడిలో మై హోం గ్రూప్‌కు చెందిన 1.50 ఓఖం సిమెంట్ గ్రైండింగ్ యూనిట్‌ను రూ.413.75 కోట్లకు కొనుగోలు చేస్తున్నట్లు అంబుజా సిమెంట్స్ ఒక ప్రకటనలో తెలిపింది.ఈ ప్లాంట్ పోర్ట్ సమీపంలో 61 ఎకరాలలో విస్తరించి ఉంది. ఈ ఒప్పందంతో దక్షిణాది మార్కెట్లలో అంబుజా సిమెంట్స్ తన ఉనికిని మరింత మెరుగుపర్చుకోనుంది. భారతదేశంలోని ప్రముఖ సిమెంట్ కంపెనీల్లో ఒకటైన అంబుజా..దాని అనుబంధ సంస్థలైన ఏసీసీ లిమిటెడ్, సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌తో కలిపి దేశవ్యాప్తంగా 18 ఇంటిగ్రేటెడ్ సిమెంట్ ఉత్పత్తి ప్లాంట్లు, 19 సిమెంట్ గ్రైండింగ్ యూనిట్లు కలిగి ఉంది. దీంతో అదానీ గ్రూప్ సిమెంట్ సామర్థ్యం 78.90 చేరింది.




## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 3.75 | ₹ 3.77 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

| | 22 క్యారెట్లు | 24 క్యారెట్లు |
|---|---|---|
| హైదరాబాద్ | ₹67,050 | ₹73,150 |
| చెన్నై | ₹67,900 | ₹74,070 |

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్ ₹89,500

## ధరలు తగ్గింపు బాటలో ఓలా..

### ఇక రూ.69,999 నుంచే మొదలు

**జనంసాక్షి:**విద్యుత్ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ ఓలా తన ఎంట్రీ లెవెల్ స్కూటర్లయిన ఎస్1 ఎక్స్ సిరీస్ ధరలను తగ్గించింది. వీటి ధరలు ఇకపై రూ.69,999 (ఎక్స్ షోరూమ్) నుంచే ప్రారంభమవుతాయని కంపెనీ తెలిపింది. కొత్త ధరలను కంపెనీ తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. తొలిసారి విద్యుత్ స్కూటర్లు కొనుగోలు చేయాలనుకునే వారి కోసం తక్కువ ధరలకే స్కూటర్లను అందుబాటులో ఉంచినట్లు ఓలా తెలిపింది. వచ్చే వారం నుంచి డెలివరీలు ప్రారంభిస్తామని పేర్కొంది.కొత్త ఎస్1 ఎక్స్ మూడు బ్యాటరీ వేరియంట్లలో లభిస్తుంది. 2 ఎచిష్త్ర వేరియంట్ ధర రూ.69,999 (ప్రారంభ ఆఫర్), 3 ఎచిష్త్ర బ్యాటరీ వేరియంట్ ధర రూ.84,999, 4 ఎచిష్త్ర బ్యాటరీ వేరియంట్ ధర రూ.99,999గా కంపెనీ నిర్ణయించింది. ఈ స్కూటర్లు 8 ఏళ్లు/80వేల కిలోమీటర్ల బ్యాటరీ వారెంటీతో వస్తున్నాయని కంపెనీ తెలిపింది. ఇక ఫీచర్ల విషయానికొస్తే.. ఎస్1 ఎక్స్ స్కూటర్లు ఫిజికల్ కీ ఇస్తున్నారు. ఇందులో 2 ఎచిష్త్ర స్కూటర్ ఐడీసీ రేంజ్ 95 కిలోమీటర్లుగా కంపెనీ పేర్కొంది. 3 ఎచిష్త్ర స్కూటర్ 143 కిలోమీటర్లు, 190 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందని కంపెనీ తెలిపింది. ఎస్1ఎక్స్ స్కూటర్లలో 6 మోటార్ ఉంటుంది. 0-40 కిలోమీటర్ల వేగాన్ని కేవలం 3.3 సెకన్లలో అందుకుంటుంది

# పదవి వీడనున్న సింగపూర్ ప్రధాని

### రెండు దశాబ్దాల పాలనకు తెర



**సింగపూర్(జనంసాక్షి):** ఆర్థిక సుసంపన్న దేశమైన సిం గపూర్ ప్రధానమంత్రి లీ సీన్ లూంగ్ ఆ బాధ్యతల నుంచి వైదొలగనున్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా అధికారంలో ఉన్న ఆయన.. మే 15న పదవి నుంచి దిగిపోనున్నట్లు ప్రకటించారు. నాయకత్వ మార్పు అనేది ఏ దేశానికైనా అత్యంత ముఖ్యమైన క్షణమని పేర్కొన్నారు. ఉప ప్రధాని లారెన్స్ వాంగ్ ఆయన స్థానాన్ని భర్తీ చేయనున్నారు. వాస్తవానికి ఆయన గతంలోనే పదవిని వీడాల్సింది. అయితే కరోనా పరిస్థి తులు, తదుపరి పీఎం ఎంపికలో జాప్యం కారణంగా ఆలస్యమైంది. "2024లో ప్రధాని పదవి నుంచి వైదొలగాలన్న ఉద్దేశాన్ని గతేడాది నవంబరులోనే ప్రకటించాను. ఈమేరకు మే 15న బాధ్యతల నుంచి నిష్క్రమిస్తాను. ఉప ప్రధాని లారెన్స్ వాంగ్ తదుపరి ప్రధానిగా అదేరోజు ప్రమాణ స్వీకారం చేస్తారు. వాంగ్ ఇప్పటికే ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారు. ముఖ్యంగా మహమ్మారి సమయంలో చాలా కష్టపడ్డారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పాలకవర్గం కట్టుబడి ఉంది. సింగపూర్‌కు ఉజ్వల భవిష్యత్తు ఇచ్చేం దుకు కొత్త ప్రభుత్వాధినేతతో కలిసి పనిచేయాలి" అని దేశ ప్రజలను ఉద్దేశించి లీ తెలిపారు. సింగపూర్ మొదటి ప్రధాని లీ కువాన్ యూ పెద్ద కుమారుడే లీ సీన్ లూంగ్ (72). గణితంలో దిట్ట. దేశ మూడో ప్రధానిగా 2004 ఆగస్టులో ప్రమాణస్వీకారం చేశారు. 70 ఏళ్లు దాటిన తర్వాత పదవి నుంచి దిగిపోతానని 2012లోనే ప్రకటించారు. పాలకపక్షమైన 'పీపుల్స్ యాక్షన్ పార్టీ' రాజకీయ వారసత్వంలో భాగంగా ఇదివరకటి ఉప ప్రధాని హెంగ్ స్వీ కీట్.. తదుపరి పీఎం కావాల్సింది. తన వయసు (60)ను కారణంగా చూపుతూ 2021లో ఆయన వైదొలిగారు. ఏడాదిపా టు సుదీర్ఘ చర్చల అనంతరం ఆర్థిక మంత్రి లారెన్స్ వాంగ్ (51)ను డిప్యూటీ పీఎం చేశారు.

### సల్మాన్‌ఖాన్ ఇంటి వద్ద కాల్పుల ఘటన

## కీలక విషయం వెలుగులోకి

### నటుడి ఇంటి వద్ద పోలీసు వాహనం మిస్సింగ్



**ముంబయి(జనంసాక్షి):**ప్రముఖ బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ ఇంటి వద్ద కాల్పులు తీవ్ర కలకలం సృష్టించాయి. ఆయన నివాసం ఉంటున్న ముంబయి లోని బాంద్రా ప్రాంతంలో గల గెలాక్సీ అపార్ట్‌మెంట్స్ వద్దకు బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు నాలుగు రౌండ్ల కాల్పులు జరిపారు.ఈ ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. కాగా.. కాల్పులకు సంబంధించి కీలక విషయాలు తాజాగా బయటికొస్తున్నాయి. ఇది గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా పనేనని తెలుస్తోంది. సాధారణంగా సల్మాన్ ఇంటి ముందు ఎప్పుడూ ఓ పోలీసు వాహనం నిలిపి ఉంటుంది. ఆదివారం ఉదయం కాల్పులు జరిగిన వేళ ఆ వాహనం అక్కడ లేదని దర్యాప్తులో తేలింది. దీనిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం ఈ కేసును క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు చేస్తుండగా.. మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్), జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు కూడా ఘటనపై వివరాలు సేకరిస్తున్నారు. కాల్పుల అనంతరం గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ పేరుతో ఓ సోషల్ మీడియా పోస్ట్ వైరల్ అవుతోంది. "సల్మాన్ ఖాన్.. నీకు ట్రైలర్ మాత్రమే చూపించాం. మా సామర్థ్యం ఏంటో నీకు అర్థమయ్యే ఉంటుంది. ఇదే నీకు చివరి వార్నింగ్" అని ఆ పోస్ట్‌లో హెచ్చరించినట్లుగా ఉంది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అన్మోల్‌పై 18 క్రిమినల్ కేసులున్నాయి. 2021 అక్టోబరులో జోధ్‌పుర్ జైలు నుంచి విడుదలైన అతడు విదేశాలకు పారిపో యాడు. ప్రస్తుతం కెనడాలో ఉన్నట్లు సమాచారం. పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్య కేసులోనూ వాంటెడ్ నిందితుడిగా ఉన్నాడు. కాల్పుల తర్వాత ఘటనాస్థలంలో ఐదు ఖాళీ షెల్స్, ఒక లైవ్ బులెట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో ఓ ఖాళీ షెల్‌ను సల్మాన్ ఇంటి బాల్కనీలో గుర్తించారు. ఘటన సమయంలో నటుడు ఇంట్లోనే ఉన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. మరోవైపు కాల్పుల తర్వాత నిందితులు బాంద్రా వదిలి పారిపోయినట్లు సమాచారం. నిందితులు ఉపయోగించిన బైక్‌ను సల్మాన్ ఇంటికి కిలోమీటరు దూరంలో స్వాధీనం చేసుకున్నారు. అక్కడి నుంచి వారు ఆటో రిక్షాలో పరారైనట్లు గుర్తించారు. దుండగులను గాలించేందుకు 15 బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు నిందితులు ఉపయోగించిన బైక్‌ను దొంగలించడం లేదా సెకండ్ హ్యాండ్‌లో కొనుగోలు చేసి ఉంటారని అనుమానిస్తు న్నారు. ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు.సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితుల వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. వీరిలో ఒక అనుమానితుడిని గురుగ్రామ్‌కు చెందిన విశాల్ రాహుల్‌గా గుర్తించారు.

## టెస్లాలో ఉద్యోగాల్లో భారీగా కోతలు

### 14వేల మందికి ఉద్వాసన

**జనంసాక్షి:**ఎలాన్ మస్క్‌కు చెందిన విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లా ఉద్యోగ కోతలు ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఆ కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగుల్లో 10 శాతం మందిని తొలగించాలని నిర్ణయించింది.దీనివల్ల సుమారు 14వేల మందిపై ఈ ప్రభావం పడనుంది. ఈమేరకు ఉద్యోగులకు ఎలాన్ మస్క్ లేఖ రాసినట్లు ఎలక్ట్రెక్ అనే వెబ్‌సైట్ తన కథనంలో పేర్కొంది .ప్రపంచవ్యాప్తంగా గతేడాది డిసెంబర్ నాటికి టెస్లాలో 1.40 లక్షల మంది పని చేస్తున్నారు. ఇందులో పది శాతం శాతం అంటే దాదాపు 14వేల మందిని టెస్లా తొలగించనుంది. కొన్ని రోల్స్‌లో డూప్లికేషన్ కారణంగా ఈ తొలగింపులు చేపడుతున్నట్లు మస్క్ తన లేఖలో పేర్కొన్నారు. ఇంతకాలం కంపెనీకి సేవలందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్త అవకాశాలు అందు కోవాలని ఆకాంక్షించారు. ఉద్యోగంలో కొనసాగుతున్న వారు సవాళ్లకు సిద్ధమవ్వాలని సూచించారు. ఏయే విభాగాల వారిని తొలగిస్తున్నదీ ఇంకా తెలియరాలేదు. ఇప్పటికే తొలగించిన ఉద్యోగులకు సిస్టమ్ యాక్సెస్ నిలిపివేసినట్లు సమాచారం.






# జనంసాక్షి జాతీయం అంతర్జాతీయం

## ఇండిగోలో భద్రతా వైఫల్యం

- కేవలం 2 నిమిషాల ఇంధనం ఉండగా ల్యాండైన విమానం
- భయబ్రాంతులకు గురైన ప్రయాణికులు
- సోషల్ మీడియా వేదికగా విమర్శలు

**జనంసాక్షి:**అయోధ్య నుంచి దిల్లీ బయల్దేరిన ఇండిగో విమానానికి ప్రమాదకర పరిస్థితి ఎదురైంది. వాతావరణం సహకరించకపోవడంతో దానిని చండీగఢ్‌కు మళ్లించారు.అయితే, అక్కడ ల్యాండింగ్ జరిగేటప్పుడు విమానంలో కేవలం రెండు నిమిషాలకు సరిపడా ఇంధనమే మిగిలి ఉంది. రెండు రోజుల క్రితం జరిగిన ఈ ఘటనపై ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వారు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది."సాయంత్రం 3.25కు అయోధ్య నుంచి విమానం బయల్దేరింది. అదేరోజు 4.30 గంటలకు దిల్లీకి చేరుకోవాలి. అయితే, గమ్యస్థానానికి 15 నిమిషాల ముందు పైలట్ నుంచి ఓ ప్రకటన వచ్చింది. వాతావరణం సహకరించకపోవడంతో విమానం ల్యాండింగ్ క్లిష్టంగా మారిందని, ఇంధనం అయిపోతోందని తెలిపారు. ఇది ప్రయాణికుల్లో తీవ్ర గందరగోళానికి దారితీసింది. అయితే విమానం అక్కడక్కడే గాల్లో తిరుగుతూ రెండుసార్లు ల్యాండింగ్‌కు యత్నించినా ఫలితం లేదు. చివరకు చండీగఢ్‌కు మళ్లించారు. అక్కడ సురక్షితంగా దింపారు. అయితే ఆ సమయానికి విమానంలో కేవలం 1-2 నిమిషాలకు సరిపడా ఇంధనం మాత్రమే మిగిలి ఉండగా.. మేం ల్యాండ్ అయ్యామని తెలిసింది" అని ఒక ప్రయాణికుడు ఘటన మొత్తాన్ని ఓ పోస్టులో వివరించారు.అలాగే దీనిని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ పౌర విమానయాన శాఖకు ట్యాగ్ చేశారు. మీరు అసలు నియమావళిని పాటించారా..? అని ఇండిగో సంస్థను ప్రశ్నించారు. ఇది పూర్తి భద్రతా వైఫల్యం.. దీనిపై డీజీసీఏ దర్యాప్తు చేయాలని మరో ప్రయాణికుడు డిమాండ్ చేశారు. అయితే ఫ్లైట్ రాడార్ డేటా ప్రకారం.. ఒకసారి మాత్రమే దిల్లీలో దింపేందుకు పైలట్ ప్రయత్నించారని, రెండోయత్నానికి అనుమతి లభించక పోవడంతో చండీగఢ్‌కు మళ్లించినట్లు ఉంది. దీనిపై విమానయాన సంస్థ నుంచి ప్రస్తుతానికి ఎలాంటి స్పందనా రాలేదు.

## అవినీతి శక్తులకు అడ్డుకట్ట పడుతోంది

**నాగ్‌పూర్(జనంసాక్షి):**అధికారగణంలో అవినీతి శక్తులకు అడ్డుకట్ట పడుతోందని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అన్నారు. అవకాశాలు, ఉద్యోగాలకు ఇక అవినీతి అనేది ఓ పాస్‌వర్డ్‌లా ఉండదన్నారు. నాగ్‌పూర్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్‌లో ఐఆర్‌ఎస్ 76వ బ్యాచ్ వీడ్కోలు సభలో ధన్‌ఖడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ప్రసంగించారు. "నేడు మీ అందరికీ ఒకటి చెప్పాలనుకుంటున్నా. పరిపాలనను అవినీతి ఎప్పటికీ శాసించలేదు. ఇకపై అవినీతి అనేది అవకాశం, ఉద్యోగం లేదా కాంట్రాక్టుకు 'పాస్‌వర్డ్' కాదు. అది జైలుకెళ్లే మార్గం. అధికారగణంలో అవినీతి శక్తులకు అడ్డుకట్ట పడుతోంది. నిద్రాణస్థితి నుంచి మేలుకున్న భారత్.. ప్రపంచశక్తిగా ఎదిగే దిశగా వేగంగా దూసుకుపోతోంది. జీ-20 సదస్సుకు ప్రాతినిధ్యం వహించే సమయంలో భారత్.. దక్షిణ దేశాల గొంతుకగా మారింది. ప్రస్తుతం మన దేశం ప్రముఖ వేదికగా మారింది. భారత్ దూరదృష్టి, నాయకత్వాన్ని చూస్తుంటే గర్వంగా ఉంది" అని అన్నారు. ఐఆర్‌ఎస్ అధికారులకు సాంకేతికత పరిజ్ఞానం అవసరాన్ని ధన్‌ఖడ్ నొక్కి చెప్పారు. నేటి సమాజంలో నగదు నిర్వహణ అనేది ముప్పుగా మారిందన్నారు. సాంకేతికత అనేది అనధికారిక నిర్వహణను నిరుత్సాహప రుస్తుందని.. ఇది సమాజాన్ని దెబ్బతీస్తుందన్నారు. కానీ, నేడు అవినీతిని సహించలేనివిధంగా భారత్ రూపుదిద్దుకుందన్నారు.

## ప్రతీ ధాన్యపు గింజనూ కొంటాం

కనీస మద్దతు ధర కన్నా ఎక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వెంటనే రవాణా చేసేలా ఆదేశాలిచ్చాం. రైతులకు ధాన్యం డబ్బులు సకాలంలో బ్యాంకుల ద్వారా చెల్లించేందుకు చర్యలు తీసుకున్నాం. తెలంగాణ రైతులు ఒక్క గింజ ధాన్యం కూడా కనీస మద్దతు ధరకు తక్కువకు అమ్ముకోవద్దు. వ్యవసాయ ఉత్పత్తులలో లాభనష్టాలను చూడకుండా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. గత ప్రభుత్వం పౌర సరఫరాల శాఖను అస్తవ్యస్తం చేసింది. ప్రతీ జిల్లాలో రేషన్ బియ్యం రీసైకిలింగ్ మాఫియా తయారైంది" అని ఉత్తమ్ అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి 272 కంటే ఎక్కువ స్థానాల్లో గెలుస్తుందని, జూన్ 9వ తేదీన ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ ప్రమాణస్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## ఇరాన్‌పై ప్రతీకార దాడులు వద్దు

తెలి పాయి. మరోసారి దాడి వల్ల పశ్చిమాసియాలో పరిస్థితులు చేదాటిపోయే ప్రమాదం ఉందని అమెరికా ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది.ఇజ్రాయెల్‌పైకి ఇరాన్ సంధించిన దాదాపు 80కి పైగా మానవ రహిత విమానాలు ఆరు బాలిస్టిక్ క్షిపణులను కూల్చినట్లు అమెరికా రక్షణ విభాగం పెంటగాన్ ఆదివారం వెల్లడించింది. ఒక క్షిపణిని లాంచర్‌పై ఉండగానే ధ్వంసం చేసినట్లు తెలిపింది. ఏడు యూఏవీలను ప్రయోగించడానికి ముందే హూతీల అధీనంలో ఉన్న యెమెన్ భూభాగంపై అడ్డుకున్నట్లు తెలిపింది.



## రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత కొప్పుల, కోరుకంటి కి లేదు..!

- విలేకరుల సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య

**మంథని, (జనంసాక్షి ) :**
ఆనాడు మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఉండి పాలకుర్తి మండలంలో ఒక్క రూపాయి పని చేయని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి, మాజీ మంత్రి కొప్పుల మీరు రైతుల గురించి మాట్లాడే హక్కు ఉందా..? అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య, గంగాధరి రమేష్ ప్రశ్నించారు. సోమవారం పాలకుర్తి ప్రెస్ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కానీ మా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అతి త్వరలోనే బండల వాగు ప్రాజెక్టు, పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ల ద్వారా రైతులకు నీరు అందిస్తాం అని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తలారి శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్ కుమార్, అరకాల సతీష్ కొత్తపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మల్లెత్తుల శ్రీనివాస్, రైతు సంఘం మండల అధ్యక్షులు నారా సత్తయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు తువ్వ సతీష్ యాదవ్, గండికోట వెంకటేష్, కుక్కలగూడూరు యువ నాయకులు తిప్పని చందమౌళి, కన్నల గ్రామ అధ్యక్షులు భూతాగడ్డల రమేష్, లంబాడి తండా ఉప సర్పంచ్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్లల్ నాయక్,పుట్నూర్ బీసీ సెల్ అధ్యక్షులు మునిగల్ల ప్రసాద్ గౌడ్, గుడిపల్లి సీనియర్ నాయకులు భూమిరెడ్డి, రానాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాగర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి వారి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని నియోజక వర్గం పరిధిలోని పాలకుర్తి మండలం కన్నాల,కొత్తపల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు శ్రీ అభయాంజనేయ స్వామి వారి నూతన దేవాలయంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి ప్రతిష్ట కార్యక్రమంలో ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కేశోరామ్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్యసమ్మయ్య, కేశోరామ్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కాల్వ అంజయ్య యాదవ్, తలారి శంకర్, తిప్పని చంద్రమౌళి,వేల్పుల రాజ్ కుమార్, ప్రసాద్ గౌడ్, కళావెన శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు,ఉమ్మడి కన్నాల గ్రామ ప్రజలు స్వామి వారి భక్తుల తదితరులు పాల్గొన్నారు.




## ఓవర్‌లోడ్ ఇసుక లారీలతో రోడ్లు ధ్వంసం..!

జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :**
ఓవర్ లోడ్ ఇసుక లారీలతో రోడ్డు ధ్వంసం అవుతున్న పాలకులు గాని, అధికారులు గానీ పట్టించుకోవడంలేదని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆరోపించారు. ఇసుక లారీలతో డ్యామేజ్ అయిన మంథని పెద్దపల్లి ప్రధాన రహదారిని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అనేక అబద్దాలు చెప్పిన పాలకులు ఈనాడు ఇసుక అక్రమ తరలింపుపై ఎందుకు స్పందించలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక రకంగా అధికారంలో లేనప్పుడు మరో రకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేగా, జెడ్పీచైర్మన్‌గా ఉన్న తనపై అనేక అబద్దాలు, అసత్య ప్రచారాలు ఆరోపణలు చేసి ఈ సమాజానికి దూరం చేశారని, అట్టడుగు కుటుంబం నుంచి పైకి వస్తే ఓర్వలేక అనేక అబద్దాలతో ప్రజలకు దూరం చేశారన్నారు. ఓవర్ లోడ్ పై అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేస్తే అక్కడక్కడ ఒకటి రెండు ఇసుక లారీలను పట్టుకుంటున్నారని, కానీ వందల కొద్ది లారీలు ఓవర్‌లోడ్ వెళు_న్నాయని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వంలో నీళ్ల కింద ఇసుక వృధాగా పోవద్దని, కేసీఆర్ సర్కార్ ఇసుక తీసి ప్రజల అవసరాలకు వినియోగించడంతో పాటు ప్రభుత్వ ఖజానాకు డబ్బులు జమ చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా తనపై చేసిన ఆరోపణలు రుజువు చేయడం లేదని, ఇసుక క్వారీలు, లారీలు ఆగడం లేదని, అధికారంలో ఉండి ఒక్క మంచి హెూదాలో ఉండి కూడా ఇసుక రవాణాను ఎందుకు ఆపుతలేరని ఆయన ప్రశ్నించారు. ఇసుక రవాణాను ఆపాలని సుల్తానాబాద్‌లో అన్ని పార్టీలు నాయకులు దీక్ష చేస్తున్నారని, అదే తరహాలో మంథనిలో కాంగ్రెస్ నాయకులు దీక్ష చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# పిఎంపి సభ్యులపై ప్రభుత్వం దాడులు ఆపాలి

గ్రామీణ ప్రాంతాల్లో పిఎంపి సభ్యులు అనేక సేవలు చేస్తున్నారు - ఐఎంఏ సభ్యులు కావాలని పిఎంపి సభ్యులపై దాడులు చేస్తున్నారు

తెలంగాణ పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా, జిల్లా అధ్యక్షులు భాస్కర్ రాజు



**ఎడపల్లి, మార్చి 15 ( జనంసాక్షి ) :**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వం పిఎంపి అసోసియేషన్ సభ్యులపై చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని సోమవారం పిఎంపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో పీఎంపీ సభ్యుల సేవలు వెలకట్టలేదని అన్నారు. రాత్రి అనక పగలనక అనేక సేవలు చేస్తున్నామన్నారు. రూపాయి ఖర్చు లేకుండా ప్రథమ చికిత్స చేస్తున్నామన్నారు. కావాలనే కక్ష కట్టి ఐఎంఏ సభ్యులు పీఎంపి సభ్యులపై దాడులు చేపిస్తున్నారని ఆరోపించారు. 30 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో పిఎంపి ప్రథమ చికిత్స వ్యవస్థ ఉందని ప్రజలకు ఎన్నో సేవలు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు నర్సింగ్ హెూమ్ లలో ఐదు సంవత్సరాల ఎక్స్పీరియన్స్ తో సర్టిఫికెట్ తీసుకున్న వారే అని తెలిపారు. అమాయక ప్రజలు బయటకు వెళ్లి పెద్ద దవఖానాలో లక్షలు ఖర్చుచేసి ఆస్తులు అమ్ముకున్న పరిస్థితి ఎన్నో చూశామని తెలిపారు. లేనిపోని ఆరోపణలు చేస్తూ ఒకరు ఇద్దరు చేసిందానికి వ్యవస్థని తప్పు పట్టడం సరికాదని సూచించారు. దీనిపై జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు వినతి పత్రం అందజేయడంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యపాల్. రాష్ట్ర కోశాధికారి సాంబశివరావు, జిల్లా కోశాధికారి భోజన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన రుద్రంగి జడ్పిటిసి మీనయ్య

కండువా కప్పి ఆహ్వానించిన ప్రభుత్వ విప్



**రుద్రంగి ఏప్రిల్ 15 (జనంసాక్షి):**
రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు జెడ్పిటిసి గట్ల మీనయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జడ్పిటిసి గట్ల మీనయ్య తోపాటు మాజీ సర్పంచ్ సావనపల్లి నారాయణ, మాజీ వార్డ్ మెంబర్లుల ఇప్ప మల్లేశం, పరంకుశం అచ్యుత్, ధర్నా రెడ్డి, తుమ్మనపల్లి రామకృష్ణ, గొల్లం కుమార్, గుంజే రాజేష్, గుంజే నవీన్ ,బోస్ల శ్రీకాంత్ ,పాల నరసయ్య, మంచే శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల వేళ బిఆరెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. అనంతరం జడ్పిటిసి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఏర్పడిన తర్వాత ప్రజలకు అభివృద్ధి సంక్షేమలతో పాటు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస నాయకత్వంలో రుద్రంగి మండలం మరింత అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు అనంతరం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలను అలాగే సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నాయకులు అకర్షితులై కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమం లో డిసిసి కార్యదర్శి చేలకల తిరుపతి,, నాయకులు, సామ మొహనరెడ్డి,తూము జలపతి,తర్రె మనోహర్,ఎర్రం గంగా నర్సయ్య,రాజలింగం, తర్రె లింగం,గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ, నారాయణ, నర్సారెడ్డి,మోతే నర్సయ్య,గంగ మల్లయ్య, అక్కినపల్లి శ్రీనివాస్, దయ్యాల శ్రీనివాస్,గంగారెడ్డి, దాసు, పిడుగు లచ్చిరెడ్డి,అల్లూరి లచిరేడ్డి ,అంజయ్య, ధర్నా. మల్లేశం, మనోజ్, మల్లేశం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే సంఘము పై పగ సాధించడం డిఈఓ కు తగదు

టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు..



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :**
ఎస్.ఎస్.సి స్పాట్ మూల్యాంకనం లో సెల్ఫోను ఉపయోగిస్తున్నారని కేవలం టిపిటిఎఫ్ సంఘ బాధ్యులైనటువంటి జిల్లా అధ్యక్షులు పోరెడ్డి దామోదర్ రెడ్డిని, ప్రధాన కార్యదర్శి ఆర్. చంద్రశేఖర రావు ను సర్వీసు నుండి సస్పెండ్ చేయడం పగ సాధింపు చర్యే కానీ మరోటి కాదనీ దీనిని టిపిటిఎఫ్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్.ఎస్.సి .ప్రశ్న పత్రాలను మూల్యాంకనం లో చేస్తున్న సాధారణ ఉపాధ్యాయుల వద్ద సెల్ ఫోన్ లభించినప్పుడు వారిని క్షమించి వదిలి పెట్టి, సంఘనేతలను మాత్రమే సస్పెండ్ చేయడమనేది విచారకరమని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు అయిన పోరెడ్డి దామోదర్ రెడ్డి వద్ద సెల్ ఫోన్ లభించనప్పటికీ కారులో ఉన్న ఫోన్ ద్వారా 12వ తేదిన ఉదయం 11 గంటలకు దామోదర్ రెడ్డి ఫోన్ నుండి వాట్స్ అప్ మెసేజ్ గ్రూపులో తిరుగుతుందనే కారణంతో ఏప్రిల్ 12వ తేదీన మౌఖికంగా వివరణ అడిగి మూల్యాంకనమునకు అనుమతించిన జిల్లా విద్యాశాఖ అధికారి మూల్యాంకనం ముగిసిన మరుసటి రోజైనా 13వ తేదీన పరీక్ష పత్రాలను మూల్యాంకనం చేయించుకున్న తర్వాత సాయంత్రం 6 గంటలకు రిలీవింగ్ ఆర్డర్ ఇచ్చి , అదే రోజు రాత్రి 10 గంటలకు జడ్పిహెచ్ఎస్ పచ్చునూరు హెడ్మాస్టర్ ద్వారా ఏప్రిల్ 12వ తేదీతో సస్పెండ్ ఆర్డర్ను వాట్సప్ ద్వారా అందించడం విడ్డూరమని ఎక్కడైనా, ఎప్పుడైనా కానీ ఒక ఉద్యోగిని సస్పెండ్ చేసిన తర్వాత ఆ ఉద్యోగిని విధుల్లో నుండి రిలీవింగ్ చేసి ఇంటికి పంపిస్తారు కానీ ఇది ఎక్కడి విచిత్రమో అని మూల్యాంకనం ముగిశాక పాత తేది లో సస్పెండ్ ఆర్డర్ ను ముద్రించి పంపడం మన జిల్లా విద్యాధికారికే చెల్లిందని ఇలాంటి చౌకబారు సస్పెండ్లతో సంఘాలను, సంఘ నేతలను భయపెట్టలేరనే నిజాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి తెలుసుకుంటే మంచిదని వెంటనే ఈ అసంబద్ధ సస్పెండును రద్దు చేసి వెంటనే జాయినిగ్ ఆర్డర్ ను ఇవ్వాలని టిపిటిఎఫ్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు తెలిపారు.

# దళారీల దందాతో రైతుల బలి

గొలుసు కాంటాలతో రైతులను మోసం..?

ఎలక్ట్రిక్ కాంటాలు వాడాలని రైతుల ఆవేదన

గన్నీకి బదులు,కవర్ సంచులు

తనిఖీలు చేపట్టడంలో అధికారులు విఫలం



**ముత్తారం (జనంసాక్షి):**
ముత్తారం మండల రైతులు కష్టపడి పండించినా వరి దాన్యం కోనుగోలులో దళారులు అన్నదాతను మోసం చేస్తున్నారు. తూకంలో చేస్తున్న సమయంలో గొలుసు కాంటాలను ఉపయోగించడంలో రైతులు 2-3 కిలోల వరి ధాన్యం తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు ఐకెపీ సెంటర్లలో మ్యాచర్ వచ్చిన వడ్లను కొంటాం అనడంతో వాతావరణ శాఖ వానలు ఉన్నాయని సూచించడంతో దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నా రైతులను దళారులు ఆశ్రయించి గొలుసు కాంటాలను వినియోగిస్తూ 2 నుంచి 5 కిలోల వరకు కాంట కొడుతూ రైతులను నిండా ముంచుతున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 0

**నిబంధనలకు నీళ్లు..**
దళారులు ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఇష్టరాజ్యంగా కాంటలు విక్రయిస్తున్నారు. రైతులకు నష్టం వాటిల్లకుండా చూసుకోవలసిన తూనికలు, కొలతల శాఖ అధికారులు అవేవీ పట్టించుకోకపోవడంతో ఫలితం లేకుండా పోతున్నదని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే గొలుసు కాంటాలకు బదులు, ఎలక్ట్రికల్ కాంటాలు వినియోగిస్తే అధికారులు రైతులకు న్యాయం చేసిన వారు అవుతారని వాళ్ల గోడును వెల్లబోసుకుంటున్నారు.

## ఓపెన్ స్కూల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

అన్ని ఏర్పాట్లు చేపట్టాలి, సెల్ఫోన్లను అనుమతించ వద్దు,

నిబంధనలు కచ్చితంగా పాటించాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..

పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశం



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :**
ఏప్రిల్ 25వ తేదీ నుంచి మే రెండు వరకు జరుగనున్న ఓపెన్ స్కూల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పరీక్ష కేంద్రాల్లోకి సెల్ఫోన్లను ఎట్టి పరిస్థితిల్లోనూ అనుమతించవద్దని పరీక్ష రాసే వారితోపాటు ఇన్విజిలేటర్లు సెల్ఫోన్లు తీసుకెళ్లకుండా చూడాలన్నారు. నిబంధనలను అందరూ పాటించాలని పోలీసులు పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఓపెన్ స్కూల్ ఎస్ఎస్ సీ కి సంబంధించిన పరీక్ష కేంద్రాలు కరీంనగర్లో రెండు, హుజురాబాద్ లో ఒకటి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ మూడు కేంద్రాల్లో 475 మంది పరీక్షలు రాయనున్నారని అదే విధంగా ఇంటర్ కు సంబంధించిన పరీక్ష కేంద్రాలు కరీంనగర్ లో మూడు, హుజురాబాద్ లో రెండు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందులో 881 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని పరీక్షలు సజావుగా జరిగేలా అధికారులు అన్ని



ఏర్పాట్లు చేపట్టాలని, బస్సుల సౌకర్యం కల్పించాలని దీంతో పాటు విద్యుత్ కు అంతరాయం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఎండాకాలం నేపథ్యంలో వైద్య సిబ్బంది మందులను అందుబాటులో ఉంచాలని సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా సాగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాలు తీసుకెళ్లే సమయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని నిర్లక్ష్యంగా మాత్రం వ్యవహరించవద్దని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్ఓ పవన్ కుమార్, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డీఈసీ మెంబర్ అశోక్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై లక్ష్మారెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ రక్షణ పోరాటాన్ని కొనసాగించండి

శృంగేరి పీఠాధిపతిని దర్శించుకున్న బండి సంజయ్ కుమార్..

ధర్మ పరిరక్షణ, గోసంరక్షణ కోసం సమాజాన్ని సంఘటితం చేయడంలో ముందుండాలని ఆశీర్వదించిన శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి..



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :**
బీజేజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సోమవారం రోజు శృంగేరి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి వారిని దర్శించుకున్నారు. శృంగేరి పూర్వపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామిజీ 74వ వర్ధంతి సందర్భంగా శృంగేరి విచ్చేసిన బండి సంజయ్ ప్రస్తుత పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ను ఆశీర్వదించిన శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారు ధర్మ రక్షణ కోసం సంజయ్ చేస్తున్న పోరాటాలను అభినందించారు. ధర్మాన్ని వీడొద్దనీ ధర్మరక్షణను కొనసాగించండి, ధర్మ పరిరక్షణ, గోసంరక్షణ కోసం సమాజాన్ని సంఘటితం చేయడంలో ముందుండి పోరాడండి అంటూ ఆశ్వీర్వదించారు. బండి సంజయ్ తోపాటు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కరీంనగర్ పార్లమెంటు సంయుక్త సమన్వయకర్తగా పులి ఆంజనేయులు గౌడ్ నియామకం..



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :**
రానున్న లోక్సభ ఎన్నికలను పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి విజయమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ రాష్ట్రంలోని పార్లమెంట్ నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పక్షాన సమన్వయకర్తలను నియమించడం జరిగింది. ఇందులో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి బీసీ సెల్ సంయుక్త సమన్వయకర్తగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడైన పులి ఆంజనేయులు గౌడ్ ని నియమించడం జరిగింది. వారు నియోజకవర్గంలో బీసీ ఓటర్లను ఆకర్షించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు జరిగిన మేలును కాంగ్రెస్ పార్టీలో బీసీలకు ఇస్తున్న ప్రాధాన్యతను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా అమలు చేయనున్న హామీలపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థితో పాటు కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణానికి పాటుపడతానని మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో మరింత సమర్థవంతంగా పనిచేస్తానని బిఆర్ఎస్, బిజెపి రాక్షస పాలనపై ఆలు పెరుగని పోరాటం చేస్తానని పులి ఆంజనేయులు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం , మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి డా.కవ్వంపల్లి సత్యనారాయణ , ఓబీసీ సెల్ పీసీసీ ప్రెసిడెంట్ నూతి శ్రీకాంత్ గౌడ్ , వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి , కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురమళ్ళ శ్రీనివాస్, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ప్రణవ్ బాబు లకు పులి ఆంజనేయులు గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీసీసీఐ కొత్త రూల్‌తో ఐపీఎల్ ఫ్రాంచైజీలకు పరేషాన్




ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్రతి మ్యాచ్‌తో టోర్నీ ఉత్కంఠ పెరుగుతోంది. ప్రతిరోజూ ఏదో ఒక కొత్తదనం కనిపిస్తుంది. అయితే ఇంతలో, వ్యాఖ్యాతలు, ఐపీఎల్ జట్లు, ఆటగాళ్లకు సంబంధించి బీసీసీఐ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది అభిమానులను కూడా ఆశ్చర్యపరిచింది. గత వారం, మాజీ టీమ్ ఇండియా బ్యాట్స్‌మెన్ వ్యాఖ్యానం సమయంలో ఫొటోను క్లిక్ చేసి, దానిని తన అధికారిక సోషల్ మీడియా హ్యాండి ల్‌లో పంచుకున్నారు. అయితే కొద్దిసేపటికే బీసీసీఐ సిబ్బంది ఆ ఫొటోను తొలగించాలని ఆదేశించారు. వ్యాఖ్యాత అందుకు నిరాకరించాడు. కాగా, వ్యాఖ్యాతకు 1 మిలియన్ కంటే ఎక్కువ మంది అనుచరులు ఉన్నారు. ఇటువంటి పరిస్థితిలో, బీసీసీఐ సిబ్బంది పదేపదే ఫోర్స్ చేయడంతో.. వ్యాఖ్యాత చివరకు ఈ ఫొటోను తొలగించవలసి వచ్చింది. దీని వల్ల ఎవరైనా పెద్ద సమస్యను ఎదుర్కొంటే, అది ప్రసార హక్కుల హోల్డర్లు అనే సంగతి తెలి సిందే. ఎందుకంటే ఎవరైనా ఇలా చేస్తే అది నిబంధనలకు విరుద్ధం, ప్రసారకర్తలకు కూడా నష్టం కలిగిస్తుంది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం, ఈ విధంగా వీడియోలు, ఫొటోలను అప్‌లోడ్ చేయడం మంచిది కాదని బీసీసీఐ, అధికారిక ప్రసారకులు కోరుకుంటు న్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఎవరైనా ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే, వారు దానిని భర్తీ చేయవలసి ఉంటుందని వ్యాఖ్యాతలు, ఆటగాళ్లు, ఐపీఎల్ యజమానులు, సోషల్ మీడియా, కంటెంట్ టీమ్ అందరికీ బీసీసీఐ ఆదేశాలు జారీ చేసింది. అలాగే, ఒక వ్యాఖ్యాత స్టేడియం నుంచి ఇంస్టాగ్రాంలో ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇది మిలియన్ వీక్షణలను పొందింది. అదే సమయంలో లైవ్ మ్యాచ్ సందర్భంగా వీడియో పోస్ట్ చేసినందుకు ఐపీఎల్ జట్టుకు రూ.9 లక్షల జరిమానా విధించారు. స్టార్ ఇండియా, వయాకామ్ 18 డిజిటల్ హక్కులను కలిగి ఉన్నాయి.బీసీసీఐ అధికారి మాట్లాడుతూ, ఐపీఎల్ జట్లు మైదానం నుంచి ఫుటేజ్ లేదా వీడియోలను తీయడానికి, నేరుగా వారి సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో పోస్ట్ చేయడానికి అనుమతిలేదు. అయితే వారు మ్యాచ్ రోజున పరిమిత ఫొటోలను పోస్ట్ చేయవచ్చు. వ్యాఖ్యాతలు, ఆటగాళ్ల మాదిరిగానే బీసీసీఐ లేదా ఐపీఎల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన విషయాలను తిరిగి పోస్ట్ చేయడానికి జట్లకు అనుమతి ఉంది.

## నగాల్‌కు కెరీర్ అత్యుత్తమ ర్యాంక్

భారత యువ టెన్నిస్ ఆటగాడు సుమిత్ నగాల్ మరో ఘనత సాధించాడు. ఈ ఏడాది సంచలన విజయాలతో వార్తల్లో నిలిచిన నగాల్ కెరీర్ అత్యుత్తమ ర్యాంక్‌కు చేరువయ్యాడు. తాజాగా అంతర్జాతీయ టెన్నిస్ సంఘం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో 80 స్థానంలో నిలిచాడు. మాంటె కార్లే మాస్టర్స్ టోర్నీలో నగాల్ 93వ ర్యాంకర్‌గా బరిలోకి దిగాడు. తొలి రౌండ్‌లో ఫ్లావికో కొబిల్లిని ఓడించి మెయిన్ డ్రాకు అర్హత సాధించాడు. తద్వారా 26 ఏండ్ల నగాల్ 13 స్థానాలు ఎగబాకి కెరీర్ బెర్తు ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. హర్యానాకు చెందిన నగాల్ 8 ఏండ్ల వయసులోనే రాకెట్ అందుకున్నాడు. స్థానిక స్పోర్ట్స్ క్లబ్‌లో తన ఆటకు మెరుగులు దిద్దుకున్న అతడు 2015లో వింబుల్డన్ పురుషుల డబుల్స్ జూనియర్ టైటిల్ నెగ్గాడు. దాంతో, జూనియర్ గ్రాండ్‌స్లామ్ గెలుపొందిన ఆరో భారత టెన్నిస్ ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పాడు

## వీళ్లు క్రీజులోకొస్తే చుక్కలే..



ఐపీఎల్ 17వ సీజన్‌లో అంచనా లెక్కలు తప్పుతుండగా.. ఉత్కంఠ పోరాటాలు అభిమానులను మునివేళ్లపై నిలబెడుతున్నాయి. ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లు, పవర్ హిట్టర్ల బ్యాటింగ్ విన్యాసాలు ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పిస్తున్నాయి. కొందరు కుర్రాళ్లైతే ఒంటి చేత్తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేస్తున్నారు. 'ఇంప్యాక్ట్ ప్లేయర్'గా మైదానంలోకి రావడమే ఆలస్యం ఆకలిగొన్న సింహంలా సిక్సర్ల వర్షం కురిపిస్తున్నారు. దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీ దాటిస్తూ బౌలర్లకు చుక్కలు చూపిస్తున్నారు. క్రీజులో ఉన్నంతసేపు తుఫాన్‌లా విధ్వంసం సృష్టిస్తూ ప్రత్యర్థి జట్టును ఓటమి అంచుల్లోకి నెడుతున్నారు. పదిహేడో సీజన్‌లో ఇంప్యాక్ట్ సబ్స్‌గా మెరుపులు మెరిపిస్తున్న కుర్ర కెరటాలు వీళ్లే..

పదిహేడో సీజన్‌లో ఇరగదీస్తున్న కుర్ర కెరటాల్లో శివం దూబె టాప్‌లో ఉన్నాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా క్రీజులోకి రావడమే ఆలస్యం ఎడాపెడా బౌండరీలతో చెలరేగుతున్నాడీ లెఫ్ట్ హ్యాండర్. పదహారో సీజన్‌లోనూ చెన్నై సూపర్ కింగ్స్ తురుపుముక్కగా మారిన దూబే.. ఈ ఎడిషన్‌లోనూ సీఎస్కే విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. స్పిన్నర్లు, పేసర్లు.. బౌలర్ ఎవరైనా సరే ఉతుకుడే పరమావధిగా పెట్రేగిపోతున్నాడు. ఇప్పటివరకూ ఆడిన ఆరు మ్యాచుల్లో దూబె 163.51 స్ట్రయిక్ రేటుతో 222 పరుగులు సాధించాడు. అతడి విధ్వసంక ఇన్నింగ్స్‌లో రెండు అర్ధ శతకాలు ఉన్నాయి. గత మ్యాచ్‌లో వాంఖడేలో దూబే మరోసారి తన విశ్వరూపం ప్రదర్శించాడు. ముంబై ఇండియన్స్ బౌలర్లను ఉతికారేస్తూ 38 బంతుల్లోనే 66 నాటౌట్‌తో చెన్నైకి కొండంత స్కోర్ అందించాడు. అతడి జోరు చూస్తుంటే టీ20 వరల్డ్ కప్ బృందానికి ఎంపికవ్వడం ఖాయమనిపిస్తోంది.

**అశుతోష్ ఆడితే అరుపులే..**

పంజాబ్ కింగ్స్ హిట్టర్ అశుతోష్ శర్మ ఈ సీజన్‌లో అనూహ్య రీతిలో చెలరేగిపోతున్నాడు. ఈ మధ్యప్రదేశ్ కుర్రాడు తన విధ్వంస ఒక బ్యాటింగ్‌తో బౌలర్ల వెన్నులో వణుకు పుట్టిస్తున్నాడు. ఈ చిచ్చరపిడుగు 165.24 స్ట్రయిక్ రేటుతో ఏకంగా 233 రన్స్ బాదేశాడు. తొలుత గుజరాత్ టైటాన్స్‌పై ఓటమి ఖాయమైన దశలో క్రీజులోకి వచ్చిన అశుతోష్ సిక్సర్ల మోత మోగించాడు. 17 బంతుల్లో 31 రన్స్ బాదిన అతడు శశాంక్ సింగ్‌తో కలిసి పంజాబ్‌ను గెలిపించాడు.

ఆ తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. కమిన్స్, నటరాజన్, భువనేశ్వర్ వంటి స్టార్ బౌలర్ల భరతం పడుతూ 15 బంతుల్లోనే 33 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రాజస్థాన్ రాయల్స్‌పై కూడా రచ్చ చేశాడు. కేవలం 16 బంతుల్లోనే 31 రన్స్ బాదేసి జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించాడు.

**17 బంతుల్లోనే అర్ధ శతకం**

పొట్టి క్రికెట్‌లో సంచలనమైన సూర్యకుమార్ యాదవ్ ఐపీఎల్ 17వ సీజన్‌లో రఫ్ఫాడిస్తున్నాడు. ఆలస్యంగా జట్టుతో కలిసిన సూర్య.. రాయల్ చాలెంజర్స్ బెంగళూరుపై రెప్పపాటులోనే మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. సూర్య ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా క్రీజులోకి వచ్చి 17 బంతుల్లోనే అర్ధ శతకం బాదేసి ముంబైని గెలుపు వాకిట నిలిపాడు. ఆ మ్యాచ్‌లో మెరుపు బ్యాటింగ్‌తో అలరించిన ఈ మిస్టర్ 360.. టీ20ల్లో 7 వేల పరుగుల క్లబ్‌లో చేరాడు. అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన నాలుగో భారత క్రికెటర్‌గా సూర్య రికార్డు నెలకొల్పాడు. చెన్నై సూపర్ కింగ్స్‌పై డకౌట్‌గా వెనుదిరిగినా.. తర్వాతి మ్యాచుల్లో ముంబైకి కొండంత అండలా నిలవడం ఖాయం.



### ఆస్తులు అమ్మైనా సరే..


## హిట్‌మ్యాన్‌ను దక్కించుకుంటా

- పంజాబ్ కింగ్స్ సహ యజమాని ప్రీతి జింటా

స్థిరత్వం, ఛాంపియన్ మైండ్‌సెట్ ఉన్న కెప్టెన్ తమ జట్టుకు అవసరం అని పంజాబ్ కింగ్స్ సహ యజమాని ప్రీతి జింటా అభిప్రాయపడ్డారు. ఐదుసార్లు ఐపీఎల్ విజేత రోహిత్ శర్మకు ఆ లక్షణాలు ఉన్నాయని, హిట్‌మ్యాన్ మెగా వేలంలో అందుబాటులో ఉంటే ఆస్తులు అమ్మైనా సరే దక్కించుకుంటాం అని అన్నారు. ఐపీఎల్ 2024కు ముంబై ఇండియన్స్ యాజమాన్యం కెప్టెన్‌గా రోహిత్‌ను తప్పించి.. హార్దిక్ పాండ్యాకు జట్టు పగ్గాలు అప్పగించిన సంగతి తెలిసిందే. దాంతో రోహిత్ అసహనంలో ఉన్నాడని తెలుస్తోంది. వచ్చే ఏడాది మెగా వేలం జరగనుంది. ఆ వేలంకు రోహిత్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. గత 16 సీజన్‌లుగా పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ ట్రోఫీ గెలవని విషయం తెలిసిందే. కనీసం ఒక్కసారి కూడా ఫైనల్‌కు చేరలేదు. ఐపీఎల్ 2024లో కూడా పంజాబ్ టీమ్ రాణించలేకపోతోంది. ఇప్పటివరకు 6 మ్యాచ్‌లు ఆడి.. 2 విజయాలే సాధించింది. తాజాగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచులో పంజాబ్ ఓడిపోయింది. మ్యాచ్ అనంతరం స్టార్ స్పోర్ట్స్‌తో ప్రీతీ జింటా మాట్లాడుతూ.. జట్టు వైఫల్యాలు, కెప్టెన్సీపై స్పందించారు. 'ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి రోహిత్ శర్మ వస్తే అతడిని ఎలాగైనా దక్కించుకుంటాం. నా దగ్గరున్నదంతా బిడ్ వేస్తా. పంజాబ్ కింగ్స్ జట్టుకు స్థిరత్వం, ఛాంపియన్ మైండ్‌సెట్ ఉన్న కెప్టెన్ అవసరం' అని ప్రీతీ అన్నారు. ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీని రోహిత్ శర్మ ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపిన విషయం తెలిసిందే. అయితే ఐపీఎల్ 2024 ముందు ముంబై ఫ్రాంచైజీ అనూహ్య నిర్ణయం తీసుకుంది. కెప్టెన్‌గా రోహిత్‌ను తప్పించి.. హార్దిక్ పాండ్యాకు జట్టు పగ్గాలు అప్పగిం చింది. కెప్టెన్సీ పోయిన రోహిత్ అసహనంలో ఉన్నాడని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

హిట్‌మ్యాన్ ముంబైని వీడుతాడని ప్రచారం జరుగుతోంది. రోహిత్ ముంబై ఫ్రాంఛైజీని వదిలేస్తాడా?, మెగా వేలంలోకి వస్తాడా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఏదేమైనా హిట్‌మ్యాన్ వేలల్లోకి వస్తే రికార్డులు బద్దలు అవ్వడం పక్కా.

## ధోనీ షాట్లకు బాలీవుడ్ నటి ఫిదా..



ఐపీఎల్ 2024లో భాగంగా.. నిన్న వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్-చెన్నై సూపర్ కింగ్స్ మధ్య బిగ్ ఫైట్ జరిగింది. ఈ మ్యాచ్‌లో సీఎస్కే ఉత్కంఠ విజయం సాధించింది. ముంబైలో మ్యాచ్ జరిగినప్పటికీ, ముంబై అభిమానులతో పాటు చెన్నై అభిమానులు కూడా లైవ్‌లో మ్యాచ్ తిలకించారు. అక్కడ కూడా.. చెన్నై చెన్నై అంటూ, ధోని ధోని అంటూ సీఎస్కే అభిమానుల అరుపులే ఎక్కువగా వినపడ్డాయి. అయితే.. ముంబైలో చెన్నై ఫ్యాన్స్ అధికంగా రావడానికి కారణం 'తలా'. అదేనండీ మహేంద్ర సింగ్ ధోని. అతని ఆటను చూసేందుకు సీఎస్కే అభిమానులు భారీగా వచ్చారు. మొన్న హైదరాబాద్‌లో కూడా సీఎస్కే అభిమానులు ధోనీని చూసేందుకు అధిక సంఖ్యలో వచ్చారు. అందుకు కారణమేంటంటే ఈ సీజన్‌కు ధోని చివరిదని అందరూ భావిస్తున్న క్రమంలో ధోనీ ఆటను చూసేందుకు ఫ్యాన్స్ తరలివస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఈ సీజన్ లో చెన్నై ఆడిన 6 మ్యాచ్ ల్లో ధోనీ బ్యాటింగ్ దిగింది కేవలం 3 మ్యాచ్‌ల్లోనే. మొదటి మ్యాచ్‌లో, నిన్న ముంబైతో జరిగిన మ్యాచ్‌లో ఫ్యాన్స్‌కు ఉత్సాహం నింపాడు. మరీ ముఖ్యంగా.. ఆడిన 4 బంతుల్లోనే 20 పరుగులతో చెలరేగాడు. వరుసగా 3 బంతుల్లో హ్యాట్రిక్ సిక్సులు కొట్టి ఫ్యాన్స్ కు కనువిందు చేశాడు. దీంతో అభిమానుల సంబరాలు అంబరాన్నంటాయి. కూర్చున్న సీట్లలో నుంచి ధోనీ..ధోనీ అంటూ కేకలు వేస్తూ ఎంజాయ్ చేశారు. సామన్య ప్రేక్షకులతో పాటు సెలబ్రిటీలు కూడా ధోనీ ఇన్నింగ్స్ ను ఎంజాయ్ చేశారు. దివంగత క్రికెటర్ బిషన్ సింగ్ బేడి కోడలు, బాలీవుడ్ నటి నేహా ధుపియా ధోనీ కొట్టిన షాట్లకు ఫిదా అయింది. సంతోషంతో పెద్దగా అరుస్తూ వైల్డ్‌గా సెలబ్రేట్ చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో, ఫోటోలు నేహా సోషల్ మీడియాలో షేర్ చేయగా.. అవి వైరల్ అవుతున్నాయి. ఈ మ్యాచ్ కు నేహా ధుపియా తన భర్త అంగద్ బేడి, ఫ్రెండ్స్ కరీనా కపూర్, జాన్ అబ్రహంతో కలిసి తిలకించింది. కాగా.. ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో నెట్టింట వైరల్ గా మారాయి.

## అర్ధరాత్రి ఎస్‌బిఐ ఏటీఎంలో దొంగలు

- గ్యాస్ కట్టర్‌తో పగలగొట్టి, సీసీ కెమెరాలు ధ్వంసం చేసి రూ.18 .90 లక్షల చోరీ
- సంఘటన స్థలానికి సందర్శించిన డిసిపి నారాయణరెడ్డి



**శంషాబాద్, ఏప్రిల్ 15 (జనంసాక్షి ) :** ఎస్‌బిఐ ఏటీఎంలో అర్ధరాత్రి దొంగలు పడి భారీగా నగదు దోచుకెళ్లిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో ఎస్‌బిఐ ఏటీఎంలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు సిఎం ఎస్ కంపెనీకి చెందిన నగేష్ అనే వ్యక్తి రూ. 21 లక్షల ఎస్‌బిఐ ఏటీఎం మెషిన్‌లో డిపాజిట్ చేశారు. అర్ధరాత్రి 1:59 గంటలకు పాలమాకుల ఎస్‌బిఐ ఎటిఎం మిషన్‌లో రూ. 18,99,900/-చోరీ జరిగిందని. ఏటీఎంల భద్రతను పర్యవేక్షిస్తున్న కాల్ సెంటర్ నుంచి తమకు కాల్ వచ్చింది. ఆ సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునే సరికి ఏటీఎం తలుపులు పగలగొట్టి ఉన్నాయి. అందులో నికర నగదు దొంగతనం జరిగింది. ఏటీఎంలో అంతకుముందు రూ. 2,00,100/- వరకు విత్‌డ్రా చేశారు. మిగిలిన డబ్బులు.రూ. 18,99,900/- దొంగిలించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఏటీఎంలోకి ప్రవేశించి సీసీటీవీ కెమెరాలను పూర్తిగా ధ్వంసం చేశారు. అనంతరం గ్యాస్ కట్టర్ సహాయంతో మిషన్ పగలగొట్టారు. వి- సాట్ మోడల్ బాక్సులు ధ్వంసం చేశారు. ఈ విషయంపై బ్యాంక్ అధికారులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## అగ్నిమాపక వారోత్సవాల కరపత్రికను ఆవిష్కరించిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :**
ఎండాకాలం ప్రవేశించడంతో రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయని, ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా భారీ అగ్ని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉన్నందున సైబరాబాద్ కమిషనరేట్ పరిధి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా సోమవారం సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో సిపి అగ్ని మాపక వారోత్సవాలను ప్రారంభిస్తూనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో ఎక్కడా ప్రమాదాలు జరగకుండా ప్రతిఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి సూచించారు. తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అగ్నిమాపక సేవల శాఖ అధికారులు నిర్వహించిన ఈ కార్యక్రమానికి సిపి ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రధానంగా అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను, గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందార్భంగా అవినాష్ మహంతి స్పందిస్తూ "ఎన్సూర్ ఫైర్ సేఫ్టీ - కాంట్రిబ్యూట్ టువార్డ్స్ నేషన్ బిల్డింగ్/ అగ్ని భద్రతను నిర్ధారించండి. దేశాభివృద్ధికి సహకరించండి" అనే థీమ్‌తో ఈ ఏడాది అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్ని మాపక శాఖ 101 నంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎస్. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... వేసవిలో కిచెన్, గోడౌన్ లలో ఫైర్ సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తప్పనిసరిగా అగ్ని ప్రమాదాల పట్ల అందరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్ క్యూట్, వంట గ్యాస్, ఎక్కువ వేడికి గురయ్యే వస్తువుల కారణంగా అగ్నిప్రమాదాలు జరుగుతాయన్నారు. హాస్పిటల్, స్కూల్స్, ఆఫీస్‌లలో, మాల్స్, గోదాములు, కర్మాగారాలు తదితర చోట్లలో అగ్నిమాపక అవగాహన కార్యక్రమాలుచేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ కె. విజయ్ కుమార్, మాదాపూర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ టి. జగన్మోహన్, మాదాపూర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎంఏ ఫజల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జిల్లాలో ఇప్పటి వరకు రూ.13,75,15,540 నగదు సీజ్


### జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 15(జనంసాక్షి):**
జిల్లాలో వివిధ ఎన్ఫోర్స్మెంట్ బృందాల ద్వారా ఇప్పటి వరకు రూ.13,75,15,540 నగదుతో పాటు రూ. కోటి 93 లక్షల 03 వేల 255 విలువ గల ఇతర వస్తువులు, 20,129.25 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు, 171 మందిపై కేసులు నమోదు చేసి 163 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువుల పై 348 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించారని, 227 మంది పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు,2711 లైసెన్సు గల ఆయుధాలను డిపాజిట్ చేసినట్టు తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటల నుండి సోమవారం ఉదయం ఆరు గంటల వరకు గడిచిన 24 గంటల వ్యవధిలో రూ. 2,87,080 నగదు,రూ.4,08,040 విలువైన వస్తువులను పట్టుకుని సీజ్ చేసినట్లు,ఎక్సైజ్ శాఖ ద్వారా 38.87 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకుని 4 గురిపై కేసులు నమోదు చేసి ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. నగదు ఇతర వస్తువులపై 8 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించామని, 6 మందిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. 25 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటివరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా రూ. 2,95,52,720, పోలీస్,ఐటి శాఖ ద్వారా రూ.10,63,83,130, ఎస్ ఎస్ టి బృందాల ద్వారా రూ.15,79,690 నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.




**బిసిలకు చట్ట సభలలో వాటా కోసం మంచిర్యాల జిల్లావ్యాప్తగా యాత్ర చేసి ముగింపు సభ ఈ రోజు సాయంత్రం మందమర్రి మార్కెట్ లోజరిగినది. ఈ సభలో మందమర్రి లోని అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. బిసిలకు రాజ్యాధికారం రావడానికి పోరాడాలని పిలుపునిచ్చారు**



### ముత్తారం సీతారాముల కళ్యాణానికి

## హైదరాబాద్ వాసి నారికేళ కళాకృతులు



**హైదరాబాద్, ఏప్రిల్ 15 (జనంసాక్షి ) :**
ముదిగొండ మండలం ముత్తారం శ్రీ సీతారాముల కళ్యాణం కోసం హైదరాబాద్‌కు చెందిన వి రాధారాణి అనే భక్తురాలు ప్రత్యేక నారికేళ కళాకృతులను రూపొందించడం అందరినీ ఆకట్టుకుంటోంది. వీటిని ఆమె దేవాలయ అర్చకులు బొర్రా వాసుదేవాచార్యులకు సోమవారం అందజేశారు. ఈ కళాకృతులను రూపొందించేందుకు నెల రోజుల నుంచి రాత్రింబవళ్ళు శ్రమించినట్టు రాధారాణి తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పూసలు, ముత్యాలు సేకరించి వీటిని రూపొందించారు. కేరళ ప్రాంతానికి చెందిన కొబ్బరి బోండాలను నిల్వ ఉండే వాటిని తీసుకొచ్చినట్టు తెలిపారు. స్వామివారి పాద సేవలో భాగంగానే వీటిని తయారు చేసినట్టు చెప్పారు. కళాకృతులను చూసేందుకు ముదిగొండ ప్రజలు పెద్ద ఎత్తున దేవాలయానికి వచ్చారు. రాధారాణి భక్తిని దేవాలయ కమిటీకి చెందిన తుళ్ళూరు జీవన్, కాకి వీరభద్రం, వి వెంకటేశ్వరరావు, దేవాలయ శాశ్వత ధర్మకర్త వి వెంకటనాగేశ్వరావు కొనియాడారు.

## ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఉపకులపతుల జాతీయ సదస్సు

- ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ సి.పి రాధాకృష్ణ
- 78 మంది విద్యావేత్తలు రచించిన పుస్తకం ఆవిష్కరణ



**శామీర్‌పేట ఏప్రిల్ 15 (జనంసాక్షి ) :**
మండల పరిధిలోని లియోనియా రిసార్ట్ లో జాతీయ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం అసోసియెషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ సంస్థ తన 98వ వార్షిక జనరల్ సమావేశం ఉప కులపతుల జాతీయ సదస్సు మూడు రోజులపాటు హైదరాబాద్ లియోనియాలో నిర్వహిస్తున్నారు. ఇక్ఫాయ్ ఫౌండేషన్ ఫర్ హైయర్ ఫౌండేషన్ విశ్వవిద్యాలయం విద్యనందించి నిర్వహిస్తున్నారు. ఈ సదస్సు 15, 16, 17 ఏప్రిల్ 2024 న మూడు రోజులు జరగనున్నాయి. ఈ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సి.పి రాధాకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగిస్తూ దేశాభివృద్ధికి తోడ్పడుతున్న విద్యారంగానికి ఉపకులపతులు చేస్తున్న సేవలను గుర్తించి కొనియాడారు. దేశంలోకి విశ్వవిద్యాలయలన్నీ విద్యార్థుల ప్రతిభకు సానబెట్టి వారిని పోటీ ప్రపంచంలో విజయం సాగించేలా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. దేశంలో ఉన్నత విద్యకు సంబంధించి నిరంతర మార్పులు చేర్పులు చేసేందుకు కృషి చేస్తున్న ఏఐయు సంస్థను అభినందించారు. ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ ప్రణాళికను సాధికారం చేసే దిశగా విశ్వవిద్యాలయాలు కృషి చేయాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ఏఐయు ప్రతినిధులు దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల ఉపకులపతులు సుమారు 500 మంది ఆఫ్లైన్, ఆన్లైన్లో పలువురు విద్యావేత్తలు హాజరయ్యారు. ఈ సదస్సులో 78 మంది విద్యావేత్తలు కలిసి రచించిన పుస్తకం సస్టైన్ బుక్ గోల్స్ ను ఆవిష్కరించారు. జారీ చేసిన వారు సుధాకర్ రావు డైరెక్టర్ బైండింగ్ ఇక్ఫాయ్ గ్రూప్. ఈ కార్యక్రమంలో ఏఐయు ప్రెసిడెంట్ జి.డి.శర్మ, చైర్మన్ ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ న్యూఢిల్లీ టి జి సీతారాం, వైస్ ఛాన్సలర్ ఐసిఎఫ్ఈఐ ఫౌండేషన్ హయ్యర్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఎల్. ఎస్ గణేష్, ఏఐయు వైస్ ప్రెసిడెంట్ అండ్ బిసి సిఎస్ఐఎం కాన్పూర్ వినయ్ కుమార్ పట్టక్, సెక్రటరీ జనరల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ పంకజ్ మిట్టల్, ఐఎఫ్ఎస్సి అసోసియేషన్ ప్రొఫెసర్ మాధవి, విద్యావేత్తలు, ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి వాహనాన్ని పకడ్బందీగా తనిఖీ చేయాలి

- కొత్లాపూర్ చెక్ పోస్ట్ సిబ్బందికి అదేశాలు
- సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు

**తాండూరు ఏప్రిల్ 15(జనంసాక్షి) :**
ఎన్నికల కోడ్ దృష్టిలో పెట్టుకొని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం తాండూరు మండల పరిధిలోని అంత:రాష్ట్ర చెక్ పోస్టు గల కొత్లాపూర్ చెక్ పోస్ట్ ను సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు సందర్శించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అక్రమం మద్యం అక్రమ డబ్బు తరలించకుండా ప్రతి వాహనాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాండూరు మండల గిర్ధావర్ రాజు రెడ్డి , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# 'కడియం' పీడ పోయింది



- సిగ్గు శరం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యాలి
- వరంగల్ ఎంపీ అభ్యర్థిగా సుధీర్ కుమార్‌ను గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలోకి పోవడంతో ఘనపూర్ నియోజకవర్గం పీడ పోయిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ద్రోహి కడియం శ్రీహరికి కేసీఆర్ చాలా అవకాశాలు ఇచ్చారని, కడియం శ్రీహరి పేరుపలకాలంటే అసహ్యం కలుగుతోందని అన్నారు. నీచ, వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్న శ్రీహరిని తూ అని ఉంచుతున్నారని అన్నారు. ఎన్టీఆర్‌ను నమ్మక ద్రోహం చేసి వెన్నుపోటు పొడిచిన వ్యక్తి శ్రీహరి అని,అక్కడ పదవులు అనుభవించి, మళ్లీ చంద్రబాబు నాయుడుకు వెన్నుపోటు పొడిచి కేసీర్ చంకల చేరాడని, బహుశా బిఆర్ఎస్‌లో ఎవరికీ ఇవ్వని ప్రాధాన్యత, పదువులు అనుభవించి, కేసీర్ ను బ్లాక్ మెయిల్ చేసి ఎంపీ, ఎమ్మెల్సీ అయి ఉప ముఖ్య మంత్రి అయి, బ్లాక్ మెయిల్ మహారాజులాగా తన బిడ్డకు ఎంపీ టికెట్ తీసుకున్నాడని, భారత దేశంలో ఏ వ్యక్తి చేయనంతగా బ్లాక్ మెయిల్ చేసిన వ్యక్తి ని బ్లాక్ మెయిల్ కింగ్ గా పిలవాలని అన్నారు.బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మె ల్యే పదవి, ఎంపీ టికెట్ ఇచ్చి పెద్ద బాస్, చిన్న బాస్ దగ్గర నుండి డబ్బులు వసూలు చేశారని అన్నారు. మనిషే తెలియని కావ్య కు కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వడం సిగ్గు చేటని,ఇప్పటికే రెండు ఎంపీ స్థానాలను మాలలకు ఇచ్చి, మాదిగలకు ఎనలేని నష్టం చేసిన పార్టీ కాంగ్రెస్ గా మిగిలిపోతుందని మాదిగలు ఎవ్వరు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వెయ్యొద్దు అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఘనపూర్ నియోజకవర్గంలో బలంగా ఉందని, దాదాపు 13 ఏండ్లు కష్టపడి పార్టీ ని నిర్మిస్తే, బ్లాక్ మెయిల్ చేసి టికెట్ పొందాడని, జనగామ జిల్లా లో రెండు సీట్లు గెలిపించుకున్నామని, నాకు ఎంపీ ఇస్తే పార్టీ లో ఉండా అని కాంగ్రెస్ కు పోతా అని బెది రించి కేటీర్ దగ్గర నుండి డబ్బులు వసూలు చేశాడని, కడియం శ్రీహరి ఎంత నమ్మకద్రోహి, నీచుడో తెలిసింద ని పార్టీ నుండి డబ్బులు అడుక్కుని, కాంగ్రెస్ తో బేర మాడి టికెట్ పొందాడని అన్నారు.ఆనాడు భాదతో రైతు బందు సమితి చైర్మన్ పోయింది అని భాదతో రాజీనామా చేశానని అన్నారు. స్వయంగా కేసీర్ పిలిచి బిఆర్ఎస్ పార్టీబలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని, నియోజకవర్గం ఇంచార్జి తీసుకోమని కోరారని అన్నారు. ఘనపూర్ కు పూర్వ వైభవం తీసుకురావడం కోసం కృషి చేస్తానని అన్నారు.ఎంపీ అభ్యర్థి గా సుధీర్ కుమార్ ను గెలిపించుకోవాల్సిన భాద్యత మన మీద ఉందని అన్నారు. కడియం కావ్యకు కాంగ్రెస్ పార్టీఅంటే నే తెలియదని, అయ్య జుట్టు బిడ్డ చేతిలో ఉందని త్వ రలోనే వివరాలు చెబుతా, విదేశాల్లో ఉన్న ఆస్తులను బయటకు తీస్తా అని, కడియం శ్రీహరి కుల వారసత్వం మీద ఇప్పటికే అనుమానాలు ఉన్నాయని అన్నారు. కడియం కావ్య మతంతర వివాహం చేసుకుందని, కడియం శ్రీహరికి సిగ్గు శరం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి,చేయి గుర్తుమీద గెలవాలని అన్నారు. అటు టీడీపీ ప్రభుత్వం లో, ఇటు బిఆర్ఎస్ ప్రభుత్వం లో అధికార దాహన్ని పొందావని అన్నారు.రాబోయే రోజులలో కడియం శ్రీహరి కి,కావ్య కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఆకుల కుమార్,మాచర్ల గణేష్ గౌడ్, తాటికొండ సురేష్, అక్కెనపెల్లి బాలరాజు,మహేందర్ రెడ్డి, జయపాల్ రెడ్డి,కనకం గణేష్,చల్లా చందర్ రెడ్డి, పొన్నం రంజిత్ కుమార్, గొడుగు సంజీవ,మారెపల్లి ప్రసాద్,లకావత్ చిరంజీవి,కుటుంబం కుమార్,రాజన్ బాబు,మునిగెల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఓడిపోవడంతో ప్రజల్లో ఆలోచన



- బాజిరెడ్డిని గెలిపిస్తే ప్రజాగొంతుక అవుతారు
- రాజ్యసభ సభ్యుడు సురేశ్ రెడ్డి

**జగిత్యాల, ఏప్రిల్15 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారం నమ్మి ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని, నిజస్వరూపం తెలియడంతో ఇప్పుడు చింతిస్తున్నారని రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఓడిపోవడపై దేశంలో చర్చ జరుగుతున్నదని సురేష్ రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం లేదని ప్రజలు బాధపడుతున్నారని, కెసొఇఆర్ ఉండివుంటే ఇలా జరిగేది కాదని అనుకుంటున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఢిల్లీలో తెలంగాణ వాదం వినిపించడానికి నిజామాబాద్ ఎంపీగా బాజిరెడ్డి గోవర్ధన్ గెలువాల్సిన అవసరం ఉందన్నారు.మోదీ రాక ముందు దేశంలో అప్పు రూ.63 లక్షల కోట్లు ఉంటే బీజేపీ వచ్చాక రూ.163 లక్షల కోట్లు అప్పు అయిందన్నారు. అయినా దేశం పేదరికంలో 104వ స్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అదాని, అంబానీ చేతుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ ఉందన్నారు. మాట మీద ఉండే నాయకుడు బాజిరెడ్డి. ఎంపీ అరవింద్ నిజామబాద్ అభివృద్ధిపై పార్లమెంట్‌లో ఎన్నిసార్లు మాట్లాడారో చెప్పాలన్నారు. పసుపు బోర్డుపై బిల్లు పెట్టామని, వచ్చే జూన్‌లో రాజ్యసభలో చర్చ జరుగుతుందన్నారు. ప్రజలు ఆలోచన చేసి బీఆర్ఎస్ గెలిపించాలన్నారు.



# బిఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

- కాంగ్రెస్ ఖాతాలో కామారెడ్డి మున్సిపాలిటీ
- చైర్‌పర్సన్‌గా గడ్డం ఇందుప్రియ ఎన్నిక

**కామారెడ్డి, ఏప్రిల్15 (జనంసాక్షి) :** తెలంగాణలో బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఓ వైపు సీనియర్లు పార్టీని వీడుతుంటే.. మరోవైపు స్థానిక సంస్థల్లో ఆ పార్టీ మరింత బలహీనపడుతుంది. తాజాగా కామారెడ్డి బీఆర్ఎస్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ నిట్టు జాహ్నవిపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఆమె ఛైర్ పర్సన్ పదవి కోల్పోయారు. కామారెడ్డి కొత్త మున్సిపల్ ఛైర్ పర్సన్‌గా కాంగ్రెస్ కౌన్సిలర్ గడ్డం ఇందుప్రియ ఎన్నికయ్యారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ జాహ్నవిపై సొంత పార్టీ కౌన్సిలర్లే తిరుగుబాటు చేశారు. అవిశ్వాసానికి పరోక్షంగా 9 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు సహకరించారు. మొత్తం 49 మంది కౌన్సిలర్లకు గానూ, కాంగ్రెస్‌కు 27, టీఆర్ఎస్‌కు 16, బీజేపీకి ఆరుగురు ఉన్నారు. అవిశ్వాస తీర్మానం సమయంలో కోరం సరిపోక పోవడంతో కాంగ్రెస్ కు అనుకూలంగా 9మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు హాజరయ్యారు. బీఆర్ఎస్‌పై అసంతృప్తితో ఉన్న ఈ 9మంది కౌన్సిలర్లు ప్రత్యేక క్యాంపు నుంచి నేరుగా సమావేశానికి హాజరయ్యారు. బలపరీక్షలో జాహ్నవిని ఓడించడానికి ముందుగానే స్కెచ్ వేయగా.. వీరికి బీఆర్ఎస్‌కు చెందిన ముఖ్య నేత అండగా నిలిచినట్లు తెలుస్తోంది. అవిశ్వాసానికి అనుకూలంగా 27 మంది చేతులు ఎత్తడంతో తీర్మానం నెగ్గింది. దీంతో కొత్త ఛైర్మన్‌గా గడ్డం ఇందుప్రియను ఎన్నుకున్నారు. బీజేపీ కౌన్సిలర్లు సమావేశానికి హాజరుకాలేదు. ఇందుప్రియ కామారెడ్డి 8వ వార్డు కౌన్సిలర్‌గా ఉన్నారు. ఆమె అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ఛైర్‌పర్సన్‌పై అవిశ్వాసం నెగ్గడంతో కాంగ్రెస్ కార్యకర్తలు మున్సిపల్ కార్యాలయం బయట టపాసులు కాల్చి స్వీట్లు పంచుతూ తమ ఆనందాన్ని పంచుకున్నారు.

# సుప్రీంలోనూ కేజ్రీకి దక్కని ఊరట



- అరెస్ట్‌పై విచారణ 29కి వాయిదా
- సమాధానం ఇవ్వాలంటూ ఈడీకి నోటీసులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులోనూ నిరాశే ఎదురైంది. కేజ్రీవాల్‌కు అత్యున్నత న్యాయస్థానంలోనూ ఊరట లభించలేదు. ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. ఈ అరెస్ట్ ఛాలెంజ్ పిటిషన్‌ను ఏప్రిల్ 29న విచారిస్తానని జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం స్పష్టం చేసింది. అదే సమయంలో కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఈడీకి నోటిసులు జారీ చేసింది సుప్రీం ధర్మాసనం. ఏప్రిల్ 24వ తేదీ లోపు సమాధానం చెప్పాలని ఈడీని ఆదేశించింది సుప్రీంకోర్టు. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేయాలంది. ఈడీ అరెస్ట్, ట్రయిల్ కోర్టు కస్టడీని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. అంతకుముందు.. కూడా తన అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ రౌస్ అవెన్యూ కోర్టులో, ఢిల్లీ హైకోర్టులో సైతం పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను రెండు కోర్టులు తిరస్కరించగా.. ఇప్పుడు సుప్రీంకోర్టు సైతం విచారణను తరువాత చేస్తానని చెప్పింది. దీంతో కేజ్రీవాల్ మరికొన్ని రోజులు జైల్లో ఉండక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇదిలాఉంటే.. ఢిల్లీ లిక్కర్ కేసులో సీఎం కేజ్రివాల్‌కు ఏప్రిల్ 23వ తేదీ వరకు జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగించింది రౌస్ అవెన్యూ కోర్టు. కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. దీంతో ఆయన్ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు అధికారులు హాజరుపరిచారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కి నోటీసులు జారీ చేసింది. అయితే కేజ్రీవాల్‌కు మధ్యంతర ఉపశమనం లభించలేదు. కేజ్రీవాల్ పిటిషన్‌పై తక్షణ విచారణకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం నిరాకరించింది. ఈ పిటిషన్‌పై విచారణను ఏప్రిల్ 29కి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. ఏప్రిల్ 24న నోటీసులపై సమాధానమిస్తామని ఇడి తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఎఎస్‌జి ఎస్.వి. రాజులు కోర్టుకు తెలిపారు. లిక్కర్ స్కామ్‌కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్ అరెస్టును ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. ఇడి అరెస్టు చట్టవ్యతిరేకం కాదని జస్టిస్ స్వర్ణకాంత పేర్కొన్నారు. దీంతో తన అరెస్టును సవాలు చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న ఇడి అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయనకు 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించడంతో ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. ఆ కస్టడీ కూడా నేటితో ముగియనుండటంతో కేజ్రీవాల్‌ను నేడు కోర్టులో హాజరుపర్చనున్నారు.

# మద్దతు ధరలకు అనుగుణంగా కొనుగోళ్లు

**ఖమ్మం, ఏప్రిల్15 (జనంసాక్షి) :** గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ధాన్యం దిగుబడి తగ్గవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు ధాన్యం మద్దతు ధర కూడా పెరిగినందున రైతులు ఎక్కువ శాతం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయాలు జరిపే అవకాశాలు ఉన్నాయి. దళారుల ప్రమేయం లేకుండా రైతులకు అన్ని సౌర్యాలు కల్పించారు. ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేసి రైతులకు సకాలంలో వారి ఖాతాల్లో సొమ్ములను జమ చేశారు. రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతుధర ఇచ్చిన కొనుగోలు చేస్తోంది. అంచనాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రైతులకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జీసీసీ,ఐకేపీ, కోపరేటివ్ సొసైటీల ద్వారా ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అం దుబాటులోకి గన్నీ బ్యాగ్‌లను కూడా ఉంచారు. రైతులు విక్రయానికి తీసుకు వచ్చిన ధాన్యానికి వెంటనే పేమెంట్లు చేసేవిధంగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.



# అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

- కరపత్రికను ఆవిష్కరించిన సైబరాబాద్ సీపీ

**హైదరాబాద్, ఏప్రిల్15 (జనంసాక్షి) :** అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతిఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అన్నారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అగ్నిమాపక సేవల శాఖ అధికారులు సోమవారం సైబరాబాద్ సీపీ ఆఫీసులో అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను, గోడప్రతులను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., ఆవిష్కరించారు. ఈ సందార్భంగా సీపీ మాట్లాడుతూ.. అగ్ని భద్రతను నిర్ధారించండి దేశాభివృద్ధికి సహకరించండి' అనే థీమ్ తో ఈ ఏడాది అగ్నిమాపక వారోత్సవాలు జరుపుతున్నారన్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక శాఖ 101 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం రంగారెడ్డి డిస్టిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎస్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎక్కువగా వేసవిలో కిచెన్, గోడౌన్ లల్గో ÷ర్ సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తప్పనిసరిగ్గా ÷ర్ పట్ల అందరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యుత్ షార్ట్ సరక్యూట్, వంట గ్యాస్, ఎక్కువ వేడికి గురయ్యే వస్తువుల కారణంగా అగ్నిప్రమాదాలు జరుగుతాయన్నారు. హాస్పిటల్, స్కూల్స్, ఆఫీస్?లలో, మాల్స్, గోదాములు, కర్మాగారాలు తదితర చోట్లలో అగ్నిమాపక అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి డిస్టిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎస్ శ్రీధర్ రెడ్డి, మాదాపూర్ అసిస్టెంట్ డిస్టిక్ట్ ఫైర్ ఆఫీసర్ కె విజయ్ కుమార్, మాదాపూర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ టి జగన్మోహన్, మాదాపూర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎంఎ ఫజల్ ,సిబ్బంది ఉన్నారు.

# వేసవి ప్రయాణికులతో రైళ్లు రద్దీ




- మరో 15 ప్రత్యేక రైళ్లను ప్రకటించిన రైల్వే శాఖ

**హైదరాబాద్, ఏప్రిల్15 (జనంసాక్షి) :** వేసవి ప్రయాణికులతో రైళ్లు రద్దీగా మారాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ట్రైన్‌లో వెళ్లడమంటే సాహసమే అని చెప్పాలి. ఈ రద్దీని దృష్టిలో పెట్టుకొని దక్షిణమధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు నడపాలని నిర్ణయించింది. ఏకంగా 15 రైళ్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. రైల్వే ప్రయాణీకులు తాకిడి నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రయాణీకుల సంఖ్యకు అనుగుణంగా రైళ్ల సంఖ్యను పెంచారు. 15 ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తున్నట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. వేసవిలో పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక రైళ్లు మే ఒకటో తేదీ నుంచి ఆగస్టు రెండో తేదీ వరకు షెడ్యూల్ వారీగా రాకపోకలు కొనసాగిస్తాయని అధికారులు తెలిపారు. పాట్నా – సికింద్రాబాద్, హైదరాబాద్ – పాట్నా, దనపూర్ – సికింద్రాబాద్, దనపూర్ – బెంగుళూరు వంటి స్టేషన్ల మధ్య ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. రైళ్లు, రిజర్వేషన్ వివరాలకు ఎస్‌సీఆర్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులు అదనంగా ఏర్పాటు చేస్తున్న రైళ్ల వల్ల ప్రయాణీకులకు ఎంతో మేలు కలుగనుంది. వేసవి సెలవులు నేపథ్యంలో అనేక ప్రాంతాలకు, టూర్లకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. అందుకు అనుగుణంగా రైళ్లు లేకపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణీకుల ఇబ్బందులను గుర్తించిన దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తోంది. అదనంగా 15 రైళ్లను నడపాలని నిర్ణయించడం వల్ల వేలాది మంది ప్రయాణీకులు సాఫీగా ప్రయాణం సాగించేందుకు అవకాశం కలుగుతుంది. ప్రతిరోజూ వందలాది మంది ఆయా ప్రాంతాలు గుండా ప్రయాణాలు సాగించడానికి అనువుగా ఈ నిర్ణయం దోహదం చేస్తుందని అధికారులు వెల్లడిస్తున్నారు.

# వివేకా హత్యపై సిబిఐ మరింత లోతుగా దర్యాప్తు



- ఈ కేసులో సీబీఐపై ఒత్తిడి ఉందని తెలుసు
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో మరిన్ని వివరాలు వెల్లడి
- ఐదేళ్లుగా తాను న్యాయం కోసం పోరాడుతున్నానన్న సునీత

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ చేయాల్సింది ఇంకా చాలా ఉందని ఆయన కుమార్తె సునీతా నర్రెడ్డి అన్నారు. న్యాయం కోసం ఐదేళ్లుగా ఎదురు చూస్తున్నానని చెప్పారు. ఈ కేసులో సీబీఐపై ఒత్తిడి ఉందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సునీత మాట్లాడారు. ఈ సందర్భంగా వివేకా హత్యకు సంబంధించిన పలు వివరాలతో ఆమె పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. తాను ప్రదర్శించిన దృశ్యాలు చూస్తే వివేకాది గుండెపోటు అని ఎవరైనా అనుకుంటారా? అని ప్రశ్నించారు. హత్య జరిగిన రోజు రాత్రి.. ఆ తర్వాత రోజు ఉదయం కాల్ డేటాతో పాటు గూగుల్ టేకౌట్, ఐపీడీఆర్ డేటాను సునీత వెల్లడించారు. మొదటి ఛార్జిషీట్‌లో సీబీఐ నలుగురు నిందితుల పేర్లు చెప్పింది. దీనిలో ఏ1గా ఎర్రగంగిరెడ్డి, సునీల్ యాదవ్ (ఏ2), ఉమాశంకర్‌రెడ్డి (ఏ3), దస్తగిరి (ఏ4) ఉన్నారు. ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్‌రెడ్డితో ఎంపీ అవినాష్‌రెడ్డికి పరిచయం ఉంది. ఆయనతో సునీల్ యాదవ్ తమ్ముడు కిరణ్‌యాదవ్ దిగిన ఫొటోలు ఉన్నాయి. వివేకా వద్ద పీఏగా పనిచేసిన ఎంవీ కృష్ణారెడ్డి ఆయనకు చాలా సన్నిహితుడు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న శివశంకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి మధ్య ఫోన్ కాల్స్ ఉన్నాయి. అవినాష్ మాత్రం వీళ్ళెవరో తెలియదని అంటున్నారు. ఫొటోలు, ఫోన్ డేటా చూస్తే అతడితో పరిచయం ఉన్నట్లు తెలుస్తోంది. వివేకానందరెడ్డి బలమైన నాయకుడు. ఆయన స్థాయికి చేరుకోవడం అసాధ్యమని అవినాష్ అసూయ పడ్డారు. ఆయన తండ్రి, మరో నిందితుడు భాస్కర్‌రెడ్డి ఫోన్ డేటా పరిశీలిస్తే మార్చి 14 నుంచి 16 ఉదయం వరకు స్విచ్ఛాఫ్ ఉంది. హత్య జరుగుతున్న సమయంలో అవినాష్‌– ఎర్ర గంగిరెడ్డి మధ్య ఫోన్ కాల్స్ వెళ్లాయని సునీత అన్నారు. ఇటీవల వివేకా సోదరి విమలారెడ్డి చేసిన విమర్శలపై సునీత స్పందించారు. చనిపోయింది విమలమ్మ అన్న. ఆయనపై ఆమె చూపిన ప్రేమ ఇదేనా? ఆడపిల్లలు ఇలా బయటకొచ్చి మాట్లాడుతున్నా రంటున్నారు. మా నాన్నకి కుమార్తైనైనా.. కుమారుడినైనా నేనే. షర్మిలపైనా విమర్శలు చేయడం మొదలు పెట్టారు. గతంలో ఆమె 3200 కి.మీ పాదయాత్ర చేసినప్పుడు ఇలా అనలేదే? ఇప్పుడు మాత్రం విమర్శలా? న్యాయం కోసం సీఎం జగన్ సహా ఎవరితోనైనా మాట్లాడేందుకు సిద్ధం. గతంలో కొన్నిసార్లు ఆయనతో మాట్లాడాను. ఆ తర్వాత అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. దీనికోసం లేఖలు కూడా రాశా అని సునీత అన్నారు. హత్యకు కొద్దిరోజుల ముందు ఓ సభలో వేదికపై అవినాష్ ఏదో చెబుతున్నా పట్టించుకోకుండా వివేకా వెళ్లిపోతున్న దృశ్యాలను సునీత ప్రదర్శించారు. వివేకా ఇంటి సమీపంలో ఉమాశంకర్‌రెడ్డి పరిగెడుతున్న దృశ్యాలు, హత్య జరిగిన తర్వాత సాక్షి మీడియాలో వచ్చిన వార్తల క్లిప్పింగులు, వైకాపా నేతల వ్యాఖ్యలను ప్రజెంటేషన్‌లో ఆమె ప్రస్తావించారు. ఐదేళ్ల క్రితం తనది ఒంటరి పోరాటమని.. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ప్రజల నుంచి మద్దతు లభిస్తోందన్నారు. ప్రజలకు నిజం తెలిసేందుకే వీటిని ప్రదర్శించినట్లు వివరించారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు నిందితులకు శిక్ష పడేలా వైఎస్ సునీత చేస్తున్న పోరాటంలో ఆమె జస్టిస్ ఫర్ వివేకా పేరుతో ప్రజలకు నిజాలు చెబుతున్నారు. తాజాగా ఆమె కొన్ని సాక్ష్యాలను మీడియా ముందు ప్రదర్శించారు. వివేకా హత్య కేసులో నిందితులు తనకు తెలియదని అవినాష్ రెడ్డి చెప్పారని సునీత అన్నారు. అవినాష్ మాట్లాడిన కాల్స్, ఫొటోలను ఈ సందర్భంగా ఆమె బయటపెట్టారు. నిందితులతో అవినాష్ రెడ్డి నిరంతరాయంగా టచ్ లో ఉన్న వివరాలు అందులో ఉన్నాయి. షర్మిలకు ఎంపీ సీటు ఇవ్వాలని వివేకా అడిగారన్నారు. వివేకా పేరును ఓటరు జాబితా నుంచి అప్పట్లో తీసివేశారన్నారు. మొదటి ఛార్జిషీట్‌లో సీబీఐ నలుగురి పేర్లు పెట్టిందని సునీత తెలిపారు. వివరాలు వెల్లడిస్తూ వివేకా కుమార్తె సునీత భావోద్వేగానికి గురయ్యారు. ఐదేళ్ల కింద నాది ఒంటరి పోరాటం. తెలుగు రాష్ట్రాలు నా పోరాటానికి మద్దతిస్తున్నాయి. మద్దతిస్తున్న ప్రజలందరికీ నా కృతజ్ఞతలు. నాకు తెలిసిన విషయాలు మొత్తం ప్రజల ముందు ఉంచానని తెలిపారు.


Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105